

visit us @ http://epaper.suryaa.com



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదివారం | 31 డిసెంబర్ 2023 | విజయవాడ

సంపుటి 17 | సంచిక 70

| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం - హేమంత ఋతువు, మార్గశిర మాసం బహుళ చవితి ఉ.10.10, మఖ పూర్తి, వర్జ్యం సా.6.00 నుండి 7.46 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం సా.3.56 నుంచి సా. 4.40 వరకు



## జనవరి 22న ప్రతి ఇంటా
# దీపాలు వెలిగిద్దాం

### అయోధ్యలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ జరిగే విశిష్టమైన రోజు

● అయోధ్య ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవంలో మోడీ పిలుపు ● విమానాశ్రయానికి.. త్రికాలదర్శి మహర్షి వాల్మీకి పేరు ● 23 నుంచి జీవితాంతం శ్రీరాముడిని దర్శించుకోవచ్చు ● భక్తుల కోసం అన్ని వసతులతో టౌన్‌షిప్‌ల నిర్మాణం ● అమృత్ భారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని

ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో మరికొద్ది రోజుల్లో రామమందిర ప్రారంభోత్సవం అట్టహాసంగా జరగనుంది. ఆ మహత్కార్యం కోసం యావత్ ప్రపంచం ఎదురుచూస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. శనివారం అయోధ్య పర్యటనలో ఉన్న ప్రధాని.. ఈ ఆధ్యాత్మిక నగరంలో నూతనంగా నిర్మించిన మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. అయోధ్య విమానాశ్ర యానికి.. త్రికాలదర్శి అయిన మహర్షి వాల్మీకి పేరు పెట్టడం జన్మధన్యంగా భావిస్తున్నా. రోజుకు 10 లక్షల మందికి సేవలు అందించేలా ఈ ఎయిర్పోర్టును నిర్మించాం. రద్దీ మేరకు రహదారులు విస్తరిస్తాం. అయోధ్యధామ్లో ఎక్కడ చూసినా రామనామం వినిపించాలి. ఇక్కడకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని వసతులతో టౌన్షిప్ల నిర్మిస్తున్నాం అని వెల్లడించారు.

2లో





2లో

## తాడేపల్లికి
# తాకిడి

● సిట్టింగుల మార్పు పంచాయితీలన్నీ తాడేపల్లి ప్యాలస్ కే
● వైసీపీలో పతాక స్థాయికి సంక్షోభం
● 9 శాతం పడిపోయిన వైసీపీ గ్రాఫ్!.. చాణక్య స్ట్రాటజీస్ సర్వే వెల్లడి

అధికార వైసీపీలో సంక్షోభం మొదలైంది. రాష్ట్రంలో ఎన్నికల హీట్ పెరగడంతోనే వైసీపీలో ఆందోళన స్టార్ట్ అయ్యింది. ఓటమి భయంతో వైసీసీ అధినేత పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల మార్పు చేపట్టారు. అయితే జగన్ నిర్ణయం పార్టీలో కాక రేవుతోంది. సీనియర్లు జూనియర్లు అని లేకుం డా జగన్ మొండి నిర్ణయాలతో పార్టీలో ఇప్పుడు సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే 11 మందిని మార్చేశారు.

## సీఎం జగన్‌వి
# అన్ని డ్రామాలు



● సూపర్ సిక్స్‌తో అందరికీ న్యాయం చేస్తా ● కొత్త సంవత్సరంలో సైకోను శాశ్వతంగా ఇంటికి పంపాలి ● కుప్పం మండలం మల్లానూరు బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

2లో

# 6 హామీలపై అపోహలొద్దు



3లో

● రైతుభరోసా, పింఛన్ దారులందరికీ యథాతథంగా లబ్ధి
● ప్రజా పాలన దరఖాస్తులను అమ్మేవారిపై కఠిన చర్యలు
● అవసరమైనన్ని దరఖాస్తులు అందుబాటులో ఉంచాల్సిందే
● కొత్తగా లబ్ధి పొందాలనుకునే వారే దరఖాస్తు చేసుకోవాలి
● అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధిః ప్రజా పాలన దరఖాస్తుల అమ్మకాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తుదారులకు అవసరమైనన్ని దరఖాస్తులను అందుబాటులో ఉంచాల్సిందేనని అధికారులను ఆదేశించారు. రైతుబంధు, పింఛన్లపై అపోహలకు గురి కావద్దని, పాత లబ్ధిదారులందరికీ యథావిధిగా ఈ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. గతంలో లబ్ధి పొందని వారు, కొత్తగా లబ్ధి పొందాలనుకునేవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి గందరగోళానికి గురి కావద్దని తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తుల సరళి, క్షేత్ర స్థాయిలో పరిస్థితులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.

### అర్జున, ఖేల్‌రత్న అవార్డులను పేవ్‌మెంట్‌పై
## వదిలేసిన వినేష్ ఫోగట్

ప్రముఖ మహిళా రెజ్లర్ వినేష్ ఫోగట్ తన అవార్డులను న్యూఢిల్లీలోని ప్రధాన మంత్రి కార్యాలయం ఎదుట వదిలేయడానికి ప్రయత్నించారు. అయితే ఆమెను కర్తవ్య పథ్ వద్ద పోలీసులు అడ్డగించారు.

7లో



## 8 కోట్లు దాటిన ఐటీ రిటర్నులు

పన్ను రిటర్నుల్లో ఐటీ శాఖ కొత్త మైలురాయి

గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 2023-24 మదింపు సంవత్సరంలో రికార్డు స్థాయిలో ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలైనట్లు ఐటీ శాఖ వెల్లడించింది.

5లో




సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## గత ప్రభుత్వం వల్లే
# ఈ అప్పుల తిప్పలు

● ఇవి గాలి లెక్కలు కాదు.. రికార్డ్స్‌లో ఉన్నదే చూపిస్తున్నాం ● బీఆర్ఎస్ సర్కార్ రూ.81514 కోట్ల అప్పులు చేసింది ● దీంతో డిస్కంలకు రూ.28000 కోట్ల బకాయి ఉంది ● డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



3లో

బీటీపీఎస్‌ను పరిశీలించడానికి, అవగాహన చేసుకోవడానికి, రివ్యూ రూపేనా తెలుసుకున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. విద్యుత్ సెక్టార్‌ను గత ప్రభుత్వం అప్పుల ఊబిగా మార్చిందని విమర్శించారు.

## అగ్రిగోల్డ్ బాధితులకు
# సొమ్ములు చెల్లించాలి

● వారికి రావాల్సిన రూ.3080 కోట్లను చెల్లించండి ● సీఎం జగన్ మోహన్ రెడ్డికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ లేఖ



2లో

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లేఖ రాశారు. అగ్రిగోల్డ్ బాధితులకు సొమ్ములు చెల్లించి న్యాయం చేయాలని కోరారు. మీరు ప్రతిపక్ష నేతగా ఉన్నప్పుడు అగ్రిగోల్డ్ విషయంలో మా టీడీపీ ప్రభుత్వంపై, నాపైనా చేసిన ఆరోపణలు చిమ్మిన విషం మీరు మరచిపోయుంటారని అన్నారు. కానీ మేము మరిచిపోలేదు. నాటి సీఎం వైఎస్ కాలంలో వుట్టిన అగ్రిగోల్డ్ ఆయన హయాంలోనే ఈ స్కాం జరిగిందని లోకేష్ ఆరోపించారు.

## జగన్ ఐదేళ్ల పాలన
# అంతా మాఫియానే

● అవినీతి, అసమ్మతి.. ఎమ్మెల్యేల తిరుగుబాటు
● ఆర్థిక స్థితిని బట్టి అభ్యర్థుల ఎంపిక దారుణం
● ప్రజలంటే గౌరవం లేదు... రాజ్యాంగ వ్యవస్థలంటే లెక్కలేదు ● ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు తీరని అన్యాయం
● పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు



7లో

జగన్ ఐదేళ్ల పాలన అంతా మాఫియానే అని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుదద్రాజు పేర్కొన్నారు. విజ యవాడలోని ఆంధ్రరత్న భవన్ లో శనివారం ఆయన మీడియాతో మాట్లా డుతూ.. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించారు.



# ఇళ్ల నిర్మాణం పేరిట భారీ కుంభకోణం

## ప్రధాని నరేంద్ర మోడీకి పవన్ కల్యాణ్ లేఖ

అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : ఏపీలో ఇళ్ల నిర్మాణం పేరిట భారీ కుంభకోణం జరిగిందని, దీనిపై సీబీఐ వంటి కేంద్ర దర్యాప్తు సంస్థలతో విచారణ జరిపించాలని జనసేన అధినేత పవన్ కల్యాణ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ప్రధాని మోడీకి ఆయన 5 పేజీల లేఖ రాశారు. వైసీపీ పాలనలో భూసేకరణ పేరిట రూ.32,141 కోట్ల నిధులు దుర్వినియోగం చేశారు. ఇళ్ల పట్టాలు, నిర్మాణంపై ప్రభుత్వం భిన్న ప్రకటనలు చేస్తోంది. సీబీఐ వంటి సంస్థలతో దర్యాప్తు చేయిస్తే వాస్తవాలు తెలుస్తాయన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు భూ సేకరణలో కీలకంగా వ్యవహరించారు. గతంలో నిర్మించిన టిడ్కో ఇళ్లను కూడా పూర్తిగా లబ్ధిదారులకు ఇవ్వలేదు. 6.68 లక్షల టిడ్కో ఇళ్లు పూర్తయితే 86,984 మందికే ఇచ్చారు. ప్రభుత్వం తీరుతో మిగతా లబ్ధిదారులు విసుగుచెందారని పవన్ తన లేఖలో పేర్కొన్నారు.



### జనవరి 22న ప్రతి ఇంటా

# దీపాలు వెలిగిద్దాం

**అయోధ్యలో శ్రీరాముడి ప్రాణప్రతిష్ఠ జరిగే విశిష్ఠమైన రోజు**

- అయోధ్య ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవంలో మోడీ పిలుపు
- విమానాశ్రయానికి.. త్రికాలదర్శి మహర్షి వాల్మీకి పేరు
- 23 నుంచి జీవితాంతం శ్రీరాముడిని దర్శించుకోవచ్చు
- భక్తుల కోసం అన్ని వసతులతో టౌన్‌షిప్‌ల నిర్మాణం
- అమృత్ భారత్ రైళ్లను ప్రారంభించిన ప్రధాని

అయోధ్య: ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో మరికొద్ది రోజుల్లో రామమందిర ప్రారంభోత్సవం అట్టహాసంగా జరగనుంది. ఆ మహత్కార్యం కోసం యావత్ ప్రపంచం ఎదురుచూస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. శనివారం అయోధ్య పర్యటనలో ఉన్న ప్రధాని.. ఈ ఆధ్యాత్మిక నగరంలో నూతనంగా నిర్మించిన మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. అయోధ్య విమానాశ్రయానికి.. త్రికాలదర్శి అయిన మహర్షి వాల్మీకి పేరు పెట్టడం జన్మధన్యంగా భావిస్తున్నా. రోజుకు 10 లక్షల మందికి సేవలు అందించేలా ఈ ఎయిర్‌పోర్టును నిర్మించాం. రద్దీ మేరకు రహదారులు విస్తరిస్తాం. అయోధ్యధామ్లో ఎక్కడ చూసినా రామనామం వినిపించాలి. ఇక్కడకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని వసతులతో టౌన్షిప్ల నిర్మిస్తున్నాం అని వెల్లడించారు.

**ఆ రాత్రి దీపాలు వెలిగిద్దాం..**

అనంతరం వచ్చే నెల జరగబోయే రామమందిర ప్రారంభోత్సవంపై ప్రధాని మాట్లాడారు. 2024 జనవరి 22వ తేదీన అయోధ్యలో జరిగే ప్రాణప్రతిష్ఠ కోసం ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూస్తోంది. హిందుస్థాన్ చరిత్రలో జనవరి 22 విశిష్ఠమైన రోజుగా నిలుస్తుంది. ఆ రాత్రి దేశంలోని ప్రతి ఇంటా రామ జ్యోతి వెలిగించాలి. ఒకప్పుడు రామ్ లల్లా టెంట్లో ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇప్పుడు ఆయనకు పక్కా ఇంటిని అత్యంత సుందరంగా నిర్మించాం. ఆయనతో పాటు దేశంలో 4 కోట్ల మందికి మేం పక్కా గృహాలు కట్టించాం అని మోదీ తెలిపారు.

జనవరి 23 నుంచి రండి: ఈ సందర్భంగా భక్తులకు ప్రధాని కీలక సూచన చేశారు. జనవరి 22న ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా తిలకించాలని అందరూ కోరుకుంటారు. కానీ, అది అందరికీ సాధ్యపడదని మీకు తెలుసు. అందుకే, రద్దీ దృష్ట్యా జనవరి 22న భక్తులు అయోధ్యకు రావొద్దు.

ఆ మరుసటి రోజు అంటే జనవరి 23 నుంచి జీవితాంతం శ్రీరాముడిని దర్శించుకోవచ్చు అని మోదీ సూచించారు. భక్తులు ఇబ్బంది పడకూడదనే ఈ సూచన చేస్తున్నట్లు తెలిపారు. అయోధ్య: ఉత్తరప్రదేశ్ లోని ఆధ్యాత్మిక నగరి అయోధ్యలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా అయోధ్యలో ఆధునిక హంగులు, రామమందిర చిత్రాలతో పునరుద్ధరించిన అయోధ్య రైల్వేస్టేషన్‌ను ప్రధాని ప్రారంభించారు. ఆయన వెంట యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ తదితరులు ఉన్నారు. రైల్వే స్టేషన్ విశేషాలను మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రధానికి వివరించారు.



8 రైళ్లకు పచ్చజెండా..

అనంతరం ప్రధాని మోదీ రెండు అమృత్ భారత్, ఆరు వందే భారత్ రైళ్లకు పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు అమృత్ భారత్ రైల్లోకి వెళ్లి విద్యార్థులతో కొంతసేపు ముచ్చటించారు. పర్యటనలో భాగంగా అయోధ్యలోని మహర్షి వాల్మీకి అంతర్జాతీయ విమానాశ్రయాన్ని మోదీ ప్రారంభిస్తారు. ఆ కార్యక్రమం అనంతరం ఎయిర్‌పోర్టు పక్కనున్న మైదానంలో ఏర్పాటుచేసే జన్ సభలో ప్రసంగిస్తారు.

అమృత్ భారత్ ఫీచర్లివే..

అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ నాన్ ఏసీ రైలు పుష్-పుల్ రైలు. ముందూ వెనుక ఇంజిన్లు ఉంటాయి. దీనివల్ల తక్కువ సమయంలోనే రైలు వేగాన్ని అందుకోవడంతోపాటు, ప్రయాణ సమయం ఆదా అవుతుంది. ఇందులో 22 కోచ్లు ఉంటాయి. 12 సెకండ్ క్లాస్ త్రీటైర్ స్లీపర్ కాగా.. 8 జనరల్ సెకండ్ క్లాస్ కోచ్లు, రెండు గార్డు కంపార్ట్మెంట్స్ ఉంటాయి. ఈ 2 కంపార్ట్మెంట్లలోనే కొంత భాగాన్ని మహిళలకు, దివ్యాంగులకు ప్రత్యేకంగా కేటాయిస్తారు. ఈ రైళ్లు గరిష్ఠంగా 130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి.

15 కిలోమీటర్ల మెగా రోడ్ షో..

ఈ ఉదయం అయోధ్య చేరుకున్న ప్రధానికి రాష్ట్ర గవర్నర్ ఆనందిబెన్ పటేల్, సీఎం యోగి ఆదిత్యనాథ్ స్వాగతం పలికారు. అనంతరం ఎయిర్‌పోర్టు నుంచి ఆయన రోడ్ షోలో పాల్గొన్నారు. రైల్వే స్టేషన్ వరకు 15 కిలోమీటర్ల మేర జరిగిన ఈ రోడ్ షోలో దారి పొడవునా ప్రధానికి ప్రజలు ఘన స్వాగతం పలికారు. మధ్య మధ్యలో దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన 1,400 మంది కళాకారులు ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు.

### అగ్రిగోల్డ్ బాధితులకు

# సొమ్ములు చెల్లించాలి

- వారికి రావాల్సిన రూ.3080 కోట్లను చెల్లించండి
- సీఎం జగన్ మోహన్ రెడ్డికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ లేఖ



గుంటూరు, సూర్య బ్యూరో ప్రతినిధి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ లేఖ రాశారు. త్వ్ణె అగ్రిగోల్డ్ బాధితుల్కు సొమ్ములు చెల్లించి న్యాయం చేయాలని కోరారు. జ్ను గారు! మీరు ప్తిప్నేత్గా ఉన్న్పుడు అగ్రిగోల్డ్ విష్యంలో మా టీడీపీ ప్ృభుత్వంపైనా, నాపైనా చేసిన ఆరోప్ణ్ల, చిమ్మిన విషం మీరు మ్రిచిపోయుంటారని అన్నారు. కానీ మేము మ్రిచిపోలేదు. నాటి సీఎం వైఎస్ పాల్నో పుట్టిన అగ్రిగోల్డ్ ఆయ్న హ్యాంలోనే స్కాం జరిగింది. 2014లో టీడీపీ అధికారంలోకి వ్చ్చిక్ అగ్రిగోల్డ్ ఆస్తులు 21 వేల ఎక్రాలు అటాచ్ చేసి, యాజ్మాన్యాన్ని అరెస్టు చేయించి, బాధితుల్కు న్యాయం చేసింది. అయినా మాపై త్ప్పుడు ఆరోప్ణ చేశారు. ప్తిప్నేత్గా హామీలిచ్చి గ్దెనెక్కాక మీరు చేసిన మోసంతో రోడ్డున్ప్డిన అగ్రిగోల్డ్ బాధితులు యువ్గ్ళం పాద్యాత్రలో న్ను క్లిసి గోడు వెళ్లోసుకున్నారు. అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో అగ్రిగోల్డ్ బాధితుల్కు ఇస్తామ్న్న సొమ్ములేవని లోకేశ్ ప్రశ్నించారు. టీడీపీ ప్ృభుత్వం డిపాజిట్ర్లకు ఇవ్వ్వానికి సిద్ధం చేసిన రూ.250 కోట్లు పంపిణీ చేయ్కుండా అడ్డుకుని తీరా అదే సొమ్ములో రూ.14 కోట్లు త్గ్గించి 22 వారాల తర్వాత రూ.236 కోట్లే పంపిణీ చేశారని మండిపడ్డారు. కొంత మొత్తమే చెల్లించి చేతులు దులుపుకున్న తీరుతో బాధితులు మ్రింత బాధ్పారని అన్నారు. మాన్వ్యంతో పనిచేసే ప్ృభుత్వం అని ప్రచారం చేసుకున్న వైసీపీ పాల్నో చ్నిపోయిన 600 మంది అగ్రిగోల్డ్ బాధితుల్లో ఏ ఒక్క్రి కుటుంబానికైనా ఇస్తామ్న్న రూ.10 ల్ల ప్రిహారం ఇచ్చారా? అని నిలదీశారు. క్నీసం ప్రామ్ర్శ చేశారా? ఇదేనా మీ మాన్వ్యం? అని ప్రశ్నించారు. 2014-19 మ్ధ్య బ్ల్యుల్కు పాల్ప్డిన 142 మంది అగ్రిగోల్డ్ బాధితుల కుటుంబాల్కు నాటి టీడీపీ ప్రభుత్వం 5 ల్ల ర్మూ ఎక్స్‌గ్రేషియా అందించిందని అన్నారు. అగ్రిగోల్డ్ ఆస్తులు అటాచ్ చేసిన టీడీపీ ప్ృభుత్వంపై చేయ్ని ఆరోప్ణ లేదని గుర్తుచేశారు. తాను అగ్రిగోల్డ్ భూములు కొట్టేశాన్ని బ్రితెగించి రాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం అయి ఐదేళ్లైనా అగ్రిగోల్డ్‌కి చెందిన ఒక్క సెంటు ఆస్తి అయినా ఎందుకు అటాచ్ చేయ్లేదని ప్రశ్నించారు. అగ్రిగోల్డ్ ఆస్తులపై మీరు, మీ అనుచర గణం కన్నేసి దక్కించుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు అని అగ్రిగోల్డ్ బాధితులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. ఇప్పటికీ ఇంకా మిగిలిన 10 లక్షలకు పైగా అగ్రిగోల్డ్ డిపాజిటర్లకు మీరు దిగేలోగానైనా వారికి రావాల్సిన రూ.3080 కోట్లను చెల్లించి న్యాయం చేయాల్ని కోరుతున్నానని నారా లోకేశ్ పేర్కొన్నారు.

### మూడు అనుబంధ విభాగాలకు

# వైఎస్సార్సీపీ సహాధ్యక్షుల నియామకం

- పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర సహాధ్యక్షులుగా గుర్రంపాటి దేవేందర్ రెడ్డి
- సేవాదళ్ విభాగం రాష్ట్ర సహాధ్యక్షులుగా డా.కట్టి వెంకటేశ్వర్లు
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ సహాధ్యక్షులుగా బసిరెడ్డి సిద్ధారెడ్డి





గుంటూరు, సూర్య ప్రధాన ప్రతినిధి : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తన అనుబంధ విభాగాలను మరింత విస్తృఎతం చేసింది. వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆదేశాలతో వైఎస్సార్సీపీ మూడు అనుబంధ విభాగాలకు రాష్ట్ర సహాధ్యక్షుల నియామకం జరిగింది. ఈ మేరకు వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీ చేసింది. పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర సహాధ్యక్షులుగా గుర్రంపాటి దేవేందర్ రెడ్డి, సేవాదళ్ విభాగం రాష్ట్ర సహాధ్యక్షులుగా డా.కట్టి వెంకటేశ్వర్లు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ సహాధ్యక్షులుగా బసిరెడ్డి సిద్ధారెడ్డి నియమితులయ్యారు.

సిద్ధారెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. అన్నమయ్య జిల్లాకు చెందిన సిద్ధారెడ్డి పార్టీ రాష్ట్ర కార్యదర్శిగానూ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తనపై నమ్మకముంచి తనకు కీలకమైన బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షులు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డిగారికి కృఎతజ్ఞతలు తెలువుతున్నానని, పార్టీ ప్రచార బాధ్యతలను నెరవేర్చడానికి శక్తి వంచన లేకుండా పనిచేస్తానని సిద్ధారెడ్డి తెలియజేశారు. ప్రస్తుతం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ అధ్యక్షుడిగా ఇప్పటికే ఆర్. ధనుంజయ్రెడ్డి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

# సీఎం జగన్ చేసేవి అన్ని డ్రామాలు

- సూపర్ సిక్స్‌తో అందరికీ న్యాయం చేస్తా
- కొత్త సంవత్సరంలో సైకోను శాశ్వతంగా ఇంటికి పంపాలి
- కుప్పం మండలం మల్లానూరు బహిరంగ సభలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

చిత్తూరు నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : సూపర్ సిక్స్ పథకం అమలు చేసి అందరికీ న్యాయం చేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. శనివారం నాడు కుప్పం మండలం మల్లానూరు బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ వంద రోజుల్లో కుప్పంలో 8వ సారి ఎన్నుకోబోతున్నారు. మూడు రోజుల పర్యటన చూస్తుంటే లక్ష ఓట్లు మెజార్టీ సాధ్యమేనని తెలుస్తోంది. ఈ ఐదేళ్లలో ప్రజల జీవితాల్లో చీకటిని వైసీపీ నింపింది. పనికి మాలిన దద్దమ్మ ప్రభుత్వం వైసీపీ. కుప్పం నియోజకవర్గాన్ని ఆదర్శంగా చేస్తాను. వైసీపీ పాలనలో ఊరికో సైకో, రౌడీ తయారు అవుతున్నారు. సీఎం జగన్ ఇచ్చేది 10 రూపాయలు దోచుకునేది 100 రూపాయలు. జగన్మోహన్ రెడ్డి చెప్పేవన్నీ అబద్దాలే. వైఎస్ వివేకానందరెడ్డి హత్య సంఘటనను ఒక కేస్ స్టడీగా తీసుకుంటే అన్ని తెలుస్తుంది. సీఎం జగన్ చేసేవి అన్ని డ్రామాలు. ఊసరవెల్లి రాజకీయాలని చంద్రబాబు సెటైర్లు వేశారు.

కొత్త భూ చట్టంతో నష్టం : వివేకానందరెడ్డి కుమార్తె పై అభాండాలు వేశారు. సీఎం జగన్ తన తమ్ముడు అవినాష్రెడ్డిని కాపాడే చర్యలు చేపట్టారు. హత్యే చేసిన వారిని తన పక్కనే పెట్టుకుని నేరం చేయని వారిపైనే కేసులు పెడుతున్నాడు.. ఇంతటి దారుణం ఎప్పుడు చూడలేదు. ప్రజల భూముల ఆస్తులు కొట్టేయడానికి కొత్త భూమి చట్టం తీసుకుని వచ్చారు. కొత్త భూ చట్టంతో ప్రజల ఆస్తులు కొట్టేసి మనల్ని బానిసలుగా చేస్తారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీకి మళ్లీ ఓట్లు వేసి గెలిపిస్తే మన మరణాన్ని మనమే రాసుకున్నట్టు అవుతుంది. జగన్ పాలనలో భూ ఆక్రమనలు, భూదందాలు పెరిగాయి. కాగా ప్రసంగం మధ్యలో అంబులెన్స్కు దారి కల్పించిన చంద్రబాబు.

రైతును రాజుగా చేస్తాను. కుప్పం నియోజకవర్గాన్ని హార్టికల్చర్ హబ్గా చేస్తాను. విద్య, ఉద్యో, పరిశ్రమలు, యువతకు అవకాశాలు కల్పిస్తాను. ప్రపంచాన్ని కుప్పంకి అనుసంధానం చేసి అన్ని రంగాల్లో అభివృఎద్ధి కార్యక్రమాలు అమలు చేస్తాను. బీసీ కులాలను ఆదుకునే కార్యక్రమలు చేపడతానని చంద్రబాబు పేర్కొన్నారు. ఇక్కడి ప్రకృఎతి సంపదను దోచుకోడానికే : యువత అభివృఎద్ధి కోసం నవశకం తయారు చేయడమే టీడీపీ లక్ష్యం. మల్లానూరు, రాళ్ల బూదు గూరు కొత్త మండల ఏర్పాటు చేస్తాను. కొత్త పోలీసు స్టేషన్లు ఏర్పాటు చేస్తాను. సీఎం జగన్



పని అయి పోయింది. ఎమ్మెల్యేలు తిరగపడ్డారు. వైసీపీ మునిగి పోయే నావ అయ్యింది. ఆ పార్టీ నాయకులతో సహా వైసీపీలో ఎవ్వరూ బాగు పడలేదు. నా వారసత్వం కుప్పం ప్రజలు. అందుకే పోరాడుతున్నాను. టీడీపీ నేతలపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారు. కుప్పంకు మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి వస్తున్నది కప్పం కోసమే. ఇక్కడి ప్రకృఎతి సంపదను దోచుకోవడానికి కుప్పంకు పెద్దిరెడ్డి వస్తున్నారు. అందరికీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు. కొత్త సంవత్సరంలో సైకోను శాశ్వతంగా ఇంటికి పంపాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

# బీటెక్ రవికి భద్రత కల్పించండి

### డీజీపీకి అచ్చెన్నాయుడు లేఖ



అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : టీడీపీ మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవికి భద్రత కల్పించాలంటూ డీజీపీకి ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు లేఖ రాశారు. ఈ నెల 29న బీటెక్ రవికి గన్మెన్లను తొలగిస్తూ పోలీసుశాఖ నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఆయనకు తొలగించిన భద్రతను పునరుద్ధరించాలని కోరారు. 2006 నుంచి ఆయనకు భద్రత ఉందని తెలిపారు. ఇటీవల జరిగిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీటెక్ రవి కాన్వాయ్పై కొందరు దాడి చేసినట్లు చెప్పారు. ఆయనకు ప్రాణ హాని, ఆస్తి నష్టం జరిగితే ప్రభుత్వమే బాధ్యత వహించాలని అచ్చెన్న లేఖలో పేర్కొన్నారు.



# తాడేపల్లికి తాకిడి

- సిట్టింగుల మార్పు పంచాయతీలన్నీ తాడేపల్లి ప్యాలస్ కే
- వైసీపీలో పతాక స్థాయికి సంక్షోభం
- 9 శాతం పడిపోయిన వైసీపీ గ్రాఫ్!.. చాణక్య స్ట్రాటజీస్ సర్వే వెల్లడి

గుంటూరు నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : అధికార వైసీపీలో సంక్షోభం మొదలైంది. రాష్ట్రంలో ఎన్నికల హీట్ పెరగడంతోనే వైసీపీలో ఆందోళన స్టార్ట్ అయ్యింది. ఓటమి భయంతో వైసీసీ అధినేత పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేల నియోజకవర్గాల మార్పు చేపట్టారు. అయితే జగన్ నిర్ణయం పార్టీలో కాక రేపుతోంది. సీనియర్లు జూనియర్లు అని లేకుండా జగన్ మొండి నిర్ణయాలతో పార్టీలో ఇప్పుడు సంక్షోభ పరిస్థితులు నెలకొన్నాయి. ఇప్పటికే 11 మందిని మార్చేశారు. ఇప్పుడు రెండో విడత మార్పులకు సంప్రదింపులు, కసరత్తులు పూర్తయ్యాయి. దీంతో స్థానాల మార్పుకు ససేమీరా అంటున్న కొందరు ఎమ్మెల్యేలు, అసలు ఈసారి సీట్లు దక్కని ఎమ్మెల్యేలు ధిక్కార స్వరం గట్టిగానే వినిపిస్తున్నారు. ఎమ్మెల్యేల అభిప్రాయాలను ఏ మాత్రం పట్టించుకోకుండా జగన్ రెండో జాబితా ప్రకటనకు సిద్ధమయ్యారు. తాడేపల్లి జగన్ ప్యాలెస్ లో వైసీపీ ఎమ్మెల్యేల హడావుడి కూడా కనిపించింది. కానీ కారణాలేంటో తెలియదు కానీ సదరు ప్రకటన విడుదల కాలేదు. రెండో జాబితాలో మార్పులూ చేర్పులూ ఇవేనంటూ ఓ జాబితా సామాజిక మాధ్యమంలో వైరల్ అవుతుంది. వైసీపీ అభ్యర్థుల మార్పు జాబితాలో 35మంది అభ్యర్థులు ఉన్నట్లు తెలుస్తోంది. వైసీపీ వర్గాల ద్వారా అందిన విశ్వసనీయ సమాచారం ప్రకారం దాదాపు ఖరారు అయిన ఎమ్మెల్యేల పేర్లు ఇలా ఉన్నాయి. విశాఖ నార్త్ నుండి కేకే రాజు, మాడుగుల నుండి బూడి ముత్యాల నాయుడు, రాజమండ్రి సిటీ నుంచి ఎంపీ మార్గాని భరత్, నర్సీపట్నం నుండి పెట్ల ఉమాశంకర్ గణేష్, తుని దాడిశెట్టి రాజా, జగ్గంపేట తోట నరసింహం, పెద్దాపురం దావులూరి దొరబాబు, పత్తిపాడు వరుపుల సుబ్బారావు. పిఠాపురం వంగా గీత, ముమ్మిడివరం పొన్నాడ సతీష్, భీమవరం గ్రంధి శ్రీనివాస్, మంగళగిరి గంజి చిరంజీవి, తణుకు కారుమూరి నాగేశ్వరరావు, నూజివీడు మేక వెంకట ప్రతాప్ అప్పారావు, కైకలూరు దూలం నాగేశ్వరరావు, తంబళ్లపల్లి పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి, విజయవాడ ఈస్ట్ దేవినేని అవినాష్, మచిలీపట్నం పేర్ని కిట్టు, గన్నవరం వల్లభనేని వంశీ, గుడివాడ కొడాలి వెంకటేశ్వర రావు(నాని), తెనాలి అన్న బత్తుని శివకుమార్, వినుకొండ బొల్లా బ్రహ్మనాయుడు, గురజాల కాసు మహేష్ రెడ్డి లేదా జంగా కృఎష్ణమూర్తి, మాచర్ల పిన్నెల్లి రామకృఎష్ణారెడ్డి, కోవూరు నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి లేదా రంజిత్ రెడ్డి, సర్వేపల్లి కాకాని గోవర్ధన్ రెడ్డి, కందుకూరు మహీధర్ రెడ్డి, ఆత్మకూరు మేకపాటి విక్రం రెడ్డి, ఉదయగిరి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, తిరుపతి భూమన అభినయ రెడ్డి, చంద్రగిరి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, వెంకటగిరి నేదురుపల్లి రామ్ కుమార్ రెడ్డి, సత్యవేడు నారాయణస్వామి లేదా కోనేటి ఆదిమూలం, పుంగనూరు పెద్దిరెడ్డి రామచంద్రరెడ్డి, కుప్పం కె. ఆర్. జె భరత్, జమ్మలమడుగు వైయస్ అవినాష్ రెడ్డి లేదా సుధీర్ రెడ్డి, ప్రొద్దుటూరు ఆర్ శివ ప్రసాద్ రెడ్డి, పులివెందుల వైయస్ జగన్మోహన్ రెడ్డి, డోన్ బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి, పాణ్యం కాటసాని రాంభూపాల్ రెడ్డి లేదా ఆయన కుమారుడు, మంత్రాలయం వై బాలనాగిరెడ్డి, ఆదోని వై సాయి ప్రసాద్ రెడ్డి, రాప్తాడు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి, తాడిపత్రి కేతిరెడ్డి పెద్దారెడ్డి, పెనుగొండ కె.వి ఉష్రశీ చరణ్, ధర్మవరం కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి.

కాగా నియోజకవర్గ మార్పునకు ఇష్టపడని ఎమ్మెల్యేలు, సీట్లు దక్కని ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృఎప్తిలో ఉండగా.. వీరిని బుజ్జగించే పనిని రీజినల్ కోఆర్డినేటర్లకు అధిష్టానం అప్పగించింది. అయితే, రీజనల్ కోఆర్డినేటర్లు ఈ బుజ్జగింపులు తమ వల్ల కాదంటూ చేతులు ఎత్తేస్తున్నారు. దీంతో అన్ని పంచాయతీలు తాడేపల్లి ప్యాలెస్ కే చేరుతున్నాయి. వీటిని పరిష్కరించలేక జగన్ తల పట్టుకుంటున్నట్లు చెబుతున్నారు. మరోవైపు జగన్ మాటలకు కూడా మెత్తబడని ఎమ్మెల్యేలు అధిష్టానంపై తిరుగుబాటుకి సిద్ధమవుతున్నారు. గిద్దలూరు ఎమ్మెల్యే అన్నారాంబాబు, పెనమలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పార్థసారథి అధిష్టానంపై అసహనం వ్యక్తం చేస్తూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అయితే వెళ్లిపోయేవారు తమ వారు కాదని, గెలవని అభ్యర్థులకు టికెట్లు ఇచ్చి పార్టీకి నష్టం కలిగించలేమని అంటూ జగన్ అసంతృఎప్తులను మరింత రెచ్చగొడుతున్నారని పార్టీ వర్గాలు అంటున్నాయి. మరోవైపు కొత్త ఇంచార్జిల ఓటమి కోసమే పనిచేస్తామని అసంతృఎప్త ఎమ్మెల్యేలు రివర్స్ అవుతున్నారు. దీంతో వైసీపీలో సంక్షోభం ముదిరి పాకాన పడినట్లైంది. ఇది ఎన్నికల సమయానికి మరింత తీవ్రమై పార్టీ పుట్టి ముంచే సూచనలు కనిపిస్తున్నాయని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. 9 శాతం పడిపోయిన వైసీపీ గ్రాఫ్ : రెండు నెలలలో ఏపీలో ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే ఎన్నికల అధికారులు ఎన్నికల ఏర్పాట్లపై పూర్తి స్థాయి దృఎష్టి పెట్టారు. ఫిబ్రవరిలో నోటిఫికేషన్, మార్చిలో ఎన్నిక లు జరిగే అవకాశాలు ఉన్నాయి. ఏపీలో వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం, జనసేన విజయం పక్కా అని పలు సర్వేలు పేర్కొన్న సంగతి తెలిసిందే. ఇప్పుడు తాజాగా మరో సర్వే కూడా ఇదే విషయాన్ని తేటతెల్లం చేసింది. తెలుగుదేశం ఒంటరిగా పోటీ చేసినా గెలుస్తుందన్న అంచనా లు ఉండగా, తెలుగు దేశం, జనసేన కలిస్తే క్లీన్ స్వీప్ గ్యారంటీ అని ఆ సర్వే పేర్కొంది. ఈ మధ్య కాలంలో ఏపీలో చోటుచేసుకుంటున్న పరిణా మాలు ప్రజలకు తెలుగుదేశం పార్టీని మరింత దగ్గర చేసాయని తమ సర్వేలో తేలినట్లు చాణక్య స్ట్రాటజీస్ సర్వే వెల్లడించింది. వైసీపీపై ప్రజా వ్యతిరేకత పెరిగి పరిస్థితులన్నీ తెలుగుదేశంకు అనుకూలంగా మారుతు న్నట్లు ఈ సర్వే నివేదిక పేర్కొంది. 2019 ఎన్నికలలో వైసీపీ అద్భుత విజయాన్ని సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. 175 అసెంబ్లీ స్థానాల కు గాను 151 స్థానాల్లో విజయం సాధించి వైసీపీ విజయదుందుభి మోగించింది.

## షర్మిల వెంటే నేను : ఆళ్ల రామకృష్ణారెడ్డి

మంగళగిరి, సూర్య బ్యూరో ప్రతినిధి : వైతెపా అధ్యక్షురాలు షర్మిల కాంగ్రెస్‌కు వెళ్లేది నిజమే అయితే తానూ ఆమె వెంటే నడుస్తానని ఇటీవల ఎమ్మెల్యే పదవికి, వైసీపీ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేసిన ఆళ్ల రామకృఎష్ణారెడ్డి (ఆర్కే) వెల్లడించారు. మంగళగిరిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. నేను ఏ పార్టీలో ఉంటాననేది కాలమే నిర్ణయిస్తుంది. వైసీపీకి నేను ఎంత సేవ చేశానో నాకు తెలుసు. నేను సర్వస్వం పోగొట్టుకున్నాను. ఇకపై వైఎస్ షర్మిల వెంట నడుస్తా. షర్మిలమ్మ ఏ నిర్ణయం తీసుకున్నా ఆమె వెంటే ఉంటా. వైసీపీకి సిద్ధాంతాలు ఉండాలి. మంగళగిరి ప్రజలు అభివృఎద్ధిని కోరుకుంటున్నారు. రూ.1200 కోట్లతో అభివృఎద్ధి చేస్తామని చెప్పి రూ.120 కోట్లను మాత్రమే కేటాయించారు. నా సొంత డబ్బుతో నియోజకవర్గం పరిధిలో అభివృఎద్ధి పనులు చేశా. 50 ఏళ్లలో జరగని అభివృఎద్ధి నాలుగేళ్లలో చేసి చూపించా. స్వయంగా నేనే రూ.8 కోట్ల వరకు బయట అప్పులు తెచ్చి కాంట్రాక్టర్లకు ఇచ్చాను. లోకేశ్‌ను ఓడించిన నాకు సహకారం అందించకపోతే ఎలా? నేను ఎవరినీ నిందించడం లేదు. నిధులు మంజూరు చేస్తానని నాకు ధనుంజయ రెడ్డి చాలా సార్లు సందేశాలు పెట్టారు. ఎన్నికలు దగ్గరకు వచ్చినా ఇంకెప్పుడు నిధులు మంజూరు చేస్తారు.

రాజీనామా ఆమోదించకపోవడం అనేది వాళ్ల ఇష్టం. నేను స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా ఇచ్చా. ఎవరు గెలవాలని నిర్ణయించేది ప్రజలే. నేను ఏ పార్టీలో చేరినా అదే రోజే నిర్ణయం చెబుతా. గతంలో వైసీపీలోనే ఉంటానని చెప్పి ఇప్పుడు పార్టీని వీడాను. దీనికి సీఎం జగనే సమాధానం చెప్పాలి. చాలా మంది నన్ను ఇతర పార్టీల్లోకి రావాలని ఆహ్వానించారు. వైఎస్ కుటుంబంతోనే ఉన్నా. ఉంటానని వారికి చెప్పా. చంద్రబాబుపై వేసిన కేసులపై న్యాయ పోరాటం చేస్తా. వైసీపీ ప్రభుత్వం తప్పు చేస్తే వాటిపై కేసులు వేసేందుకు అయినా వెనకాడను. తప్పులు ఎవరు చేశారు అనేది న్యాయస్థానాలు తేలుస్తాయి. నేను లేకపోయినా మంగళగిరి అభివృఎద్ధి ఆగదు. నాకు జగన్ టికెట్ ఇవ్వలేదని నేను పార్టీని వీడలేదు. పొమ్మన లేక పొగపెట్టారు. నాకు, చిరంజీవికి, జగన్‌కు మధ్య ఏమి జరిగిందనేది మా అందరికీ తెలుసని ఆళ్ల రామకృఎష్ణారెడ్డి వెల్లడించారు.

సూర్య
విజయవాడ
ఆదివారం 31
డిసెంబర్, 2023


# స్విగ్గీ బాయ్ కుటుంబానికి రూ.2లక్షల సాయం అందించిన సీఎం

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః నాలుగు నెలల క్రితం విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన స్విగ్గీ డెలివరీ బాయ్ కుటుంబానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.2లక్షల ఆర్థిక సాయం అందించారు. ఇచ్చిన మాట ప్రకారం కేవలం వారంరోజుల్లోనే ఆ కుటుంబానికి సీఎం ఆర్థిక భరోసా అందించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.2లక్షల చెక్‌ను శనివారం సచివాలయంలో బాధిత కుటుంబానికి అందించారు. ఈ నెల 23న గిగ్ వర్కర్స్ తో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో సమావేశం జరిగింది. ఆ సమావేశంలో నాలుగు నెలల క్రితం ఫుడ్ డెలివరీ కోసం వెళ్లి ప్రమాదవశాత్తు మరణించిన స్విగ్గీ బాయ్ అంశాన్ని సీఎం ప్రస్తావించారు. గత ప్రభుత్వం ఆ కుటుంబానికి ఏదైనా సాయం చేస్తుందని తాను ఎదురు చూశానని, కానీ బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదని ముఖ్యమంత్రి గుర్తు చేశారు. ఆ కుటుంబ వివరాలు తెలుసుకుని ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2లక్షలు ఆ కుటుంబానికి అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. కేవలం వారం రోజుల్లో అధికారులు ఆ కుటుంబ వివరాలు తెలుసుకున్నారు. శనివారం బాధిత స్విగ్గీ బాయ్ కుటుంబాన్ని సచివాలయానికి పిలిపించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఆ కుటుంబానికి రూ.2లక్షల ఆర్థిక సాయాన్ని అందించారు. ముఖ్యమంత్రి సాయం చేయడంపై ఆ కుటుంబం హర్షం వ్యక్తం చేసింది.

# 6 హామీలపై అపోహాలొద్దు

- రైతుభరోసా, పింఛన్ దారులందరికీ యథాతథంగా లబ్ధి
- ప్రజా పాలన దరఖాస్తులను అమ్మేవారిపై కఠిన చర్యలు
- అవసరమైనన్ని దరఖాస్తులు అందుబాటులో ఉంచాల్సిందే
- కొత్తగా లబ్ధి పొందాలనుకునేవారే దరఖాస్తు చేసుకోవాలి
- అధికారులతో సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః ప్రజా పాలన దరఖాస్తుల అమ్మకాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తుదారులకు అవసరమైనన్ని దరఖాస్తులను అందుబాటులో ఉంచాల్సిందేనని అధికారులను ఆదేశించారు. రైతుబంధు, పింఛన్లపై అపోహలకు గురి కావద్దని, పాత లబ్ధిదారులందరికీ యథావిధిగా ఈ పథకాలు అందుతాయని స్పష్టం చేశారు. గతంలో లబ్ధి పొందని వారు, కొత్తగా లబ్ధి పొందాలనుకునేవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి గందరగోళానికి గురి కావద్దని తెలిపారు. ప్రజా పాలన దరఖాస్తుల సరళి, క్షేత్ర స్థాయిలో పరిస్థితులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో ఈ నెల 28 నుంచి ప్రజా పాలన కార్యక్రమం ప్రారంభమైన నేపథ్యంలో ఇప్పటి వరకు జరిగిన గ్రామసభలు, దరఖాస్తుల వివరాలు, ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరిస్తున్న విధానం, ప్రజల్లో స్పందనకు సంబంధించి పూర్తి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల కొరత లేకుండా అవసరమైనన్ని దరఖాస్తులు అందుబాటులో ఉంచాలని సూచించారు. దరఖాస్తు చేసుకోవాలనుకునేవారికి ఎట్టి పరిస్థితుల్లో ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దరఖాస్తులను అమ్మేవారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ప్రజా పాలన కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు విధిగా భాగస్వామ్యం కావాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోను ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజాపాలన క్యాంపుల్లో దరఖాస్తుదారులకు తాగునీరు, సరైన నీడ కోసం టెంట్లు, ఇతర ఏర్పాట్లలో ఎలాంటి లోటు రాకుండా చూడాలని అధికారులకు మరోసారి స్పష్టంగా సూచించారు.



# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ డీఎస్పీ నళిని



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః మాజీ డీఎస్పీ నళిని శనివారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. తెలంగాణ సాధన కోసం తన ఉద్యోగాన్ని సైతం త్యాగం చేసిన ఆమెకు తిరిగి ఉద్యోగం ఇవ్వడంలో ఉన్న అడ్డంకులేంటని గతంలో పోలీసు అధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో సీఎం ప్రశ్నించారు. తిరిగి డీఎస్పీగా ఉద్యోగం ఇవ్వలేకపోతే అదే స్థాయిలో మరేదైనా ఉద్యోగం ఇచ్చే అంశంపైనా ఆలోచించాలని సూచించారు. అవసరమైతే తనను కలిసేందుకు నళినికి అవకాశం కల్పించాలని కూడా సీఎం అధికారులకు తెలిపారు. ఈ నేపథ్యంలోనే నళిని శనివారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు.

# ప్రయాణికులకు సౌకర్యవంత సేవలు

- సిబ్బంది సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- అందుబాటులోకి వచ్చిన ఎక్స్ ప్రెస్, స్లీపర్ కమ్ సీటర్, రాజధాని ఏసీ బస్సులు
- లాంఛనంగా ప్రారంభించిన రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్
- త్వరలోనే 1000 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను
- సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని ప్రకటన

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః ప్రయాణికులకు మెరుగైన, నాణ్యమైన సేవలందించేందుకు అత్యాధునిక హంగులతో అందుబాటులోకి తెచ్చిన కొత్త ఎక్స్ ప్రెస్, లహరి స్లీపర్ కమ్ సీటర్, రాజధాని ఏసీ బస్సుల ప్రారంభోత్సవం



హైదరాబాద్ ఎన్టీఆర్ మార్గ్ లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల విజయ లక్ష్మి, హైదరాబాద్ సీపీ శ్రీనివాస రెడ్డి, రవాణా శాఖ కమిషనర్ జ్యోతి బుద్దా ప్రకాశ్, టీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్, ఐపీఎస్‌తో కలిసి ఆయన కొత్త బస్సులను జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కొత్త బస్సులో కలిసి వారంతా ప్రయాణించారు. ఈ సందర్భంగా రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజా రవాణా వ్యవస్థను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కొత్త బస్సులను టీఎస్ ఆర్టీసీ కొనుగోలు చేయడం శుభపరిణా మని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి స్కీమ్‌కు మహిళల నుంచి అనూహ్య స్పందన వస్తోందని చెప్పారు. ఈ స్కీమ్ ను ప్రవేశపెట్టిన 20 రోజుల్లోనే ఆరు కోట్ల మంది మహిళలు టీఎస్ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని తెలిపారు. పెరిగిన రద్దీకి అనుగుణంగా కొత్త బస్సు లను కొనుగోలు చేస్తామని పేర్కొన్నారు. త్వరలోనే 1000 ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేసి వాటిని సీఎం రేవంత్ రెడ్డి చేతులు మీదుగా ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కొత్త బస్సులు గ్రామీణ ప్రాంత ప్రజ లకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని చెప్పారు. ఒకవైపు ప్రయాణికులకు మెరుగైన సేవలందిస్తూనే.. ఉద్యోగుల సంక్షేమం, ఆర్టీసీ పరిరక్షణకు పెద్దపీట వేస్తామని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న పీఎఫ్, సీసీఎస్ బకాయిలను వీలైనంత త్వరగా విడుదల చేస్తామని చెప్పారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆర్టీసీ కార్మికుల పాత్ర మరచిపోలేనిదంటూ నాటి రోజుల్ని గుర్తు చేస్తూ సంస్థ అభ్యున్నతి కోసం భవిష్యత్తు కార్యాచణను రూపొందించడం జరుగుతోందని, సిబ్బంది సంక్షేమం విషయంలో ప్రభుత్వం రాజీ పడబోదని స్పష్టం చేశారు. ఆధునిక సదుపాయాలతో రూపుదిద్దుకున్న 50 కొత్త బస్సులు నేటి నుంచి రవాణా సేవల్ని అందిస్తాయని చెబుతూ మిగతా /నాన్- స్లీపర్ కమ్ సీటర్, రాజధాని బస్సులు జనవరి 2024 చివరి నాటికి, ఎక్స్ప్రెస్/పల్లెవెలుగు కొత్త బస్సు లు జూన్ 2024 చివరి నాటికి అందుబాటులోకి రానున్నాయని వెల్లడించారు. పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా ప్రయాణికులకు సౌకర్యవంతమైన సేవలు అందించేందుకు తమ ప్రభుత్వ హయాంలో బస్సు సర్వీసులను అందుబాటులో ఉంచనున్నట్లు చెప్పారు.

సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనర్ మాట్లాడుతూ, ప్రయాణి కులకు మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేందుకు టీఎస్ ఆర్టీసీ యాజమాన్యం నిరంతరం కృషి చేస్తోంది. రవాణా రంగంలో వస్తోన్న మార్పులను ఎప్పటికప్పుడు అందివ చ్చుకుంటూ వినూత్న పద్ధతుల ద్వారా ప్రయాణికులకు చేరువ అవుతోంది. అందులో భాగంగానే ప్రయాణికుల సౌకర్యార్థం కొత్త బస్సులను కొనుగోలు చేస్తోంది అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న బస్సుల్లో మహిళల ఉచిత ప్రయాణానికి మంచి స్పందన లభిస్తోందని, ఈ నెల 9వ తేదిన ముఖ్యమంత్రి ప్రారంభించిన తర్వాత ఈ సేవల్ని ఎక్కువగా వినియోగించుకోవడం జరుగుతోందని చెప్పారు. ఈ ప్రారంభోత్సవంలో ఖైరతాబాద్ కార్పొరేటర్ విజయా రెడ్డి, టీఎస్ఆర్టీసీ సీవోవో డాక్టర్ రవిందర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు మునిశేఖర్, కృష్ణకాంత్, వెంకటేశ్వర్లు, వినోద్ కుమార్, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్ప, సీఎంఈ రఘునాథ రావు, డీసీపీ సెంట్రల్ జోన్ శరత్ చంద్రపవార్, జాయింట్ ట్రాన్స్ పోర్ట్ కమిషనర్ పాండు రంగ నాయక్, ఎస్బీఐ డీజీఎం విజయ నాగేంద్ర, బస్ బాడీ బిల్డర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాసన్, తదితరులు పాల్గొన్నారు.

# సర్టిఫికెట్లు ఇప్పించండి మహాప్రభో

- రూ.5వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో
- ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి
- కోర్సులు పూర్తి చేసినా సర్టిఫికెట్లు ఇవ్వని యాజమాన్యాలు పై చదువులకు ఇబ్బందిగా మారిన వైనం
- విద్యార్థులకు న్యాయం చేయాలని రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్
- సీఎం రేవంత్ రెడ్డి జోక్యం చేసుకోవాలని సూచన

తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: తెలంగాణలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు రూ.5వేల కోట్లు. దీంతో ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు పూర్తి చేసినా ఆయా కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు ధ్రువపత్రాలు (ఒరిజినల్ సర్టిఫికెట్లు) ఇవ్వకుండా వేధింపులకు గురి చేస్తున్నాయి.ముఖ్యమంత్రి రేవంత్ జోక్యం చేసుకుని ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. బకాయి ఉన్న ఫీజులు మొత్తం చెల్లిస్తేనే ఒరిజినల్ సర్టిఫికెట్లు ఇస్తామంటూ ఆయా కళాశాలలో యజమాన్యాలు మెలిక పెడుతున్నాయి. హైదరాబాద్ లోని వివిధ ప్రాంతాల్లో ఉన్న ప్రైవేట్ కళాశాలలో వందలాది మంది విద్యార్థులు ఇంజినీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులను పూర్తి చేశారు. అయితే గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులను విడుదల చేయలేదు. ఈ విషయమే అప్పటి విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, చైర్మన్ లింబాద్రిలకు విద్యార్థి సంఘాలు పలుమార్లు విజ్ఞప్తి చేసిన ప్రభుత్వం స్పందించలేదు. గత రెండేళ్లుగా ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బుల విడుదల పూర్తిగా నిలిచిపోయింది. ఈ క్రమంలోనే ఆయా ప్రైవేట్ కళాశాలలో కోర్స్ పూర్తిచేసిన విద్యార్థులకు తిప్పలు మొదలయ్యాయి, కోర్సు పూర్తయిన విద్యార్థులకు వారి వర్జినల్ సర్టిఫి కెట్లు ఇవ్వకుండా ప్రైవేట్ కళాశాలల యజమానులు వేధించడం ప్రారంభించాయి. రీయింబర్స్మెంట్ డబ్బులు రాలేదని వచ్చిన తర్వాత మీ సర్టిఫికెట్లు మీకు ఇస్తామంటూ కళాశాల యజమాన్యాలు చెబుతున్నాయి. ఫీజుల బకాయిలు 5వేల కోట్లు బిల్లులు ట్రెజరీ పెండింగ్‌లో యున్న బడ్జెటు లేక పాస్ కావడం లేదు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థికంగా దివాళా తీసిందన్నారు. 2008లో బి.సి. సంక్షేమ సంఘం పోరాడి ఫీజుల రియంబర్స్మెంటు స్కీము పెట్టించినవుడు కాలేజి కోర్సుల మొత్తం ఫీజులను మంజూరు చేసే విధంగా ప్రభుత్వం జి.ఓ. నెం. 18 జారీ చేశారు. 2013 వరకు పూర్తి ఫీజులు మంజూరు చేశారు. ఇంజనీరింగ్ / మెడిసిన్ / యం.బి.ఎ./ యం.సి.ఎ./ పి.జి./ డిగ్రీ తదితర కోర్సుల ఫీజులను ఎంత ఉంటే అంత మొత్తం ట్యూషన్ ఫీజులు, స్పెషల్ ఫీజలు ప్రభుత్వం భరించేది. 2014 ప్రభుత్వం పూర్తి ఫీజుల స్కీముకు పరిమితులు విదిస్తూ ఇంజినీరింగ్ కు 35 వేలు మాత్రమే మంజూరు చేస్తామని, ఇతర కోర్సులకు పరిమితి విదిస్తూ జి.ఓ.లో మార్పులు చేశారు. చాలా ఇంజనీరింగ్, యం.బి.ఎ., యంసి.ఎ., కాలేజీలలో 35 వేల కంటే ఎక్కువ ఫీజులు పెంచారు. పి.జి కి 20 వేల కంటే ఎక్కువ, డిగ్రీకి 10 వేల కంటే ఎక్కువ ఫీజులు పెంచారు. పెంచిన ఫీజులు కట్టలేక బి.సి విద్యా ర్థులు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇంజినీరింగ్‌లో 35 వేల కంటే ఎక్కువ యున్న ఫీజులను కట్టే ఆర్థికస్తోమత లేక, అప్పులు వుట్టక వేలాది మంది బి.సి. విద్యార్థులు చదువు మానుకుంటున్నారు. ఎస్సీ/ఎస్టీ విద్యార్థులకు పూర్తి ఫీజులు కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తున్నారు. మైనార్టీ ముస్లింలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం పూర్తి ఫీజులు మంజూరు చేస్తూ జి.ఓ. జారీచేశారు. కాని బి.సి.లు ఉద్యమాలు చేస్తుంటే కూడా బి.సి. విద్యార్థులకు పూర్తి ఫీజులు మంజూరు చేయడానికి ప్రభుత్వం ముందుకు రావడంలేదు. పూర్తి ఫీజులు మం జూరు చేస్తే అధనంగా 150 కోట్ల కంటే ఎక్కువ ఖర్చు రాదు. ఇతర కులాలకు పూర్తి ఫీజులు మంజూరు చేస్తూ కేవలం బి.సి. విద్యార్థులకు మంజూరు చేయకపోవడం అన్యాయం కదా! బి.సి.లు చేసిన పాపం ఏమిటి? బి.సి.లలో పుట్టడమే పాపమా! బి.సి.లు పన్నులు కట్టడం లేదా! దేశ సంపద సృష్టించడం లేదా! ఎందుకింత బి.సి.ల పట్ల చిన్న చూపని కృష్ణయ్య ధ్వజమెత్తారు.వెంటనే ఫీజు బకాయిలను విడుదల చేయాలని కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



# అంబులెన్స్‌కు దారిచ్చిన సీఎం కాన్వాయ్



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః ఆపదలో ఉన్నవారికి ఆపన్నహస్తం ఇవ్వడంలో సీఎం రేవంత్ రెడ్డి ఎప్పుడూ ముందుంటారు. మరోసారి తన హోదా, అధికారంకన్నా మానవత్వమే మిన్న అని నిరూపించారు సీఎం. శనివారం ముఖ్యమంత్రి తన నివాసం నుంచి సచివాలయానికి వెళ్లే క్రమంలో కేబీఆర్ పార్క్ వద్దకు చేరుకున్నారు. అదే సమయంలో ఓ అంబులెన్స్ అటుగా రావడం కనిపించింది. ఇది గమనించిన సీఎం అంబులెన్స్ కు దారివ్వాలని సూచించారు. దీంతో సీఎం కాన్వాయ్ అంబులెన్స్ కు దారిచ్చింది. అటుగా వెళుతున్న కొందరు ఈ ఘటనను వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. గతంలోనూ తన కోసం ట్రాఫిక్ ను ఆపొద్దంటూ సీఎం తీసుకున్న నిర్ణయంపై రాష్ట్రవ్యాప్తంగా హర్షం వ్యక్తమైంది

# గత ప్రభుత్వం వల్లే ఈ అప్పుల తిప్పలు

- ఇవి గాలి లెక్కలు కాదు.. రికార్డ్స్‌లో ఉన్నదే చూపిస్తున్నాం
- బీఆర్ఎస్ సర్కార్ రూ.81514 కోట్ల అప్పులు చేసింది
- దీంతో డిస్కంలకు రూ.28000 కోట్ల బకాయి ఉంది
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః బీటీపీఎస్‌ను పరిశీలించడానికి, అవగాహన చేసుకోవడానికి, రివ్యూ రూపేనా తెలుసుకున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ..విద్యుత్ సెక్టార్‌ను గత ప్రభుత్వం అప్పుల ఊబిగా మార్చిందని విమర్శించారు. అన్ని శాఖలలో అంది వచ్చిన కాడికి అప్పులు చేసిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.81514 కోట్ల అప్పులు చేసింద న్నారు. ప్రభుత్వం నుండి డిస్కంలకు రూ.28000 కోట్ల బకాయి పడి ఉన్నామన్నారు. తాము ఉంటేనే కరెంట్ సాధ్యం అని చెప్పిన గత ప్రభుత్వం రాష్ట్రాన్ని తాకట్టు పెట్టిందన్నారు. విద్యుత్ కొనడానికి 30 వేలకోట్ల రూపాయల 59580 కోట్ల పవర్ పరిచేజ్ మీద అప్పు చేసిందన్నారు. రాష్ట్ర విబజన నాటికి రూ.7250 కోట్ల బకాయి మాత్రమే ఉందన్నారు. యాదాద్రి పవర్ ప్రాజెక్ట్‌కు .50000 కోట్ల అప్పు ఉందన్నారు. వాస్త వాలు అన్నీ కూడా అసెంబ్లీలో శ్వేత పత్రం విడుదల చేశామన్నారు. అప్పుల నుంచి విముక్తులై గాడిలో పెట్టడానికి రివ్యూ చేస్తూ ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఇవన్నీ గాలి లెక్కలు కాదని చెప్పుకొచ్చారు. ఉన్నరికార్డ్స ప్రకారం అందిస్తున్నట్లు తెలిపారు. పవర్ సెక్టార్‌ను గత ప్రభుత్వం పీకలదాకా ముంచేయగా.. ఈ ప్రభుత్వం ఈ అప్పుల నుంచి బయటపడటానికి ప్రయత్నం చేస్తుందన్నారు. బీటీపీఎస్ సూపర్ క్రిటికల్ టెక్నాలజీ వాడుకొని పర్యావరణానికి హని కలుగకుండా మేధావుల సూచనల మేరకు ముందుకు వెళ్తామన్నారు. ఇప్పుడున్న బీటీపీఎస్ వలన చాలా ఇబ్బందులు ఉన్నాయని...దీనిని అధిగమించే ప్రయత్నం చేస్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు.

# రాజీనామా వార్తలు సరికాదు

# మీడియా కథనాలపై

# స్పందించిన గవర్నర్ తమిళిసై

తెలంగాణ బ్యూరో్ప్రతినిధి:రాజీనామా వార్తలపై గవర్నర్ తమిళి సై స్పందించారు. నేడు ఆమె బోయిన్‌పల్లిలోని అయోధ్య రామాలయ ద్వారాలు తలువులు, తయారు చేసిన అనురాధ టింబర్ డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా తమిళి సై మాట్లాడుతూ.. రాజీనామా చేసి తుతుకుడి నుంచి పోటీ చేస్తున్నానని వస్తున్న వార్తలు ప్రచారాలు మాత్రమేనన్నారు. తాను ఇక్కడే ఉంటానని.. ప్రజలతో ఉండడానికి ఇష్టపడతానన్నారు. ప్రజల కోసం పని చేయడానికి ఇష్టపడతానన్నారు. తాను ఢిల్లీ కి రిక్వెస్ట్ చేయలేదని తమిళి సై తెలిపారు. నేను తెలంగాణ, పుదుచ్చేరి గవర్నర్‌గానే ఉంటున్నాను. ప్రధాని మోదీ, రాముడి దయతో విధులు నిర్వహిస్తున్నా. ఢిల్లీ వెళ్లలేదు, ఎవరినీ రిక్వెస్ట్ కూడా చేయలేదు. తమిళనాడు తూత్తుకుడి వరదల వల్ల ప్రభావం అయ్యినందున వెళ్లి చూసి వచ్చాను. మీరు అనుకొంటున్నట్లు నేనేమి ఎన్నికల్లో పోటీ చేయట్లేదు. చాలా ఆనందంగా ఉంది.. ఇక్కడికి రావడం.. రాముడు ప్రతిమ చూసి చాలా సంతోషం కలిగింది. ఇది అంత ఈజీ పని కాదు.. చాలా కష్టమైన పని... వీరు ఇంత చక్కగా తీర్చి దిద్దటం చాలా బాగుంది. రామ



మందిర్‌లో అనురాధ టింబర్స్ కూడా ఒక గొప్ప భూమిక పోషించడం ఎంతో గర్వకారణం. నేను ఒక గవర్నర్ గా ఇక్కడికి రావాల్సిన అవసరం లేదు. అవసరమైతే వాళ్ళనే పిలిపించుకోవచ్చు... కానీ నేనే ఆ అద్భుతాలను చూడాలని ఇక్కడికి వచ్చాను. మీడియా ద్వారా ఈ విషయాన్ని తెలుసుకుని వచ్చాను. నాకు నా అధిష్టానం ఏ బాధ్యత అప్పగిస్తే అది ఫాలో అవుతాను. నేను ఎటువంటి విజ్ఞప్తి చెయ్యలేదు. ఎంపీగా పోటీ చేస్తానని తుత్తుకుడిలో వేరే ఒక ప్రోగ్రాంలో పాల్గొనడానికి వెళ్లాను. మళ్ళీ రాజకీయాలకు అంటే... నేను ఎప్పుడూ ప్రజలతోనే ఉంటాను. ఉండాలి అనుకుంటాను అని తమిళి సై పేర్కొన్నారు.

తెలంగాణ ప్రభుత్వం
అటవీ శాఖ
టెండరు ప్రకటన

Rc. నెం. 1426 Tender/2023/S1, తేది: 30-12-2023

2023-24 సంవత్సరంలో హైదరాబాద్ జిల్లాలోని హైదరాబాద్ వెస్ట్ రేంజ్‌లోని కాసు బ్రహ్మానంద రెడ్డి నేషనల్ పార్క్, కాసు బ్రహ్మానంద రెడ్డి నేషనల్ పార్క్‌లోని కంపార్ట్‌మెంట్ నెం. 351లోని మార్గాలకు మరమ్మతులు చేయడానికి సీల్డ్ టెండర్లు ఆహ్వానించబడ్డాయి. టెండర్ షెడ్యూల్ మరియు టెండర్ షరతులను పొందవచ్చు.అన్ని పని దినాలలో 02.01.2024 నుండి 08.01.2024 వరకు ఉ॥ 10.30 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు. సీల్డ్ టెండర్లు 09.01.2024 మధ్యాహ్నం 12:00 గంటల వరకు స్వీకరించబడతాయి మరియు అదే రోజున అంటే 29-12-2023 సా॥ 4.00 గంటలకు తెరవబడతాయి, మరిన్ని వివరాల కోసం దయచేసి కార్యాలయ పనివేళల్లో మొబైల్ నెం. 9052628602ను సంప్రదించండి.

DIPR.RO.No.2377-DP/CL/Advt/1/2023-24, Dt : 30-12-2023

సం/- డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్, హైదరాబాద్

# ఆధునిక సమాజంలో పెరుగుతున్న మద్యం వినియోగం

నేటి ఆధునిక డిజిటల్ యుగపు మహిళలు క్రమంగా మద్యానికి దగ్గరవుతున్నారని, స్త్రీ పురుషుల మద్య సేవన అసమానతలు క్రమంగా తగ్గుతున్నాయని తాజా అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. రోజు వారి ఒత్తిడిని తట్టుకోవడం, పనిలో అలసిపోవడం, అరుదుగా లభించే సంతోష క్షణాలను ఆస్వాదించడం, కుటుంబ సమస్యలు, గృహ వేధింపులు లాంటి కారణాలతో మహిళలు ఆల్కహాల్ వైపుకు ఆకర్షితులవుతున్నట్లు విశ్లేషించారు. ఆల్కహాల్ సేవన అలవాట్లు పశ్చిమ అభివృద్ధి చెందిన దేశాల మహిళల్లో నానాటికీ పెరుగుతూ దాదాపు పురుషులతో సమానంగా మహిళామణులు కూడా మద్యం మత్తులో తూగుతున్నట్లు తేలింది. కుటుంబ సంస్కృతులు, సామాజిక కట్టుబాట్లు, వ్యక్తిగత విషయాలు, పట్టణాలు, మహానగరాలు, ఉద్యోగాలు చేస్తున్న యువతరం, ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్న యువత వంటి కారణాలతో స్త్రీలు/యువతులు పెడదారులు పడుతూ ఆల్కహాల్ మత్తుకు దగ్గరవుతున్నారని తేలింది.

భారతీయ సంస్కృతిలో మహిళల మద్య సేవనం ఓ నిషిద్ధ సంప్రదాయంగా భావించబడేది. ఇప్పటికీ కొన్ని జాతుల గ్రామీణ భారత మహిళలు తాటి కల్లు, సారాయి లాంటివి తీసుకోవడం చూసాం, విన్నాం. ఆల్కహాల్‌ను సేవించిన మహి ళల్ని విచిత్రంగా, వికారంగా, హేళలగా చూసిన రోజులు దాటి వచ్చాం. నేడు మహిళలు బీర్, జిన్, విస్కీ లాంటి మద్యం రకాలను కూడా రుచి చూస్తూ మత్తులో తూగుతున్నట్లు అర్థం అవుతున్నది. నేటి యువత, ముఖ్యంగా యువతులు పబ్బాలు, రిసార్టులు లాంటి ఆధునిక హంగుల అందుబాటుతో మద్యం, మాదక ద్రవ్యాలకు దగ్గరవడం గమనిస్తున్నాం. భారతీయ మహిళలు కూడా క్రమంగా మద్యం మజా వైపు ఆకర్షితులు అవుతూ అనారోగ్యాలపాలయ్యే దుస్థితుల కు చేరువవుతున్నారని తెలుస్తున్నది. ఢిల్లీ మహానగరంలో 37 శాతం మంది మహిళలు మద్యం అలవాట్ల బారిన పడ్డారని అధ్యయనాలు వివరిస్తున్నాయి. మహానగర మహిళలు వివిధ రకాల ఒత్తిడులను తట్టుకోవడానికి మద్యాన్ని ఆశ్రయిస్తున్నట్లు తేల్చారు. మహిళలు ఉన్నత చదువులు చదవడం, ఉద్యోగాలు చేయడం, ఆర్థిక స్వేచ్ఛ లభించడం, పాశ్చాత్య ధోరిణి పెరగడం లాంటి కారణాలతో భారతీయ స్త్రీలు ఫాల్స్ ప్రిస్టేజ్‌కు పోయి ఆనందంగా ఆల్కహాల్ గ్లాసులతో చీర్స్ కొడుతున్నారు.

మద్యం ప్రభావం పురుషులు, మహిళల్లో వేరు వేరుగా ఉంటుందని నిపుణులు వివరిస్తున్నారు. పురుషుల కన్న మహిళల్లో కొవ్వు అధికంగా, నీటి శాతం తక్కువగా ఉండడంతో మద్యం సేవించిన మహిళల్లో బ్లడ్ ఆల్కహాల్ శాతం త్వరగా పెరిగి తేలికగా మత్తులోకి దించి ప్రతికూల హాంగ్ ఓవర్‌కు దారి తీస్తుందని వివరిస్తున్నారు. మద్యం సేవించే పురుషుల కన్న మహిళల్లో కాలేయ, హృదయ సంబంధ అనారోగ్యాలు, రొమ్ము క్యాన్సర్‌లు, రుతు స్రావ సమస్యలు, గర్భిణి స్త్రీలలో గర్భస్థ శిశువుపై దుష్ప్రభావాలు (గర్భస్రావాలు, అకాల ప్రసవాలు, చివరకు శిశు మరణాలు), శారీరక/మానసిక స్వల్పకాలిక లేదా దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు తేలికగా కలుగుతాయని తేలింది. స్వల్ప పరిమాణంలో సేవిస్తే పెద్దగా ప్రమాదం లేనప్పటికీ హద్దులు దాటితే ప్రాణాపాయం కూడా జరుగవచ్చని మహిళామణులు తెలుసుకోవాలి. రోజు రోజుకు మహిళల్లో మద్యం పట్ల ఆదరణ పెరగడంతో ఆల్కహాల్ దురలవాట్లు పెరగడం, తీవ్రంగా ఆరోగ్యాలను హరించడం గమనిస్తున్నారు. మద్యం దురలవాట్లతో బాధ్యతల విస్మరణ, తాగి వాహనాలు నడుపుతూ ఆక్సిడెంట్లు, సామాజిక వెలివేత, ఓపిక నశించడం, నియంత్రణ లోపించి అసాధారణంగా ప్రవర్తించడం, మాటలు జారడం, శారీరక నియంత్రణ కోల్పోవడం, ఆల్కహాల్ వైపుకు దృష్టి ఆకర్షించబడడం, అకస్మాత్తుగా మద్యం మానితే ప్రతికూల ప్రభావాలు బయట పడడం లాంటివి కలుగుతాయి.

మద్యం అలవాటు లేదా దురలవాటుకు దూరంగా ఉండడానికి ఆరోగ్యకర అలవాట్లు చేసుకోవడం, మంచి అభిరుచులను కలిగి ఉండడం, ప్రతి రోజు ధ్యానం/యోగా చేయడం, సడలింపు పద్ధతులు పాటించడం, మిత్రులు/బంధువులతో గడపడం, జీవిత లక్ష్యాలపై దృష్టి పెట్టడం, ఆల్కహాల్ దుష్ప్రభావాల పట్ల అవగాహన కలిగి ఉండడం లాంటివి ఆచరించారు. పురుషుల కన్న మహిళల్లో మద్యం దుష్ప్రభావాలు అధికంగా ఉన్నందున నేటి డిజిటల్ వనితలు ఆల్కహాల్ సేవనానికి దూరంగా ఉండడం లేదా మహిళలకు ఒక పెగ్గు (45 ఎంఎల్) వరకు, పురుషులు 2 పెగ్గుల వరకు లేదా వారానికి 3 పెగ్గులు మాత్రమే సేవించడం ఉత్తమం అని తెలుసుకోవాలి. నిత్యం మద్యం తాగే అలవాటు స్త్రీ పురుషులకు ప్రాణాంతకమని, పండుగలు-పబ్బాలు/ సామాజిక సమావేశాలు/శుభకార్యాలు/బంధువులకు చేసే మర్యాదలు లాంటి సందర్భాల్లో మాత్రమే 1 లేదా 2 పెగ్గుల వరకు మాత్రమే పరిమితం చేస్తూ నిగ్రహమనే మానసిక కవచంతో ఆల్కహాల్‌ను దూరం పెట్టడం ఉత్తమమని మరువరాదు.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :

suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఏపీలో 2014 సీన్ 2024 ఎన్నికల్లోనూ రిపీట్

బి. వెంకట రమణ
94407 40015

■ టీడీపీ-జనసేన పొత్తులు - బీజేపీ నిర్ణయంపై లేని క్లారిటీ ! ■ పొత్తుల కోసమే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుల్ని మార్చారా ? ■ ఓ పార్టీని వ్యతిరేకం చేసుకోవడం ఎందుకని బీజేపీ ఆలోచన ■ బీజేపీ ఒక్కటి గెలవకపోయినా 25 ఎంపీల మద్దతూ ఆ పార్టీకే!

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో మరో సారి పొత్తుల అంశం చర్చలలోకి వచ్చింది. సంక్రాంతి పండుగలోపు ఏపీలో పొత్తుల సంగతి తేల్చాలని బీజేపీ హైకమాండ్ భావిస్తున్నట్లుగా చెబుతున్నారు. తెలుగుదేశం , జనసేన పార్టీలతో పొత్తులకు వెల్లాలని బీజేపీ నిర్ణయించుకుందని ఢిల్లీ వర్గాలు చెబుతున్నాయి. సీట్ల అంశంపైనా చర్చలు జరుపుతున్నారని చెబుతున్నారు. ఇందులో ఎంత నిజం ఉందో తెలియదు కానీ.. ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోకపోవడం వల్లనే బీజేపీకి ఎక్కువగా లాభం ఉంటుందన్న అభిప్రాయం మాత్రం గట్టిగా వినిపిస్తోంది. ఎందుకంటే ఇప్పుడు ఏపీలో బీజేపీని వ్యతిరేకించే పార్టీలు లేవు. టీడీపీ, జనసేన కూటమిలో బీజేపీ చేరబోతోందని.. నివేదిక మొత్తం ప్రధాని మోదీ వద్దకు చేరిందని.. సంక్రాంతి లోపే నిర్ణయం తీసుకుంటారని ఓ ప్రచారం జోరుగా సాగుతోంది మీడియాలోనూ ఇదే వస్తోంది. ఏపీలో గత ఎన్నికల్లో బీజేపీ పార్టీకి నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయని ఇతర పార్టీలకు చెందిన కొంత మంది నేతలు విమర్శలు చేస్తూంటారు. అలా అయితే బీజేపీని పట్టించుకోకూడదు కానీ బీజేపీని కూటమిలో కలుపుకోవాలని ఎందుకు అనుకుంటారని ఆ పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. బీజేపీకి కనీసం ఆరు నుంచి ఎనిమిది శాతం ఓట్లు ఉంటాయయని అన్ని రాజకీయ పార్టీలు తాము బీజేపీకి దగ్గర అని ప్రచారం చేసుకుని బీజేపీకి ఓటేసినా.. మాకు ఓటేసినా ఒకటే అని నమ్మిస్తున్నాయని అందుకే తమ ఓటు బ్యాంక్ వేరే పార్టీలకు వెళ్తుందని చెబుతున్నారు.

ఏపీలో లోక్‌సభ ఎన్నికలతో పాటే అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఓటింగ్ ప్రయారిటీలో జాతీయ అంశాలు ప్రధానంగా ఉంటాయి. ఇది బీజేపీకి మరింతగా మేలు చేసే అవకాశం ఉంది. కూటమిలో ఉంటే.. ఆ కూటమి వైపే ప్రజలు మొగ్గు చూపే అవకాశం ఉంది. ఇటీవల ఏబీపీ న్యూస్ - సీ ఓటర్ నిర్వహించిన ఒపీనియన్ పోల్‌లో ప్రధానిగా మోదీకి 56 శాతం మద్దతు ఉన్నట్లుగా తేలింది. లోక్ సభ ఎన్నికలు ప్రధాన మంత్రి ఎవరు అనే ప్రాతిపదికనే జరుగుతాయి. అందుకే ఓటర్ల ప్రయారిటీ ఎక్కువగా బీజేపీకి మద్దతిచ్చే పార్టీకే ఉంటుంది. ప్రాంతీయపార్టీలు పోటాపోటీగా బీజేపీకి తామంటే తాము సపోర్టుగా ఉంటామన్న రాజకీయం చేస్తూ ఓటర్లను నేరుగా బీజేపీ వైపు రాకుండా చేస్తున్నారని బీజేపీ నేతలంటున్నారు. . ఈ క్రమంలో బీజేపీతో పొత్తులు పెట్టుకుంటే కలసి వస్తుందని భావిస్తున్నారు. అందుకే బీజేపీతో పొత్తులని అంటున్నారంటున్నారు. ఏపీలో బీజేపీ బలంగా లేదని ఎవరు చెప్పారని.. ఏపీలో 25 మంది ఎంపీల్లో ఏ పార్టీ గెలిచినా బీజేపీ గెలిచినట్లేనని రాజకీయవర్గాలు సెటైర్లు వేస్తూంటాయి. ఇది నిజం కూడా. ఎందుకంటే ఏపీలో టీడీపీ, వైసీపీ పార్టీకి చెందిన ఎంపీలు బీజేపీకి వ్యతిరేకంగా లేరు. పార్లమెంట్ లో అన్ని విధాలుగా మద్దతిస్తున్నారు. జనసేన పార్టీకి ఎంపీలు లేకపోయినా సపోర్ట్ మాత్రం.. బీజేపీకే ఉంటోంది. అన్ని పార్టీలు బీజేపీకి మద్దతుగానే ఉన్నప్పుడు మరి బీజేపీ ఓ పార్టీతో పొత్తులకు వెళ్లాల్సిన అవసరం ఏమిటన్నది రాజకీయవర్గాలకు అంతుబట్టని విషయం. అయితే బీజేపీ తమ కూటమిలో ఓ పార్టీ ఉండాలని కోరుకుంటోందని చెబుతున్నారు.



ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో 2014 సీన్ 2024 ఎన్నికల్లోనూ రిపీట్ అవుతుందా ? తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీలు మళ్లీ కలుస్తాయా అన్నది గత ఏడాది కాలంగా పదే పదే ప్రచారంలోకి వస్తూనే ఉంది. కొంతకాలంగా జరుగుతున్న పరిణామాలు అవే సంకేతాలను సూచిస్తున్నాయి. ఆగస్టులో ఢిల్లీలో నిర్వహించిన ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో విభేదాలను పక్కనపెట్టి ప్రధాని మోడీ టీడీపీ అధినేత చంద్రబాబుకు షేక్ హ్యాండ్ ఇచ్చారు. సమావేశం ముగిసిన తర్వాత ప్రత్యేకంగా మాట్లాడుకున్నారు. దీంతో ఇద్దరు నేతల మధ్య విభేదాలు సమసిపోయాయని రెండు పార్టీల మధ్య పొత్తులు ఉంటాయన్న ప్రచారం అప్పట్లోనే మొదలైంది. 2014 ఎన్నికల్లో టీడీపీ-బీజేపీ-జనసేన కాంబినేషన్ హిట్ అయింది. ఆ తర్వాత 2019 ఎన్నికల్లో ఈ మూడు పార్టీలు విడివిడిగా పోటీ చేసి అన్ని పార్టీలూ నష్టపోయాయి. టీడీపీ 23 స్థానాలకే పరిమితమైతే జనసేనకు ఒకే ఒక్క సీటు వచ్చింది. బీజేపీ ఒక్క శాతం ఓట్లే దక్కించుకుని నోటా కంటే తక్కువ స్థాయి పార్టీగా నిలిచింది. పవన్ కళ్యాణ్ అనుకున్న స్థాయిలో ప్రభావితం చేయలేకపోయారు. స్వయంగా తాను పోటీ చేసిన రెండు స్థానాల్లో ఓటమి చెందారు. 2019 ఎన్నికల తర్వాత బీజేపీ-జనసేన తిరిగి ఏకమయ్యాయి. టీడీపీ కూడా బీజేపీతో గ్యాప్ తగ్గించుకునే ప్రయత్నం చేసింది. ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్దీ.. ఆ కాంబినేషన్ మళ్లీ వర్కవుట్ అవుతుందా..? అనే చర్చ సాగుతోంది. వచ్చే ఎన్నికల్లో టీడీపీ-బీజేపీ మధ్య ఉన్న కొద్దిపాటి సమస్యలు పరిష్కారం అవుతాయని.. కలిసే ఎన్నికలకు వెళ్తామని జనసేనాని పవన్ కళ్యాణ్ ధీమా వ్యక్తం చేస్తూ వస్తున్నారు. బహిరంగంగా చెప్పకున్నా.. టీడీపీ-బీజేపీ కలిసి ఎన్నికలకు వెళ్లేందుకు నిర్ణయం తీసేసుకున్నాయనేలా.. కొంత కాలంగా రాజకీయ ప్రచారం జరుగుతోంది. ప్రధాని మోదీ తొమ్మిదేళ్ల పాలనా విజయాల ప్రచారం కోసం నిర్వహించిన బహిరంగసభల్లో ఏపీ ప్రభుత్వంపై అమిత్ షా, జేపీ నడ్డా తీవ్ర విమర్శలు చేశారు.

ఈ ఏడాదిలోనే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా సోము వీర్రాజును తప్పించి పురంధేశ్వరికి బాధ్యతలు అప్పగించారు. దీంతో ఏపీ నేతల్లో కూడా స్పష్టమైన మార్పు కన్పిస్తోంది. నాయకత్వ మార్పు తర్వాత పొత్తుల అంశం, టీడీపీ అధినేత చంద్రబాబు మీద విమర్శలు తగ్గిపోయాయి. ప్రస్తుత ఏపీ బీజేపీ చీఫ్ పురంధేశ్వరి సీఎం జగన్ టార్గెట్ గా విమర్శసీట్ల విషయంలో మైండ్ గేమ్ జరుగుతోందా ?

బీజేపీకి ఆరు లోక్ సభ, 17 అసెంబ్లీ సీట్లు ఆఫర్ చేసినట్లుగా మీడియాలో ప్రచారం జరుగుతోంది. అయితే దీన్ని మైండ్ గేమ్‌బా బీజేపీ వర్గాలు భావిస్తున్నాయి. అందుకే బీజేపీ ఉపాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి తాము 75 అసెంబ్లీ సీట్లు, 15 పార్లమెంట్ సీట్లు అడుగుతామని స్పష్టం చేశారు. పొత్తులపై కేంద్ర నాయకత్వం ఇప్పటి వరకూ చర్చలు జరపలేదని ఆయన స్పష్టం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ హైకమాండ్ జనవరి మూడు, నాలుగు తేదీల్లో కీలక సమావేశాలు నిర్వహించనుంది. ఆ సమావేశాల్లో పొత్తులపై అభిప్రాయాలు తెలుసుకుని.. తదుపరి హైకమాండ్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అంటున్నారు. అందుకే మీడియాలో జరుగుతున్న ప్రచారం అంతా మైండ్ గేమేనని ఏపీ బీజేపీ నమ్ముతోంది. లు చేస్తున్నారు. మరిది చంద్రబాబును పురంధేశ్వరి ఎక్కడా పల్లెత్తు మాట అనడం లేదు. పొత్తులపై పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంటుందని ప్రకటించారు. చంద్రబాబు అరెస్ట్ తర్వాత బీజేపీ సంపూర్ణ స్థాయిలో చంద్రబాబుకు మద్దతు పలికింది. ఆ కేసు విషయంలో ఎలాంటి వ్యాఖ్యలు చేయనప్పటికీ అరెస్టు చేసిన విధానాన్ని మాత్రం ఖండించారు. తెలంగాణ నేతలు కూడా ఖండించారు. కొంత మంది కేంద్ర నేతలు కూడా జగన్మోహన్ రెడ్డి తీరును విమర్శించారు. ఢిల్లీలో జరిగిన ఎన్టీఆర్ వంద రూపాయల నాణెం విడుదల సందర్భంగా ఎన్టీఆర్ కుటుంబసభ్యులంతా కలుసుకున్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు, దగ్గుబాటి వెంకటేశ్వరరావు, పురందేశ్వరి ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. అదే సమావేశానికి బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా రావడం చంద్రబాబు, నడ్డా పక్కపక్కన కూర్చొని మాట్లాడుకోవడంతో ఏపీలో టీడీపీ, బీజేపీ మళ్లీ కలుస్తాయంటూ ప్రచారం జోరుగా సాగింది.అయితే ఏపీలో ఏదో ఓ పార్టీతో పొత్తు పెట్టుకుంటే మరో పార్టీ వ్యతిరేకం అవుతుంది. ఆ పార్టీ ఇండియా కూటమి వైపు వెళ్లదని గ్యారంటీ లేదు. అందుకే రెండు పార్టీలతోనూ బీజేపీ సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తోంది. కానీ ఎన్నికలకు ముందు పొత్తులు పెట్టుకోవడానికే రెడీ అయినట్లుగా తెలుస్తోంది. వైసీపీ కూటమిలో చేరడనికి అంగీకరించదు. మద్దతు ఇవ్వడం వరకూ సిద్ధమే. ఆ పార్టీకి బీజేపీ ముఖ్యం కాదు..కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ ముఖ్యం. రేపు కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఖచ్చితంగా కాంగ్రెస్‌కు మద్దతు తెలుపుతారు. అంతే కానీ వ్యతిరేకించే అవకాశం ఉండదు. ఆ పార్టీ పరిస్థితి అలాంటిది. అందుకే ఓ పార్టీ ఎన్డీఏ కూటమిలో ఉండాలని బీజేపీ గట్టిగా అనుకుంటోంది. గతరోల ఎన్డీఏలో చేరిన పార్టీ.. వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఉన్నట్లుగా ప్రచారం జరుగుతున్నందున టీడీపీని కూటమిలో పెట్టుకోవాలన్న ఆలోచనకు వచ్చినట్లుగా తెలుస్తోంది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

# ఇండోనేషియాలో రోహింగ్యాలుకు రక్షణ కరువు

జనక మోహన రావు దుంగ
8247045230

■ కన్వెన్షన్ సెంటర్‌పై దేశ విద్యార్థులు దాడి ■ బలవంతంగా 137 మంది శరణార్థుల తరలింపు ■ యు.యన్.హెచ్.సి.ఆర్ రోహింగ్యా శరణార్థులకు మద్దతు ■ శరణార్థుల హక్కులు శ్రేయస్సును కాపాడేందుకు సంస్థ ఏర్పాటు ■ రోహింగ్యా శరణార్థులకు మానవతా సహాయం

డిసెంబర్ 27 వ తేదీ నాడు మయన్మార్‌కు చెందిన వందలాది మంది రోహింగ్యా శరణార్థులు ఇండోనేషియా లోని బండా అచే నగరంలో ఉన్న కన్వెన్షన్ సెంటర్‌పై పెద్ద సంఖ్యలో ఆ దేశ విద్యార్థులు దాడి చేశారు. వారిని బహిష్కరించాలని డిమాండ్ చేశారు. చాలా మంది రోహింగ్యాలు భవనం యొక్క పెద్ద బేస్మెంట్ స్థలంలోకి పరిగెత్తారు. రోహింగ్యా పురుషులు, మహిళలు మరియు పిల్లలు గుంపులు గుంపులుగా నేలపై కూర్చుని భయంతో ఏడుస్తున్నారు. పోలీసుల వలయాన్ని బద్దలు కొట్టి, బలవంతంగా 137 మంది శరణార్థులను రెండు ట్రక్కులపై ఎక్కించి, వారిని బండా ఆచేలోని మరొక ప్రదేశానికి తరలించారు. ఈ సంఘటన శరణార్థులను దిగ్భ్రాంతికి గురిచేసింది అని యు యన్ హెచ్ సి ఆర్ (ఐక్యరాజ్యసమితి హై కమిషనర్) తెలిపింది. శరణార్థుల కోసం ఐక్యరాజ్యసమితి హై కమిషనర్ అనేది ఐక్యరాజ్య సమితి యొక్క శరణార్థ ఏజెన్సీ. ఇది శరణార్థులను రక్షించడానికి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న శరణార్థుల సమస్యలను పరిష్కరించడానికి , శరణార్థుల హక్కులు మరియు శ్రేయస్సును కాపాడే సంస్థ.

యు.యన్.హెచ్.సి.ఆర్ ప్రకారం రోహింగ్యాలు ఒక ముస్లిం జాతి మైనారిటీ సమూహం. వీరు ప్రధానంగా బౌద్ధ మయన్మార్‌లో శతాబ్దాలుగా నివసిస్తున్నారు. అనేక తరాలుగా మయన్మార్‌లో నివసిస్తున్నప్పటికీ, రోహింగ్యాలను అధికారిక జాతిగా గుర్తించలేదు మరియు 1982 నుండి పౌరసత్వం నిరాకరించబడింది, తద్వారా వారు ప్రపంచంలోనే అతిపెద్ద దేశంలేని జనాభాగా ఉన్నారు. రోహింగ్యాలు మయన్మార్‌లో దశాబ్దాలుగా హింస, వివక్ష మరియు పీడనాన్ని ఎదుర్కుంటున్నారు. మయన్మార్‌లోని రఖైన్ స్టేట్‌లో భారీ హింసాకాండ చెలరేగడంతో 7,42,000 మందికి పైగా బంగ్లాదేశ్‌లో ఆశ్రయం పొందవలసి వచ్చింది. వారిలో సగం మంది పిల్లలు ఉన్నారు. తర్వాత వారి అతిపెద్ద వలస ఆగస్టు 2017లో ప్రారంభమైంది. 1990ల నుండి 1 మిలియన్ కంటే ఎక్కువ మంది రోహింగ్యా శరణార్థులు మయన్మార్‌లో హింస వలన అక్కడ నుండి పారిపోయారు. ఇప్పుడు, 960,000 కంటే ఎక్కువ మంది రోహింగ్యా శరణార్థులు బంగ్లాదేశ్‌లో నివసిస్తున్నారు. వీరిలో



ఎక్కువ మంది బంగ్లాదేశ్‌లోని కాక్స్ బజార్ ప్రాంతంలోని కుటుపలాంగ్ మరియు ప్రపంచంలోనే అతిపెద్ద మరియు అత్యంత జనసాంద్రత కలిగిన శరణార్థి శిబిరాల్లో తలదాచుకుంటున్నారు. బంగ్లాదేశ్‌లోని రోహింగ్యా శరణార్థులలో సగానికి పైగా (52 శాతం) పిల్లలు కాగా, 51 శాతం మంది మహిళలు మరియు బాలికలు ఉన్నారు. కాక్స్ బజార్ ప్రాంతంలోని మొత్తం జనాభాలో మూడింట ఒక వంతు మంది శరణార్థులే. 2021 నుండి, కాక్స్ బజార్‌లోని 33 శిబిరాల రద్దీని తగ్గించడానికి, దాదాపు 30,000 మంది శరణార్థులను బంగ్లాదేశ్ ప్రభుత్వం భాసన్ చార్ ద్వీపానికి తరలించింది. రోహింగ్యా శరణార్థులు థాయిలాండ్ (92,000) మరియు భారతదేశం (21,000) వంటి ఇతర పొరుగు దేశాలలో కూడా ఆశ్రయం పొందారు, తక్కువ సంఖ్యలో ఇండోనేషియా, నేపాల్ మరియు ప్రాంతంలోని ఇతర దేశాలలో స్థిరపడ్డారు. మయన్మార్ అంతటా సాయుధ ఘర్షణలు వలన ఫిబ్రవరి 2021 నుండి 1.5 మిలియన్లు అంతర్గతంగా స్థానభ్రంశం చెందారు. బంగ్లాదేశ్లో వర్షాకాలం ప్రతి సంవత్సరం జూన్ నుండి అక్టోబర్ వరకు ఉంటుంది. దీని వలన బంగ్లాదేశ్‌కు భారీ వర్షపాతం మరియు బలమైన గాలులను తెస్తుంది, వరదలు మరియు కొండచరియలు విరిగిపడే ప్రమాదాన్ని పెంచుతుంది. బంగ్లాదేశ్‌లోని లక్షలాది మంది రోహింగ్యాలు కొండచరియలు విరిగిపడే అవకాశం ఉన్న ప్రాంతాలలో నిర్మించిన వెదురు మరియు టార్ప్‌తో చేసిన నాసిరకం షెల్టర్లలో ఆశ్రయం పొందుతున్నారు. మే 2023లో, మోచా తుఫాను బంగ్లాదేశ్ మరియు మయన్మార్‌లను తాకింది, ఇది ఇటీవలి సంవత్సరాలలో ఈ ప్రాంతాన్ని తాకిన అత్యంత తీవ్రమైన తుఫాను, ఇది విస్తృతమైన విధ్వంసానికి కారణమైంది. బంగ్లాదేశ్ మయన్మార్ అంతటా ఇళ్లు, మౌలిక సదుపాయాలు మరియు మిలియన్ల మంది ప్రజలపై మోచా తుఫాను వినాశకరమైన ప్రభావాన్ని చూపింది. తుఫాను బంగ్లాదేశ్‌లో 9,30,000 మంది రోహింగ్యా శరణార్థులతో సహా 2.3 మిలియన్ల మందిని ప్రభావితం చేసింది. యు.యన్.హెచ్.సి.ఆర్ (శరణార్థుల కోసం ఐక్యరాజ్యసమితి హై కమిషనర్ మరియు దాని భాగస్వాములు అత్యవసర ఆశ్రయం) స్వచ్ఛమైన తాగునీరు, ఆహార సరఫరా, ఆరోగ్యం, పారిశుద్ధ్య సౌకర్యాలను కల్పిస్తుంది. రోహింగ్యా శరణార్థులకు చట్టపరమైన హోదా మరియు జీవనోపాధి అవకాశాలు లేని కారణాన వారు పూర్తిగా మానవతా సహాయంపై ఆధారపడతారు. యు.యన్.హెచ్.సి.ఆర్. యొక్క కార్యకలాపాలలో శరణార్థులను నమోదు చేయడం, రక్షణ మరియు న్యాయ సహాయం అందించడం, లింగ-ఆధారిత హింసను నిరోధించడం, తగిన ఆశ్రయం, ఆరోగ్య సంరక్షణ మరియు పారిశుధ్యం, విద్య మరియు నైపుణ్యాల అభివృద్ధికి మద్దతు ఇవ్వడం, అలాగే జీవనోపాధి అవకాశాలు మరియు అవసరమైన చోట ప్రాణాలను రక్షించే సహాయక వస్తువులను పంపిణీ చేయడం వంటివి ఉన్నాయి. ఇది వారి స్వచ్ఛంద స్వదేశానికి వెళ్లడంపై రాజకీయ చర్చలను కొనసాగిస్తోంది. వందల వేల మంది రోహింగ్యా శరణార్థులకు ప్రాణాలను కాపాడే మానవతా సహాయాన్ని అందిస్తోంది. గౌరవప్రదమైన రాబడి సాధ్యమయ్యే వరకు, బంగ్లాదేశ్ మరియు రోహింగ్యా శరణార్థులు సురక్షితంగా జీవించగలరని నిర్ధారించడానికి వారికి స్థిరమైన మరియు తగిన ఆర్థిక సహాయం అవసరం.

# ప్రతి చేదు జ్ఞాపకం మరచిపోలేని మజిలీగా మార్చుకోవాలి

- బుగ్గన మధుసూదనరెడ్డి
9000369660

మనమంతా త్వరలో 2024 నూతన సంవత్సరం లోకి అడుగిడబోతున్నాం, అంటే గత సంవత్సరం తాలూకు చేదు అనుభవాలు, నిరాశాజనకమైన ఫలితాలకు మనమంతా స్వస్తి చెప్పి కొంగొత్త ఆశలతో, ఆకాంక్షలతో, ఒక ఆశావాద దృక్పథం తో సరికొత్త లక్ష్యాలతో ఈ నూతన సంవత్సరం ( 2024) కి స్వాగతం పలుకబోతున్నాం అన్న మాట.

అయితే ఈ నూతన సంవత్సరం వేడుకల విషయంలో నేటి యువత అత్యంత అప్రమత్తంగా ఉండాలి. ఎందుకంటే అత్యుత్సహంతో, అంబరాన్ని అంటిన ఆనందంతో వివేకాన్ని మరచి అతిగా మద్యం సేవించి వేళకాని వేళల్లో పార్టీలు చేసుకుంటూ, అర్ధరాత్రి వేళ మోటార్ బైక్ లపై అత్యంత వేగంతో వెళుతూ ప్రమాదాల బారినపడి, అపశృతులు కొనితెచ్చుకుంటూ ఈ నూతన సంవత్సర వేడుకలను ఒక చేదు అనుభవం లా, ఒక మరచిపోలేని కాళరాత్రి లా మార్చుకోకూడదు.

ముఖ్యంగా నేటి యువత ఒక్క విషయం ఆలోచించు కోవాలి, మీ మీద గంపెడు ఆశలు పెట్టుకున్న మీ తల్లిదండ్రుల ఆశలను అడిఆశలు చేసేలా, వారికి గర్భశోకం మిగిల్చేలా ఎలాంటి పరిస్థితుల్లో మీరు వ్యవహరించకూడదు.

ఎందుకంటే దేవుడు ప్రసాదించిన ఈ మానవ జన్మను, ఒకే ఒక జీవితాన్ని ఉన్నంతలో ప్రశాంతంగా గడుపుతూ, బాధ్యతాయుతమైన రీతిలో వ్యవహరిస్తూ సుఖమయం చేసుకోవాలి గాని ఎలాంటి పరిస్థితుల్లో దుఖభరితం చేసుకోకూడదు. ముఖ్యంగా మన జీవితం అనేది ఒక స్వల్ప కాలం మాత్రమే,కళ్ళు మూసి తెరిచేలోగా కాలం గడిచిపోతుంటుంది, హరించుకొని పోతుంటుంది. అలాంటి ఎంతో అమూలమైన కాలాన్ని ఒడిసిపట్టుకొని అత్యంత జాగ్రత్తగా మన జీవిత నౌకను ముందుకు నడిపించే గురుతర బాధ్యత నేటి యువత పై ఎంతైనా వుంది.

అలాకాకుండా విచ్చలవిడిగా వ్యవహరిస్తూ చెడు స్నేహలను పెంచి పోషిస్తూ అనవసరంగా చెడు వ్యసనాల బారినపడి తమ విలువైన జీవితాలను చేజేతులారా పాడుచేసుకుంటే మాత్రం సాక్షాత్తు ఆ భగవంతుడు కూడా మిమ్మల్ని కాపాడలేడు.

అదే విధంగా గతంలో అనేక సందర్భాలలో ఈ నూతన సంవత్సరాల వేడుకల సమయాన యువత హద్దుమీరి వ్యవహరించి అతివేగంతో మోటారు బైక్‌లలో, కార్లలో ప్రయాణిస్తూ మృత్యువాత పడిన సందర్భాలు కూడా కోకొల్లలుగా వున్నాయి.

వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని (' speed thrills but kills ) వేగం పులకరిస్తుంది కానీ చంపుతుంది ) అనే నీతి సూత్రాన్ని నేటి యువత వంటబట్టించుకోని మరీ తమ అమూల్యమైన ప్రాణాలను కాపాడుకోవాలి. అంతేగాని క్షణికావేశంతో, అత్యుత్సహంతో, అత్యంత నిర్లక్ష్యంతో వ్యవహరిస్తే మాత్రం అందుకు నేటి యువత భారీ మూల్యం చెల్లించక తప్పదు కాక తప్పదు.

ఏదిఏమైన రాబోయే నూతన సంవత్సరం ( 2024) మనందరి జీవితాల్లో కమ్ముకున్న కారు చీకట్లను తొలగించి నూతన వెలుగులు, జిలుగులు ప్రసరించేలా మన జీవితాలు సరికొత్త ఆశలు, ఆకాంక్షలతో, ఒక ఆశావాద దృక్పథం తో ముందుకు సాగేలా ఆ సర్వేశ్వరుడు మనందరిపై అనంత కరుణ, కృప, కటాక్షాలు కురిపించాలని మనసా, వాచ, కర్మణ ఈ ప్రత్యేక సందర్భంగా హృదయపూర్వకంగా కోరుకుందాం.

ఏమైనా ' భవిష్యత్ మీదే ఎప్పుడు నా నిఘా ఉంటుంది ఇవాళ కంటే రేపే ఎంతో బాగుంటుందనుకుంటాను నేను ' అనే అభ్యుదయ రచయిత శ్రీ శ్రీ మాట రేపటి వైపు చూసినప్పుడల్లా మనకు వినిపిస్తూ ఉంటుంది, కొత్త నూతనోత్తేజాన్ని ఇస్తూనే ఉంటుంది అనే మాట జగమెరిగిన సత్యం. జయ జయహో రాబోయే నూతన సంవత్సరం ( 2024 ) కు!




# కస్టమర్‌కు సర్ప్రైజ్ గిఫ్ట్ ఇచ్చిన స్విగ్గీ

కొత్త ఏడాది ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటికే అనేక సంస్థలు పెద్ద ఎత్తున డిస్కౌంట్లు, ప్రత్యేక ఆఫర్లు ప్రకటించాయి. తాజాగా నిత్యావసర సరుకులు అందించే సంస్థ స్విగ్గీ ఇన్స్టామార్ట్ కూడా తన కస్టమర్లకు సర్ప్రైజ్ బహుమతులు అందించాలని నిర్ణయించింది. అందులో భాగంగానే ఓ కస్టమర్కు ఊహించని గిఫ్ట్ ఇచ్చింది. దానికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్గా మారింది.స్విగ్గీ ఇన్స్టామార్ట్ తన కస్టమర్లతో ఎక్స్ ద్వారా ముచ్చటించింది. ఈ ఏడాదిలో మీ బకెట్ లిస్ట్లో పూర్తి కాని అంశాన్ని మాతో పంచుకోండి. దాన్ని నెరవేర్చటానికి ప్రయత్నిస్తాం అంటూ సంస్థ ఎక్స్ లో పోస్ట్ చేసింది. దీంతో పెద్ద ఎత్తున యూజర్లు తమదైన శైలిలో ఫన్నీగా స్పందించారు. అందులో హిమాన్షు బన్సల్ అనే వ్యక్తి నేను నిజంగా ఈ ఏడాది హాట్గా ఉండాలనుకుంటున్నాను అని కామెంట్ చేశాడు. ఈ ఫన్నీ కామెంట్ని ఎంపిక చేసిన సంస్థ ఆ కస్టమర్కు నచ్చినట్లుగానే బహుమతి అందించాలని ప్లాన్ చేసింది. దీని కోసం ఒక మ్యూజిక్ బ్యాండ్, పూల దండలను సిద్ధం చేసి డెలివరీ బాయ్తో ఇంటికి పంపింది. హిమాన్షు డోర్ తెరవగానే ఇంటిబైట మ్యూజిక్ బ్యాండ్ సందడి కనిపించటంతో అతనికి ఏం అర్థం కాలేదు. తర్వాత డెలివరీ బాయ్ వచ్చి పూల హారం వేసి రూమ్ హీటర్‌ను చేతిలో పెట్టాడు. దాన్ని చూసిన కస్టమర్ ఆశ్చర్యపోయి నవ్వుతూ తన బహుమతిని స్వీకరించాడు. దానికి సంబంధించిన వీడియోను ఇన్స్టామార్ట్ తన ఎక్స్ ఖాతాలో పంచుకుంది. అంతే ఈ వీడియో కాస్తా వైరల్గా మారింది. ఇప్పటివరకు ఈ వీడియోను 41వేల మంది వీక్షించారు.

## 8 కోట్లు దాటిన ఐటీ రిటర్నులు

### పన్ను రిటర్నుల్లో ఐటీ శాఖ కొత్త మైలురాయి




గత ఆర్థిక సంవత్సరానికి సంబంధించి 2023-24 మదింపు సంవత్సరంలో రికార్డు స్థాయిలో ఆదాయపు పన్ను () రిటర్నులు దాఖలైనట్లు ఐటీ శాఖ వెల్లడించింది. శుక్రవారం నాటికి 8 కోట్ల మందికి పైగా రిటర్నులు దాఖలు చేశారని ఆదాయపు పన్ను విభాగం పేర్కొంది. 2022-23 మదింపు సంవత్సరంలో మొత్తం 7,51,60,817 రిటర్నులు దాఖలయ్యాయని అధికారిక ఎక్స్ ద్వారా ప్రకటించింది. దీంతో ఐటీశాఖ సరికొత్త మైలురాయిని చేరుకుందని వెల్లడించింది. గత ఆర్థిక సంవత్సరానికి గానూ ఐటీఆర్ ఫైల్ చేయని వారు బిలేటెడ్ ఐటీఆర్ ఫైల్ చేసే అవకాశం ఉంటుంది. దీనికి ఆఖరు తేదీ 2023, డిసెంబర్ 31. ఇప్పటికే ఐటీఆర్ ఫైల్ చేసిన వారు అందులో ఏవైనా తప్పులుంటే ఈ తేదీలోవు తిరిగి రివైజ్డ్ రిటర్న్ ఫైల్ చేసి సరిదిద్దుకోవచ్చు. తప్పులు సరిదిద్దుకోకపోతే భవిష్యత్లో నోటీసులు అందుకునే అవకాశం ఉంటుంది. రివైజ్డ్ రిటర్నులు దాఖలు చేసేందుకు ఎలాంటి ఆలస్య రుసుమూ చెల్లించాల్సిన అవసరం లేదు.

## ఎయిర్ ఏషియా సీఈవో రాజీనామా



ప్రముఖ బడ్జెట్ ఎయిర్లైన్ ఆపరేటర్ ఎయిర్ ఏషియా బెర్హాడ్ మలేషియా యూనిట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రియాద్ అస్మత్ రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఆదివారం నుంచి అమల్లోకి రానున్న ఈ నిర్ణయం ఎయిర్లైన్లో నాయకత్వంలో చెప్పుకోదగ్గ మార్పును సూచిస్తోంది. రియాద్ అస్మత్ 2018 జనవరిలో ఎయిర్ ఏషియా సీఈవోగా బాధ్యతలు స్వీకరించారు. కంపెనీ బోర్డులో సలహాదారుగా మారాలనే యోచనతో ఆయన సీఈవోగా వైదొలగడానికి సిద్ధమయ్యారు. అస్మత్ నిష్క్రమణ ప్రకటనలో గల కారణాలకు సంబంధించి నిర్దిష్ట వివరాలు లేవు. అయితే ఎయిర్ ఏషియా ఏవియేషన్ గ్రూప్ పునర్నిర్మాణ కార్యక్రమాలు, సిబ్బంది మార్పులపై రాబోయే అప్డేట్లను ఇది తెలియజేస్తోంది.బడ్జెట్ ఎయిర్లైన్ సెక్టార్లో ప్రముఖ సంస్థ అయిన ఎయిర్ ఏషియా ఏవియేషన్ పరిశ్రమలో ఎదురయ్యే సవాళ్లను, రానున్న మహమ్మారి నేపథ్యంలో తలెత్తే ఒడిదుడుకులను అధిగమించడానికి ఈ సంస్థాగత మార్పులు చేస్తున్నట్లుగా తెలుస్తోంది. రియాద్ అస్మత్ తన నైపుణ్యం, అనుభవాన్ని కంపెనీ కోసం మరింతగా వినియోగించేందుకు సలహాదారుగా మారుతున్నట్లు వ్యాపార వర్గాలు భావిస్తున్నాయి.

## జనవరి 1 నుంచి నుమాయిష్



జనవరి 1 నుంచి నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ ప్రారంభమవుతుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్బాబు తెలిపారు. 15 రోజుల పాటు జరిగే నుమాయిష్ను ముఖ్యమంత్రి రేవంత్రి చేతులమీదుగా ప్రారంభిస్తారని ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్బాబు మీడియాతో మాట్లాడారు.పారిశ్రామిక ప్రదర్శనకు ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. 15 రోజుల్లో లక్షలాది మంది ప్రజలు ప్రదర్శనను సందర్శిస్తారన్నారు. పారిశ్రామిక విప్లవం తర్వాత ఇదొక పెద్ద వేదికగా మారిందన్నారు. ఈసారి 2,400 పైచిలుకు ఎగ్జిబిటర్లు రాష్ట్రానికి రానున్నట్లు వెల్లడించారు.తొలిసారిగా శాకాహారం రెస్టారెంట్ కూడా ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ప్రదర్శనకు వచ్చే సందర్శకులు విధిగా మాస్కులు ధరించాలని శ్రీధర్ బాబు సూచించారు. ఎగ్జిబిషన్ గ్రౌండ్లో కరోనా వైద్య పరీక్షలు కూడా చేయాలని సూచించారు. రాష్ట్రంల నుమాయిష్ను విజయవంతం చేయాలని ఆయన అని విజ్ఞప్తి చేశారు.

## భారీగా తగ్గనున్న పెట్రోల్, డీజిల్ ధరలు



దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలను సవరించి చాలా కాలమైంది. దాదావు రెండేళ్లు గడిచిపోయాయి. అప్పటి నుంచి ఇప్పటి వరకూ ధరలు స్థిరంగానే కొనసాగుతున్నాయి. ఐదు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యాక పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయని భావించారు కానీ.. ఇంతవరకూ అలాంటి సమాచారం ఏదీ లేదు. 2024లో లోక్ సభ ఎన్నికలు ఉండటంతో.. త్వరలోనే పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గుతాయన్న ఊహాగానాలు మొదలయ్యాయి. లీటర్ పెట్రోల్ పై ఏకంగా రూ.10 మేర తగ్గించే ఆలోచనలో కేంద్ర ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. దీంతో త్వరలోనే వాహనదారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెబుతుందన్న వార్తలు వైరల్ అవుతున్నాయి.

2024 ఏప్రిల్, మే నెలల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించి ప్రజలకు ఉపశమనం ఇవ్వాలని కేంద్రం భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయంపై ఇప్పటికే అన్ని చర్చలు ముగిసినట్లు కేంద్ర ఆర్థికశాఖ సంతకం ఒక్కటే మిగిలి ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. సంతకాలు పెట్టి.. ఆదేశాలు అమల్లోకి వచ్చిన తర్వాత.. లీటర్ పెట్రోల్ పై రూ.10, లీటర్ డీజిల్ పై రూ.10 తగ్గుతుందని తెలిపాయి.

మూడు త్రైమాసికాలుగా చమురు సంస్థలు లాభాల్లో ఉండటంతో.. పెట్రోల్, డీజిల్ ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. ఐఓసీ, హెచ్ పీసీఎల్, బీపీఎస్ లాభాలు.. గత త్రైమాసికంలో సుమారు రూ.28 వేల కోట్లు దాటేశాయి. నిత్యవసర వస్తువుల ధరలు, కూరగాయల రేట్లు పెరిగిన ఈ సమయంలో పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తే.. సామాన్యుడికి నిజంగా కాస్త ఊరట లభిస్తుంది. మరి దీనిపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో చూడాలి.

## 2023లో దూసుకుపోయిన రియల్ ఎస్టేట్




2023 సంవత్సరం భారతదేశ నివాస రియల్ ఎస్టేట్ రంగానికి కీలకమైన మలుపుగా నిరూపించబడింది, 2022లో సంభవించిన అద్భుతమైన పునరాగమనం ద్వారా ఉత్పన్నమైన ఊపందుకుంది. మధ్యతరగతి యొక్క పెరిగిన సంపాదన సామర్థ్యాన్ని మరియు అభివృద్ధి చెందుతున్న ఆకాంక్షలను ప్రతిబింబించడంతో పాటు, ఈ రంగం విస్తరణ రుణపడి ఉంటుంది. ప్రభుత్వ విధానాలు మరియు నిబంధనలు చాలా కీలక పాత్ర పోషించాయి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల పెరుగుదల భారతదేశ వృద్ధి కథనంపై ప్రపంచ విశ్వాసాన్ని మరింత నొక్కి చెబుతుంది. ఆసక్తికరంగా, 2023లో టైర్ 2 మార్కెట్లు గణనీయమైన ఊపందుకున్నందున, భారతదేశ నివాస రియల్ ఎస్టేట్ వృద్ధి కథనం మెట్రోలను దాటి విస్తరించింది. 2023 నుండి 2028 వరకు 9.2% బలమైన సమ్మేళనం వార్షిక వృద్ధి రేటుకు ప్రాపర్టీ మార్కెట్ సిద్ధంగా ఉందని సూచిస్తూ, పరిశ్రమ నివేదికలు ఆశాజనకమైన చిత్రాన్ని చిత్రించాయి. 2030 నాటికి యుఎస్డి 1 ట్రిలియన్కు వృద్ధి చెందుతుందని అంచనా వేయబడిన రంగం ఊహించిన ప్రభావాన్ని ప్రతిబింబిస్తుంది. అదనంగా, ఈ రంగం 2025 నాటికి దేశం యొక్క మొత్తం జిడిపికి 13% తోడ్పడుతుందని అంచనా వేయబడింది. మొదటి ఏడు నగరాలు ఇప్పటివరకు విక్రయించిన యూనిట్ల సంఖ్యలో 36 శాతం పెరుగుదలను మరియు మొత్తం విక్రయ విలువలో 48% పెరుగుదలను చూసాయని డేటా సూచిస్తుంది. మునుపటి సంవత్సరానికి. 2023 మూడవ త్రైమాసికంలో టాప్ మెట్రో మార్కెట్లలో 120000 రెసిడెన్షియల్ యూనిట్లు అమ్ముడవడంతో ఆరు సంవత్సరాలలో అత్యధిక హౌసింగ్ డిమాండ్ను చూసింది. రియల్ ఎస్టేట్ మార్కెట్ యొక్క బలమైన సామర్థ్యాన్ని మరింత హైలైట్ చేస్తూ, సంస్థాగత పెట్టుబడులు 2023 మొదటి మూడు త్రైమాసికాలలో 27% పెరిగి 4.6 బిలియన్లకు చేరుకున్నాయి. టైర్-2 మరియు చిన్న పట్టణాల్లోని గృహాలకు డిమాండ్ పెరుగుదల ఫలితంగా ఆర్థిక వృద్ధి మరియు మౌలిక సదుపాయాలు పెరుగుతాయి. పోస్ట్-పాండమిక్ ల్యాండ్స్కేప్లో మరియు 2023లో పెరుగుతున్న రెపో రేటు ఉన్నప్పటికీ, హౌసింగ్ ప్రాధాన్యతలు మరింత విశాలమైన ప్రాపర్టీల వైపు మొగ్గు చూపాయి. హైదరాబాద్లో డిమాండ్ గణనీయంగా పెరుగుతోంది, ముఖ్యంగా 2.5 నుండి 3-బెడ్రూమ్ యూనిట్లు లేదా అంతకంటే ఎక్కువ బడ్జెట్లో పైగా రూ. 1 కోటి. రెపో రేటు పెంపులో ప్రస్తుత విరామం ఈ ట్రెండ్ను మరింత పెంచింది. ముఖ్యంగా, హైదరాబాద్, బెంగళూరు చెన్నై వంటి అభివృద్ధి చెందుతున్న పెట్టుబడి గమ్యస్థానాలు వృద్ధి చెందాయి

## 2023లో భారత్ పే ఆదాయం 182% వృద్ధి




ఫిన్టెక్లో భారతదేశవు అగ్రగామి సంస్థ అయిన భారత్ పే, ఈ రోజు 2023 ఆర్థిక సంవత్సరానికి తన ఆర్థిక పనితీరును ప్రకటించింది, ఇది కీలక వ్యాపార విభాగాలలో గణనీయమైన వృద్ధిని మరియు వ్యూహాత్మక పురోగతిని ప్రదర్శించింది. ఈ ఫిన్టెక్ సంస్థ 2023 ఆర్థిక సంవత్సరంలో తన కార్యకలాపాల ద్వారా 182% ఆదాయ వృద్ధిని నమోదు చేసింది. ఇది 2022 ఆర్థిక సంవత్సరం లో రూ. 321 కోట్ల నుండి ఆర్థిక సంవత్సరం 2023లో రూ. 904 కోట్లకు పెరిగింది. పన్నుకు ముందు నష్టాన్ని తగ్గించడంలో గణనీయమైన పురోగతి ప్రదర్శించింది. రూ. 5,594 కోట్ల నుండి రూ. 886 కోట్లు కు ఇది చేరింది. అదనంగా, ఎబిట్డా నష్టం కూడా సుమారు రూ. 158 కోట్లు తగ్గింది, ఆర్థిక స్థిరత్వం వైపు దృష్టి సారించిన ప్రయత్నాలను ప్రదర్శిస్తుంది.

ఈ ఫలితాలపై భారత్ పే , సిఎఫ్ఓ మరియు తాత్కాలిక సీఈఓ అయిన నలిన్ నేగి మాట్లాడుతూ భారత్పేలో మరో సంవత్సరం అసాధారణమైన పనితీరును ప్రకటించినందుకు మేము సంతోషిస్తున్నాము. మా వ్యాపార వర్టికల్స్లో గణనీయమైన వృద్ధి, మెరుగైన ఆర్థిక కొలమానాలతో పాటు, మా వ్యాపారులు మరియు వాటాదారుల కోసం విలువను సృష్టించడంలో మా నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ ఫలితాలు మా బృందం యొక్క కృషి మరియు అంకితభావానికి, అలాగే మా విలువైన కస్టమర్ల విశ్వాసం మరియు మద్దతుకు నిదర్శనం... అని అన్నారు

నలిన్ మరింతగా జోడిస్తూ , మరింత ముందుకు వెళ్తోన్న వేళ , మా వ్యూహాత్మక దృష్టి స్థిరమైన లాభదాయకత, రుణాలను విస్తరించటం , మరియు సౌండ్బాక్స్ వ్యాపారాలు మరియు కొత్త వ్యాపారి-కేంద్రీకృత ఉత్పత్తులను ప్రారంభించడం పై ఉంటుంది. స్థిరమైన వ్యాపారాన్ని నిర్మించడం, ఆర్థిక చేరికలను ప్రోత్సహించడం, మా భాగస్వామ్యాలను పెంపొందించడం తో పాటుగా దేశంలోనే ప్రముఖ వ్యాపార-మొదటి ఫిన్టెక్ కంపెనీగా భారత్ పే ని స్థాపించడానికి మేము కట్టుబడి ఉన్నాము... అని అన్నారు.

## యువ సంగీతకారులకు సిటీ ఎన్సిపిఏ స్కాలర్‌షిప్




ముంబై : నేషనల్ సెంటర్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ , ముంబై సిటీ ఇండియా తమ సిటీ నేషనల్ సెంటర్ ఫర్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ స్కాలర్షిప్ ఫర్ యంగ్ మ్యూజిషియన్స్ని తిరిగి ఇస్తున్నట్లు ప్రకటించింది. హిందుస్తానీ సంగీత రంగంలో అడ్వాన్స్ శిక్షణ పొందుతున్న విద్యార్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఈ స్కాలర్షిప్ ప్రాథమికంగా యువకులు మరియు ఔత్సాహిక సంగీత అభ్యాసకులను (వయస్సు: 18-35), (గాత్రం - ద్రుపద్ ఖయాల్, వాయిద్య సంగీతం - మెలోడీ) ప్రోత్సహించడానికి ఉద్దేశించబడింది. షార్ట్లిస్ట్ చేసిన తొమ్మిది మంది అభ్యర్థులకు హిందుస్థానీ సంగీతంలో పూర్తి-సమయం అడ్వాన్స్ శిక్షణను పొందేందుకు వీలుగా స్కాలర్షిప్లు అందించబడతాయి.

స్కాలర్షిప్ వివరాలు: దరఖాస్తు - హిందూస్థానీ సంగీత రంగంలో అధునాతన శిక్షణ (గాత్రం ఖయాల్ / ద్రుపద్, మరియు మెలోడీ వాయిద్యాలు వేణువు, హార్మోనియం, వయోలిన్, సితార్, సరోద్ మొదలైనవి) స్కాలర్షిప్ విలువ - రెండు సంవత్సరాల పాటు నెలకు రూ. 10,000/- (ఏప్రిల్ 2024 నుండి మార్చి 2026 వరకు) దరఖాస్తు చేయడానికి చివరి తేదీ - జనవరి 10, 2024 వీడియో రికార్డింగ్ ఆధారంగా షార్ట్-లిస్ట్ చేసిన అభ్యర్థుల కోసం ఆడిషన్ ఫిబ్రవరి 2024లో నిర్వహించబడుతుంది సంప్రదించ వలసిన ఫోన్ నెంబర్ : 8928001896 (సోమ నుండి శుక్రవారం మధ్య మాత్రమే. ఉదయం 10.00 నుండి సాయంత్రం 5.00 వరకు) ఖయాల్ మెలోడీ వాయిద్యాల కోసం వయోపరిమితి - 18 నుండి 30 సంవత్సరాలు (1 మార్చి 2024 నాటికి) ధృపద్ కోసం వయస్సు పరిమితి - 18 నుండి 35 సంవత్సరాలు (1 మార్చి 2024 నాటికి)

పేర్కొనవలసిన వివరాలు: మీ బయో-డేటాలో మీరు దరఖాస్తు చేస్తున్న విభాగం (ఖయాల్ / ధృపద్ / మెలోడీ వాయిద్యం పేరు) ను పేర్కొనాలి అప్లికేషన్ లో తప్పనిసరిగా అభ్యర్థి పేరు, పుట్టిన తేదీ, చిరునామా, సంప్రదించ వలసిన నెంబర్ /ప్రత్యామ్నాయ సంప్రదింపు నంబర్, ఇమెయిల్ ఐడీ, వృత్తిపరమైన అర్హత, ఉపాధ్యాయులు/గురువులతో సహా సంగీత శిక్షణ వివరాలు, మొత్తం శిక్షణ సంవత్సరాల సంఖ్య, విజయాల వివరాలతో సహా అన్ని వివరాలను కలిగి ఉండాలి/ బహుమతులు/స్కాలర్షిప్లు మరియు ప్రదర్శనలు మరియు ఇతర ముఖ్యమైన వివరాలు. దయచేసి ధృవపత్రాల స్కాన్ చేసిన కాపీలను / సంగీత ప్రదర్శనల యొక్క ఆడియో లేదా వీడియో క్లిప్ల ను పంపవద్దు. లిస్టింగ్ ఫార్మాట్లో అన్ని వివరాలను కలిగి ఉన్న బయో-డేటా సరిపోతుంది. షార్ట్లిస్ట్ చేయబడిన అభ్యర్థులకు సమాచారం ఇ-మెయిల్ లేదా టెలిఫోన్ ద్వారా తెలియజేయబడుతుంది.

## జనవరి 1న అన్ని బ్యాంక్‌లకు సెలవు




జనవరి 1వ తేదీన దేశంలోని అన్ని బ్యాంకులకు సెలవు. కాబట్టి, ఆదివారంతోపాటు సోమవారం కూడా బ్యాంకులు మూసివేసి కనిపిస్తాయి. 2024 జనవరిలో, ఆదివారాలు. రెండో, నాలుగో శనివారాలు, పండుగలు, పబ్బాలు కలుపుకుని మొత్తం 16 రోజుల పాటు బ్యాంకులు పని చేయవు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా, జనవరి 26 శుక్రవారం రోజున దేశవ్యాప్తంగా బ్యాంకులు మూతబడతాయి. ఇది గెజిటెడ్ సెలవు రోజు. దీని తర్వాత, జనవరి 27న నాలుగో శనివారం, 28న ఆదివారం ఉన్నాయి. కాబట్టి జనవరి నెలాఖరులో బ్యాంక్లకు వరుసగా 3 రోజులు సెలవులు (లాంగ్ వీకెండ్) వస్తాయి.గెజిటెడ్ హాలిడేస్ మినహా మిగిలిన సెలవులు దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఒకేలా ఉండవు, రాష్ట్రాన్ని బట్టి మారతాయి. వచ్చే నెలలో బ్యాంక్లు మొత్తం 16 రోజులు పని చేయవు కాబట్టి, చివరి నిమిషంలో మీరు ఎలాంటి ఇబ్బంది పడకూడదనుకుంటే, బ్యాంక్ హాలిడేస్ ప్రకారం ముందుస్తుగానే మీ పనిని ప్లాన్ చేసుకోవడం ముఖ్యం.

2024 జనవరిలో బ్యాంక్ హాలిడేస్ లిస్ట్:

జనవరి 1, 2024 - సోమవారం - నూతన సంవత్సరం ప్రారంభం - దేశవ్యాప్తంగా బ్యాంక్లకు సెలవు

జనవరి 2, 2024 - మంగళవారం - న్యూ ఇయర్ సెలబ్రేషన్ - ఐజ్వాల్లో సెలవు

జనవరి 7, 2024 - ఆదివారం - దేశవ్యాప్తంగా వారాంతపు సెలవు

జనవరి 11, 2024 - గురువారం - మిషనరీ డే - ఐజ్వాల్లో సెలవు

జనవరి 13, 2024 - రెండో శనివారం - దేశవ్యాప్తంగా వారాంతపు సెలవు

జనవరి 14, 2024 - ఆదివారం - దేశవ్యాప్తంగా వారాంతపు సెలవు

జనవరి 15, 2024 - సోమవారం - ఉత్తరాయణ పుణ్యకాలం/మకర సంక్రాంతి పండుగ/మాఘే సంక్రాంతి/పొంగల్/మాఘ బిహు - తెలుగు రాష్ట్రాలతో పాటు బెంగళూరు, భువనేశ్వర్, చెన్నై, గాంగ్టక్, గువాహటిలో సెలవు

జనవరి 16, 2024 - మంగళవారం - తిరువళ్లువర్ డే - చెన్నైలో సెలవు

జనవరి 17, 2024 - బుధవారం - ఉజ్జవర్ తిరునాళ్/శ్రీ గురు గోవింద్ సింగ్ జీ జయంతి - చండీగఢ్, చెన్నైలో సెలవు

జనవరి 21, 2024 - ఆదివారం - దేశవ్యాప్తంగా వారాంతపు సెలవు

జనవరి 22, 2024 - సోమవారం - ఇమోయిను ఇరట్పు - ఇంఫాల్లో సెలవు

జనవరి 23, 2024 - మంగళవారం - గాన్-నగై - ఇంఫాల్లో సెలవు

జనవరి 25, 2024 - గురువారం - థాయ్ పూసం/మొహమ్మద్ హజారత్ అలీ జయంతి - చెన్నై, కాన్పూర్, లఖ్నవూలో సెలవు

జనవరి 26, 2024 - శుక్రవారం - గణతంత్ర దినోత్సవం - అగర్తల, డెహ్రాడూన్, కోల్కతా మినహా భారతదేశం అంతటా సెలవు

జనవరి 27, 2024 - నాలుగో శనివారం - దేశవ్యాప్తంగా వారాంతపు సెలవు

జనవరి 28, 2024 - ఆదివారం - దేశవ్యాప్తంగా వారాంతపు సెలవు

## మలేషియాలో మెక్‌డొనాల్డ్‌పై బహిష్కరణ ప్రచారం



ఇజ్రాయెల్ హమాస్ మధ్య కొనసాగుతున్న యుద్ధం మధ్య, ఫుడ్ ఫ్రాంచైజ్ కంపెనీ మెక్డొనాల్డ్ వార్తల్లో నిలిచింది. వాస్తవానికి, హమాస్తో ఘర్షణ సమయంలో మెక్డొనాల్డ్స్ ఇజ్రాయెల్ సైనికులకు ఉచిత ఆహారాన్ని అందించిందని చెప్పడంతో వివాదం మొదలైంది.

దీని తరువాత, అమెరికన్ ఫుడ్ కంపెనీ మెక్డొనాల్డ్స్పై చాలా చోట్ల నిరసనలు వెల్లువె త్తుతున్నాయి. అటువంటి పరిస్థితిలో, తాజాగా మలేషియాలో మెక్డొనాల్డ్స్ను బహిష్కరించాలంటూ ఉద్యమం ఊపందుకుంది. దీంతో తమకు న్యాయం చేయాలంటూ కోర్టును ఆశ్రయించింది మెక్డొనాల్డ్స్. ఇలాంటి తప్పుడు ఆందోళనల వల్ల తమ వ్యాపారం నష్టపోయిందని మెక్డొనాల్డ్స్ మలేషియా వ్యాజ్యం దాఖలు చేసింది.

అటువంటి పరిస్థితిలో, కంపెనీ 6 మిలియన్ రింగ్గిట్ అంటే 1.31 మిలియన్ డాలర్లు)పరిహారం చెల్లించాలని డిమాండ్ చేసింది. మలేషియా మెజారిటీ ముస్లిం దేశం పాలస్తీనియన్లకు గట్టి మద్దతుదారుగా ఉండటం గమనార్హం.

## న్యూఇయర్ సెలబ్రేషన్స్ కోసం లక్షల్లో ఖర్చు

### రాజస్థాన్‌లో హెూటల్ గది అద్దె చూస్తే కళ్లు జిగేల



మరో 24 గంటల్లో కొత్త వసంతం ప్రారంభం కాబోతున్నది. ప్రతి ఒక్కరి జీవిత కాలంలో ఏయేటికాయేడు స్పెషల్ ఈవెంట్గా ఉంటుంది. ప్రతి ఒక్కరూ నూతన వసంత వేడుకలను అద్భుతంగా జరుపుకోవాలని భావిస్తారు. కొందరు ఇండ్లలోనే కుటుంబ సమేతంగా వేడుక జరుపుకుంటే మరికొందరు పర్యాటక ప్రదేశాల్లో నిర్వహించుకుంటారు. సంపన్నులు, సెలబ్రిటీలు దేశంలోని రిసార్టు, ఫామ్ హౌజ్లో సరదాగా గడుపుతారు. హోటళ్లు, రిసార్టు, పామ్హౌజు కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తుంటాయి.సొంత రిసార్టు, ఫామ్ హౌజు లేని వారు న్యూఇయర్ సెలబ్రేషన్స్ కోసం హోటళ్లు, రిసార్ట్ గదులు అద్దెకు తీసుకుంటారు. అందుకోసం ఒక్క రాత్రి గడిపేందుకు హోటల్ లేదా రిసార్ట్ గది అద్దె రూ.లక్షల్లో చెల్లించేందుకు కూడా వెనుకాడరు. డిసెంబర్ 31న దేశంలోని ప్రముఖ నగరాల పరిధిలోని బ్రాండెడ్ హోటళ్లలో కొన్ని రూమ్ల అద్దెలు ఆల్ టైం గరిష్ట స్థాయికి పెరిగాయి. ఢిల్లీ, జైపూర్, ఉదయ్పూర్ నగరాల్లోని లీలా ప్యాలెస్ హోటల్స్ రిసార్టు అద్దెలు రికార్డు గరిష్ట స్థాయికి పెరిగాయని ఓ కంపెనీ అధికార ప్రతినిధి చెప్పారు. ఉదయ్పూర్లోని లీలా ప్యాలెస్ హోటళ్లలో ఈ నెల 31న గదులు ఖాళీ లేవని, క్రిస్మస్ సందర్భంగా ఒక రాత్రి బస చేయడానికి రూ.1,06,200 చెల్లించాల్సి ఉంటుందని బుకింగ్ డాట్ కాం ఇంతకుముందు వెల్లడించింది.రాజస్థాన్ లోని సిక్స్ సెన్స్ పోర్ట్ బార్వారాలో డిసెంబర్ 31 రాత్రి గది అద్దె రూ.1.20 లక్షలు పలుకుతుందని సంస్థ కమర్షియల్ డైరెక్టర్ రజత్ గెరా తెలిపారు. మా హోటల్లోని మహారాజా షూట్ బుకింగ్ కోసం పలువురు ఎంక్వైరీ చేశారు. ఒక రాత్రి బస చేయడానికి అద్దె రూ.7 లక్షలు పలుకుతుంది. దేశీయ పర్యాటకులు ఆలస్యంగా హోటల్ రూమ్స్ బుక్ చేసుకోవడం, విదేశీ పర్యాటకులు పోటెత్తడంతో వాటి అద్దెలు గణనీయంగా పెరుగుతాయి. ముందస్తుగా హోటల్ రూమ్స్, రిసార్టు బుక్ చేసుకోని వారు అధిక మొత్తం అద్దె చెల్లించేందుకు సిద్ధం అవుతున్నారన్నారు.సిక్స్ సెన్స్ ఫోర్ట్ బార్వారాలో ఒక రూమ్ రెంట్ రూ.1.2 లక్షలు పలికితే, మహారాజా షూట్ బుక్ చేసుకున్న వారు రూ.7 లక్షలు పే చేయాల్సి ఉంటుంది. ఉదయ్ పూర్ లోని జనా లేక్ రిసార్టో రెండు రాతలు బస చేయాలంటే రూ.55 వేలు, జైపూర్ లోని ఫెయిర్ మాంట్ హోటల్ గదికి రూ.65 వేలు, జైపూర్ లీలా ప్యాలెస్ హోటల్ రూమ్ అద్దె రూ.31,683 చెల్లించాల్సి ఉంటుంది. గోవా రాజధాని పనాజీలోని హిల్టన్ డబుల్ ట్రీ, హిల్టన్ గోవా రిసార్ట్ కండోలిం, గోవా ఆర్పొరా బాగా హిల్ట్ డబుల్ ట్రీ హోటల్ గదుల అద్దెలు చారిత్రక గరిష్టస్థాయికి దూసుకెళ్లాయని గోవా హిల్టన్ హోటల్స్ క్లస్టర్ కమర్షియల్ డైరెక్టర్ ఆకాశ్ కాలియా తెలిపారు. ఇంటర్నేషనల్ బోర్డర్ల వున: ప్రారంభం, కొత్త రూట్లలో అంతర్జాతీయ విమాన సర్వీసుల పున: ప్రారంభం వంటి అంశాలతో న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ కోసం వచ్చే వారి తాకిడితో హోటళ్ల గదుల అద్దెలు పెరిగిపోతున్నాయని కాలియా చెప్పారు. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది న్యూ ఇయర్ సెలబ్రేషన్ చార్జీలు సగటున 40 శాతం పెరిగాయని హిల్టన్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మనీష్ తొలానీ తెలిపారు.

### జనవరి 1 నుంచి ఈ కంపెనీల కార్ల ధరలు

## మరింత ప్రియం



2023 సంవత్సరం ముగియడానికి కొన్ని గంటలు మాత్రమే మిగిలి ఉన్నాయి. కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. కొత్త ఏడాది ప్రారంభంతో దేశంలో అనేక మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. ఇవి సామాన్యుల జేబులపై ప్రత్యక్ష ప్రభావం చూపనున్నాయి. జనవరి 1 నుంచి దేశంలోని పలు పెద్ద కార్ల కంపెనీలు వాహనాల ధరలను పెంచాలని నిర్ణయించాయి. ఈ జాబితాలో లగ్జరీ వాహనాల పేర్లు కూడా ఉన్నాయి. జనవరి 1 నుంచి ఏయే కార్ల కంపెనీలు రేట్లను పెంచబోతున్నాయో తెలుసుకుందాం. ఇటీవల హోండా కార్స్ ఇండియా తన వాహనాల ధరలను కొత్త సంవత్సరం అంటే జనవరి 2023 నుండి పెంచబోతోంది. పెరుగుతున్న ఇన్పుట్ ఖర్చులు దీనికి కారణమని కంపెనీ పేర్కొంది. దీని ప్రభావాన్ని తగ్గించడానికి జపనీస్ ఆటోమేకర్ తన మోడళ్ల ధరలను పెంచబోతోంది. హ్యుందాయ్ ఇండియా ఏ మోడల్పై ఎంత ధరను పెంచుతుందో ఇంకా వెల్లడించలేదు.

హోండా ఇటీవల తన మైక్రో ఎస్యువి ఎలివేట్తో దేశీయ మార్కెట్లో అత్యంత పోటీతత్వ విభాగంలోకి ప్రవేశించింది. ఇది సెప్టెంబర్లో రూ. 11 లక్షల ఎక్స్-షోరూమ్ ప్రారంభ ధరతో ప్రారంభించబడింది. వచ్చే ఏడాది ప్రారంభంలో ఈ కార్ల ధరలు పెరిగే అవకాశం ఉంది.

టాటా దేశంలోని అతిపెద్ద కార్ కంపెనీ టాటా మోటార్స్ కూడా తన వాణిజ్య వాహనాల ధరలను 3 శాతం పెంచాలని నిర్ణయించింది.

మారుతీ పెరుగుతున్న వాహనాల ధరల కారణంగా మారుతీ కూడా కొత్త సంవత్సరం నుండి ధరలను పెంచాలని నిర్ణయించింది. సాధారణ వాహనాల ధరలు 2-3 శాతం పెరగనున్నాయి. అదే సమయంలో లగ్జరీ సెగ్మెంట్ వాహనాల ధరలు దీని కంటే ఎక్కువగా పెరిగే అవకాశం ఉంది.

ఆడి లగ్జరీ కార్ కంపెనీ అయిన ఆడి తన వాహనాల ధరలను కూడా పెంచబోతోంది. ఆడి 2 శాతం పెంచినట్లు ప్రకటించింది.

మెర్సిడెస్ ఆడితో పాటు, మెర్సిడెస్ కూడా కొత్త సంవత్సరం నుండి వాహనాల ధరలను 2 శాతం పెంచాలని నిర్ణయించింది. ఈ ధరలు జనవరి 1 నుంచి అమలు కానున్నట్లు తెలుస్తోంది.

మహీంద్రా ఎస్యువి తయారీ సంస్థ మహీంద్రా అండ్ మహీంద్రా కూడా తన వాహనాల ధరలను పెంచాలని నిర్ణయించింది. కొత్త ఏడాది ప్రారంభం ధరలు వర్తిస్తాయని కంపెనీ తెలిపింది. మహీంద్రా స్కార్పియోను కొనుగోలు చేయాలనుకుంటే ఇప్పుడు మీరు దాని కోసం ఎక్కువ డబ్బు ఖర్చు చేయవలసి ఉంటుంది.

టయోటా టయోటా జనవరి 1 నుండి భారతదేశంలో తన కార్ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. అయితే ధరలను ఎంతమేరకు పెంచుతారనే దానిపై కంపెనీ ఇంకా స్పష్టత ఇవ్వలేదు.

ఎంజి మోటార్స్ ఎంజి మోటార్స్ వాహనాలు వచ్చే ఏడాది నుండి దేశవ్యాప్తంగా ఖరీదైనవిగా మారతాయి. తయారీ ఖర్చులు పెరగడం కారణంగా ధరలను పెంచనుంది.



# సైఫాబాద్ సైన్స్ కాలేజీ మెగా అల్యూమిని మీట్‌కి హాజరైన ఈటల రాజేందర్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: కాలేజీ రోజులు ఎవరూ మర్చిపోలేరని మాజీ మంత్రి బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్ ఈటెల రాజేందర్ అన్నారు. సైఫాబాద్ సైన్స్ కాలేజ్ మెగా అల్యూమిని మీట్ కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ ఈ కాలేజీలో 1981 నుండి 84 వరకు హాస్టల్ ఉండి చదువుకున్నా. కాలేజీ ఎన్నికల్లో నన్ను భారీ మెజారిటీతో గెలిపించారు. అరే అని పిలవగలిగే హక్కు ఒక్క స్కూల్, కాలేజీ ఫ్రెండ్ కే ఉంటుంది. ఆనాడు విద్యార్థులకు సామాజిక స్పృహ ఉండేది. ఏ వ్యవస్థ కొలాప్స్ అయినా రిపేర్ చేసుకోవచ్చు.. కానీ పొలిటికల్ లీడర్ కొలాప్స్ అయితే వ్యవస్థ కొలాప్స్ అవుతుంది. సమాజాన్ని డ్రైవ్ చేసే సత్తా ఉన్నవాళ్లు మనకెందుకులే అనుకోవడం బాధాకరం. ప్రజాస్వామ్యం మీద రాజకీయాలమీద అసహ్యించుకోవడం కంటే మన తలరాతలు మార్చే వ్యవస్థల మీద కాస్త దృష్టి పెట్టాలని కోరుకుంటున్నాను. చరిత్ర చూస్తే.. రాముడు గొప్పతనం రావణుండు ఉన్నప్పుడే మంచోడి గొప్పతనం చెడ్డోడు ఉన్నప్పుడు తెలుస్తుంది. రాజకీయ నాయకుణ్ణి పనితీరును బట్టి ఎన్నుకోవాలి తప్ప వారి ప్రామిసెస్‌ను బట్టి కాదు. చరిత్ర నిర్మాతలు ప్రజలు మాత్రమే సైఫాబాద్ కాలేజీ ఇచ్చిన చైతన్యంతో పెరిగిన ఇప్పటి వరకు ఎలాంటి మచ్చ తేలేదు. ఇక మీద కూడా తేకుండా ఉంటానని మాట ఇస్తున్నట్లు తెలిపారు.

# పుతిన్‌ను అడ్డుకోవాల్సిందే



వాషింగ్టన్: తాజాగా ఉక్రెయిన్పై రష్యా జరిపిన భీకర దాడులపై అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఉక్రెయిన్ను ధ్వంసం చేసే విషయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ ఉద్దేశంలో ఏ

- అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ● పుతిన్‌తో ఏ మార్పు రాలేదని ఆందోళన
- రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఇప్పట్లో ముగిసేలా లేదు ● తాజాగా ఉక్రెయిన్ నగరాలపై రష్యా భీకర దాడి ● ప్రపంచ దేశాలను అప్రమత్తం చేసిన అమెరికా

మార్పు రాలేదని, ఆయన్ను అడ్డుకోవాల్సిందేనని వ్యాఖ్యానించారు. యుద్ధం మొదలై దాదాపు రెండేళ్లు కావొస్తున్నా పుతిన్ లక్ష్యం ఏ మాత్రం మారలేదు. ఆయన ఉక్రెయిన్ను ధ్వంసం చేయడానికి, అక్కడి ప్రజలను అణచివేసేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. ఆయన్ను అడ్డుకోవాలి అని బైడెన్ ప్రపంచ దేశాలను హెచ్చరించారు. రష్యా నుంచి వచ్చే క్షిపణులు, డ్రోన్లను అడ్డుకునేందుకు అమెరికా, దాని మిత్ర దేశాలు అందించిన గగనతల రక్షణ వ్యవస్థను ఉక్రెయిన్ విని యోగించు కుంటోందని చెప్పారు. రష్యా దూకుడు వేళ.. ఉక్రెయిన్కు నిరంతర సాయం కొనసాగాలని, దీనిపై చట్టసభలు తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు.

కాగా, ఈ ఏడాది తుది ప్యాకేజీగా 250 మిలియన్ల డాలర్ల విలువైన ఆయుధాలు, ఇతర పరికరాలను ఉక్రెయిన్కు అందించేందుకు అమెరికా అంగీకరించింది. ఉక్రెయిన్( పై రష్యా శుక్రవారం భారీ స్థాయిలో విరుచుకుపడింది. క్షిపణులు, డ్రోన్లతో రాజధాని కీవ్ సహా ప్రధాన నగరాలన్నింటిపైనా దాడి చేసింది. ఈ దాడుల్లో 31 మంది మృతి చెందగా, 120 మందికి పైగా గాయపడ్డారు. శిథిలాల కింద ఇంకా చాలా మంది చిక్కుకుని ఉంటారని అధికారులు అనుమానిస్తున్నారు. 22 నెలలుగా కొనసాగుతున్న యుద్ధంలో ఇదే అతి పెద్ద గగనతలదాడి అని ఉక్రెయిన్ పేర్కొంది.

దాడులతో రష్యా పంపుతున్న సందేశాన్ని ప్రపంచం అర్థం చేసుకోవాలని ఉక్రెయిన్ విదేశాంగ మంత్రి దిమిత్రి కులేబా పేర్కొన్నారు. ఉక్రెయిన్కు మద్దతు ఇవ్వడంపై చర్చలు జరువుతున్న పలు దేశాల పార్లమెంటులు, చర్చలకు రష్యా సానుకూలంగా ఉందని వార్తలు రాస్తున్న ప్రసార మాధ్యమాలు ఈ శబ్దాలను ఆలకించాలన్నారు. భారీగా ఉక్రెయిన్కు ఆయుధాలను సరఫరా చేయాలని మిత్ర దేశాలకు ఆయన విజ్ఞప్తి చేశారు.



# సైనిక శిబిరాలపై సాయుధ బృందాల దాడి

- శిబిరాలను ఆక్రమించిన అరకాన్ సాయుధ బృందాలు ● మయన్మార్‌లో కల్లోల పరిస్థితులు ● మిలిటరీ పాలనను వ్యతిరేకిస్తూ సాయుధ తిరుగుబాటు
- పారిపోయి భారత్ వచ్చిన 151 మంది మయన్మార్ సైనికులు

ఆయిజోల్: భారత్ పొరుగు దేశమైన మయన్మార్ లో కొంతకాలంగా కల్లోల పరిస్థితులు నెలకొన్నాయి. అక్కడి మిలిటరీ పాలనను వ్యతిరేకిస్తూ సాయుధ తిరుగుబాటు జరుగుతోంది. సైన్యం వాటిని అణచివేసేందుకు యత్నిస్తుండటంతో.. అవి హింసాత్మకంగా మారుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా 151 మంది మయన్మార్ సైనికులు అక్కడినుంచి పారిపోయి.. మిజోరంలోకి ప్రవేశించారు. అంతర్జాతీయ సరిహద్దు సమీపంలోని సైనిక శిబిరాలను అరకాన్ సాయుధ బృాఎందాలు ఆక్రమించడంతో.. వారంతా ఆయుధాలతోసహా ఇక్కడికి వచ్చారని అస్సాం రైఫిల్స్ తెలిపింది. మయన్మార్లో కొద్ది రోజులుగా సైన్యం, అరకాన్ సాయుధ బృాఎందాల మధ్య తీవ్ర స్థాయిలో ఘర్షణలు జరుగుతున్నాయి. ఈ క్రమంలోనే జరిగిన ఓ దాడిలో ప్రాణాలు కాపాడుకునేందుకు 151 మంది సైనికులు అక్కడినుంచి మిజోరంలోని లాంగ్ట్లయ్ జిల్లాలో ఉన్న అంతర్జాతీయ సరిహద్దుల గుండా భారత్లోకి ప్రవేశించారు. ఆర్మీ సిబ్బందిలో కొందరు తీవ్రంగా గాయపడ్డారు. వారికి ప్రథమ చికిత్స అందించాం. ప్రస్తుతం మా కస్టడీలో సురక్షితంగా ఉన్నారు. ఈ వ్యవహారంపై భారత విదేశాంగశాఖ, మయన్మార్ మిలిటరీ ప్రభుత్వం మధ్య ప్రస్తుతం చర్చలు సాగుతున్నాయి. కొన్ని రోజుల్లో మయన్మార్ సైనికులను తిరిగి వారి దేశానికి పంపిస్తాం అని అస్సాం రైఫిల్స్ అధికారులు వివరించారు.

**మయన్మార్ మిలిటరీకి ఎదురుదెబ్బలు**

మయన్మార్లో మిలిటరీ పాలనకు కొంత కాలంగా ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. ప్రజాస్వామ్య అనుకూలవాదులతో కూడిన సాయుధ బృాఎందాలు కూటములుగా ఏర్పడి గట్టిగా ప్రతిఘటిస్తున్నాయి. దీంతో అక్కడి నుంచి సైనికులు, పౌరులు.. సరిహద్దులోని భారత్కు పారిపోయి వస్తున్నారు. నవంబరులోనూ 104 మంది సైనికులు భారత్లోకి ప్రవేశించగా.. వారిని తిరిగి పంపించారు. ఈ పరిణామాలపై మయన్మార్- భారత్ సరిహద్దు భద్రతను పర్యవేక్షిస్తున్న అస్సాం రైఫిల్స్ ఇప్పటికే అప్రమత్తమైంది. మయన్మార్ నుంచి వచ్చి మిజోరంలోని వివిధ జిల్లాల్లో ఆశ్రయం పొందుతున్న వారి సంఖ్య 32 వేలకుపైగా ఉండొచ్చని అంచనా.

# విద్యుత్ రంగాన్ని పీకల్లోతు అప్పుల్లోకి నెట్టిన బీఆర్ఎస్ ప్రభుత్వం

- అడ్డగోలుగా అప్పులు చేసి భవిష్యత్ తరాలను తాకట్టు పెట్టిన బిఆర్ఎస్ పాలకులు
- వాస్తవాలను ప్రజలకు చెప్పాలని క్షేత్రస్థాయిలో ప్రాజెక్టుల సందర్శన
- భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ ను పరిశీలించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:గత ప్రభుత్వం చెల్లించాల్సిన అప్పులు, బకాయిలతో విద్యుత్ రంగం పీకల్లోతు అప్పుల్లో కూరుకుపోయిందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖల మంత్రి మల్లు భట్టి విక్ర మార్క తెలిపారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిబద్ధ తో ప్రణాళికా బద్ధంగా ముందు చూపుతో అడుగులు వేయాల్సిన అవస రం ఉందన్నారు. శనివారం హైదరాబాదు నుండి హెలికాప్టర్ ద్వారా మణుగూరు జూనియర్ కళాశాలకు (11.35) కు చేరుకున్న ఆయన బిటిపిఎస్ విద్యుత్ ప్లాంటును సందర్శించి పరిశీలించారు. అనంతరం విద్యుత్ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ప్రాజెక్టులు పరిశీలిస్తూ వాస్తవ పరిస్థితులను ప్రజలకు తెలియచేస్తున్నామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు కాగానే గత ప్రభుత్వం చేసిన అప్పులపై రాష్ట్ర ప్రభుత్వం నిష్పక్ష పాతంగా శ్వేతపత్రం విడుదల చేసినట్లు చెప్పారు. మనిషి మనుగడకు విద్యుత్తో విడదీయరాని సంబంధం ఏర్పడిందని, లోతుగా అధ్యయనం చేస్తూ సమస్యలను అధిగమించి సమాజానికి మంచి భవిష్యత్తు ఇచ్చేం దుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ ప్రాంత ప్రజల అవసరాలకు అనుగుణంగా ఉద్యోగ, పౌర సమాజ లక్ష్యాలను సాధిం చడానికి నిరంతరం అంకితభావంతో పనిచేస్తున్నామని చెప్పారు. పర్యావరణ సమస్య రాకుండా సూపర్ క్రిటికల్ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాల్సి ఉండగా సబ్ క్రిటికల్ సాంకేతికతను వినియో గించడం వల్ల రా మెటీరియల్ ధరలు పెరగడంతో పాటు పర్యావరణ సమస్యలతో భారం పడినట్లు చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అంకెలు, సంఖ్యల సమాచారం చాలా ఆందోళన కరంగా ఉన్నట్లు చెప్పారు. మిగులు బడ్జెట్తో ఏర్పడిన రాష్ట్రాన్ని గత ప్రభుత్వం అప్పుల పాలు చేసిందని, లెక్కలు చూస్తుంటే చాలా ఆందోళనకరంగా, ఆశ్చర్యంగా ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్ర విభజన జరిగే నాటికి 7259 కోట్లు రూపాయలు మాత్రమే బకా యిలున్నాయని చెప్పారు. కేవలం తొమ్మిదిన్నర సంవతములాల్లో విద్యుత్ రంగం 81,516 కోట్లు రూపాయలు అప్పులు చేశారని చెప్పారు. యాదాద్రి, భద్రాద్రి పవర్ ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామని అప్పులు తెచ్చారని చెప్పారు. ప్రభుత్వం ద్వారా పంపిణీ సంస్థలకు చెల్లిం చాల్సిన బకాయిలు 28,842 కోట్లు వెరసి మొత్తం 1,10,358 కోట్లు అప్పులున్నట్లు చెప్పారు. 24 గంటలు నిరంతరాయంగా విద్యుత్ ఇచ్చా మని చెప్పిన లెక్కలు చూస్తుంటే భవిష్యత్ తరాలను తాకట్టు పెట్టారని చెప్పారు. విద్యుత్ కొనుగోలు కోసం 30,406 కోట్లు రూపాయలు వెచ్చించారని, అలాగే సింగరేణికి కట్టాల్సిన విద్యుత్ బకాయిలు 19,431 కోట్లు, జెన్కోకు 9,743 కోట్లు, మొత్తం విద్యుత్ కొనుగోలు బకాయిలు 59,580 ఉన్నట్లు చెప్పారు. పీకల్లోతు అప్పుల్లో ముంచిన



రాష్ట్రాన్ని తిరిగి ట్రాక్ మీద పెట్టాలంటే లోతుగా అధ్యయనం చేస్తూ ఉన్న సమస్యలను అదిగమిస్తూ ముందుకు పోతూ సమాజానికి మంచి భవి ష్యత్తు ఇవ్వడం కోసం, వనరులను ప్రజలు అభివృాఎద్ధికి వినియోగంచ డానికి మనందరం కల్సి కట్టుగా ప్రణాళికా బద్ధంగా చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. అంతకు ముందు విద్యుత్ ప్లాంటు యొక్క నిర్వహణతీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరిశీలించారు. ఈ సమావేశంలో విద్యుత్ ప్రిన్సిపల్ సెక్రటరీ సయ్యద్ అలి ముర్తుజా రిజ్వి, ఉప ముఖ్యమంత్రి కార్యాలయ ప్రత్యేక అధికారి క్రిష్ణభాస్కర్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు. వైరా శాసనసభ్యులు డాక్టర్ రాందాస్ నాయక్, మాజీ శాసనసభ్యులు పోదెం వీరయ్య, సిఈలు పప్పుల రత్నాకర్, బిచ్చయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# చెప్పిందే చెప్పిందే చెబుతున్న.. కాంగ్రెస్ నాయకులు

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి**



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఇరవై రోజులుగా చెప్పిందే చెప్పుకుంటూ కాంగ్రెస్ నాయకులు కాలం గడువుతున్నారని మాజీ మంత్రి జగదీష్రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ వచ్చింది కరెంట్ ఆగిపోతుంది అని ఇప్పటికే జనంలో చర్చ మొద లైందన్నారు. బీఆర్ఎస్ శాసనసభాపక్ష కార్యాలయంలో జగదీ ష్రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెల్ల రేషన్ కార్డు ఉంటేనే పథ కాలు ఇస్తామని చెప్పటం సరికాదన్నారు. కేసీఆర్ లేని లోటు స్పష్టంగా కనిపిస్తుందని జనం అనుకుంటున్నారు. చేతకా కపోతే చేతకాదు అని చెప్పాలి. అప్పుల గురించి కాంగ్రెస్ మాట్లాడటం హాస్యాస్పదంగా ఉంది. భారత దేశంలో అప్పులు లేని రాష్ట్రం లేదు. విద్యుత్ సంస్థల్లో కూడా అప్పులు లేని రాష్ట్రం లేదు. వీళ్లు పాలించిన రాజస్థాన్ రాష్ట్రంలోనూ అప్పులున్నాయి. పదే పదే భట్టి విక్రమార్క అప్పులున్నాయని చెప్తున్నారు. 24 గంటల కరెంట్ ఇవ్వటం చేతకాక అప్పులు గురించి మాట్లాడుతున్నారు. 2014కు ముందు 20 వేల కోట్లు అప్పు చేసి 3నుంచి 4 గంటల కరెంట్ మాత్రమే ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ. కానీ మేము 60 వేల కోట్లు అప్పు చేసి 24 గంటల కరెంట్ ఇచ్చాం అని జగదీష్రెడ్డి తెలిపారు.

# మేడిగడ్డపై సిబిఐ విచారణ జరిపించాలి

- కాళేశ్వరం బీఆర్ఎస్ ప్రభుత్వానికి స్కామేశ్వరం ● అవినీతి కాళేశ్వరంపై విచారణ ఎందుకు జరపడం లేదు
- బీఆర్ఎస్ కాంగ్రెస్ ఒకటేనని స్పష్టమవుతుంది ● ఒక్కటి కాకపోతే వెంటనే సిబిఐ విచారణ జరిపించాలి
- మంత్రుల తీరు చూస్తుంటే గుంపుగా వెళ్లి గుప్పెడు మట్టి తెచ్చినట్లుంది ● అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ అందించడానికి మంత్రులు పరిమితమయ్యారు ● బిజెపి ఓబీసీ సెల్ జాతీయ అధ్యక్షుడు రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కే లక్ష్మణ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: బిజెపి ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె.లక్ష్మణ్ శనివారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ మేడిగడ్డ ప్రాజెక్టులో పిల్లర్లు కుంగిపోవడం, బ్యారేజీ వంగడం, పిల్లర్లు పగలడం, అన్నారం బ్యారేజీలో సిపేజ్ లు ఏర్పడడం, ప్రాజెక్టు డిజైన్ లోపాలు వీటన్నింటికి, జరిగిన నష్టాలకు బాధ్యులెవరు? అని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి వరం కాదు.. గుదిబండ, కాళేశ్వరం.. గత బీఆర్ఎస్ సర్కారులో స్కామేశ్వరంగా మారిందన్నారు. నిర్వహణ భారంతో ప్రాజెక్టు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, ఈ ప్రాజెక్ట్ తో ప్రజాధనం దుర్వినియోగం జరిగిందన్నారు. ప్రాజెక్టు పరిధిలోని అన్నారం, మేడిగడ్డ బ్యారే జీలోని పిల్లర్లు కూలడం అవినీతికి నిదర్శనం అని అన్నారు.తమ బండారం ఎక్కడ బయట పడుతుందోనని భయపడిన గత బీఆర్ఎస్ ప్రభుత్వం లోపాలను దాచిపెట్టిందని, కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తిగా నాణ్యతాలోపం, నిర్వహణాలోపంతో జరిగిందన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టు వైఫల్యాలను ప్రపంచం యావత్ చూసిందని, మేడిగడ్డ పిల్లర్స్ కుంగిపోవడానికి ప్రాథమికంగా 4 కారణాలున్నా యని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కమిటీ తేల్చిందన్నారు. ప్లానింగ్, డిజైన్, క్వాలిటీ కంట్రోల్, ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ వైఫల్యంతో బ్యారేజి వునాది కింద ఇసుక కొట్టుకుపోవడం వల్ల పియర్స్ సపోర్టు బలహీనపడిందన్నారు. ఫౌండేషన్ మెటీరియల్ పటిష్ఠత, సామర్థ్యం తక్కువగా ఉండటం, బ్యారేజి లోద్వల్ల ఎగువన ఉన్న కట్ ఆఫ్ వాల్ సీకెంట్ ఫైల్స్ వైఫల్యం చెందిందని, వీటన్నింటిని పరిశీలిస్తే ప్లానింగ్ చేసినట్లుగా డిజైన్ లేకపోవడం, డిజైన్ చేసినట్లు నిర్మాణం జరగలేదన్నారు. ప్రాజెక్టు నిర్మాణ సమయంలో డ్యామ్ సేఫ్టీ చట్టంలోని అనేక నిబంధనలను అధికారులు ఉల్లంఘించారని, కాళేశ్వరం ప్రాజెక్టు అద్భుతమైంది అపూర్వమైందని, కేసీఆర్ ను మించిన ఇంజినీర్ ఎవరూ లేరని, కేసీఆర్ అంటే కల్వకుంట్ల చంద్రశేఖర్రావు కాదు.. కాళేశ్వరం చంద్రశేఖర్రావు అని రాగాలు తీశారు. ఒకానొక దశలో అది పర్యాటక ప్రాంతంగా కీర్తించే స్థాయికి వెళ్లారు బీఆర్ఎస్ నాయకులు. మరి ఇప్పుడు ఏం చెబుతారని ప్రశ్నించారు. కాళేశ్వరం బీఅర్ఎస్ హయంలో స్కామేశ్వరంగ మారిపోయిందని, కాళేశ్వరం నిర్మాణంలో అనేక తప్పిదాలు, పొరపాట్లు జరిగాయన్నారు. కాళేశ్వరం ఉదంతంలో గత రాష్ట్ర ప్రభుత్వాన్ని పూర్తి స్థాయి సమాచారాన్ని అందించమని అడిగితే అందించలేదని, కాళేశ్వరం వైఫల్యానికి కారణం గత ప్రభుత్వ నిర్లక్ష్య విధానాలే 23 అంశాల్లో జవాబు చెప్పమని డ్యామ్ సేఫ్టీ అథారిటీ అడిగితే బీఆర్ఎస్ కేవలం 11 అంశాలకు మాత్రమే జవాబులు చెప్పి తప్పించుకుందన్నారు.

కాళేశ్వరం ఉదాంతాన్ని కాంగ్రెస్ పార్టీ చిన్నదిగా చూపించడానికి ప్రయత్నం చేస్తోంది. నాడు పీసీసీ చీఫ్ గా ఉన్న రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై సీబీఐ ఎంక్వైరీ జరపాలని డిమాండ్ చేశారు. ప్రజా సంపద దోపిడీ జరిగిందని అన్నారు. మరి ఇప్పుడెందుకు నోరు మెదపడం లేదు? సీబీఐ ప్రస్తావన ఎందుకు తీసుకురాడం లేదని ప్రశ్నించారు. అఖిల పక్షంతో కలిసి వెళ్తామన్న కాంగ్రెస్ ఇప్పుడు తమ వరకే ఎందుకు పరిమితం చేస్తోంది? 2019లో బ్యారేజీని ప్రారంభించినప్పటి నుంచి నిర్వాహకులు సిమెంట్ కాంక్రీటు దిమ్మెలను, లాంచింగ్ అప్రాన్లను సరిగా పరిశీలించలేదు. మెయింటెనెన్స్ చేపట్టలేదన్నారు. కాళేశ్వరంపై ఎందుకు ప్రస్తుత ముఖ్యమంత్రి విచారణకు ఆదేశించడం లేదు? కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నెల రోజులు అవుతున్నా కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ ఘటనలో ఏ ఒక్కరిపై ఎందుకు చర్యలు తీసుకోలేకపోతుంది..? కాంగ్రెస్ మంత్రులు కేవలం పవర్ పాయింట్ ప్రజెంటేషన్లతో కూనిరాగాలు తీస్తున్నారు. కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరుపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని, గుంపుగా మంత్రులు వెళ్లి, గుప్పెడు మట్టిని తీసుకొచ్చినట్టుగా కాంగ్రెస్ మంత్రుల వ్యవహారం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 రోజుల పాలన ముగించుకుంది. అధికారంలోకి రాగానే కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై విచారణ జరిపిస్తామన్నారు. మరి ఎందుకు ఇప్పుడు కాలయాపన చేస్తోంది? కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో ఇరిగేషన్, ఇతర అధికారుల నిర్లక్ష్యం మరో కారణమని స్పష్టం చేశారు. దీనిపై విచారణకు ఆదేశించాల్సిందిపోయి దీనంతటికి బాధ్యులైన అధికారుల ముందు పవర్ పాయింట్ ప్రజెంటేషన్లకే పరిమితమయ్యారు. కాంగ్రెస్, బీఅర్ఎస్ పార్టీలు కలిసి ప్రజల కళ్ళల్లో మట్టి కొట్టేందుకు చూస్తున్నాయని విమర్శించారు.

# తెలుగు మహాసభలను జయప్రదం చేయండి

**డాక్టర్ కేశిరాజు రాంపప్రాద్**



రాజమండ్ర బ్యూరో, ప్రతినిధి: ఆంధ్ర సారస్వత పరిషత్, చైతన్య విద్యాసంస్థలు సంయుక్తంగా రాజమండ్రలో జనవరి 5, 6, 7 లో నిర్వహిస్తున్న రెండవ ప్రపంచ తెలుగు మహాసభలుకు హాజరు కావడానికి రాజమండ్ర చేరుకున్న కాలిఫోర్ని యాలోని శాన్ ఫ్రాన్సిస్కో లో నివాసం ఉంటున్న కామేశ్వరి భమిడిపాటి. తెలుగు భాష మీద అభిమానంతో ఈ సభలకు హాజరవుతున్నానని, గతంలో అమెరికాలో జరిగిన మాస్ట్రో గజల్ శ్రీనివాస్ నిర్వహించిన కచేరీలకు తాను హాజరైనానని, వారు అద్భుతంగా పాటలు పాడుతారని, వారు తెలుగు భాష కోసం చేస్తున్న కృాఎషి చాలా అమోఘమని, ఇది తెలుగు వారందరూ చేసుకునే పండగని కామేశ్వరి తెలిపారు. తెలుగు మహాసభలకు హాజరువుతున్నందుకు ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర సారస్వత పరిషత్ ఉత్సవ కమిటీ సలహాదారు కోట్ల కనకేష్,శోభాయాత్ర సహ సంచాలకులు సుమేధా వెంకటరాజు, రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఆకుల ప్రకాష్, ముఖ్య సలహాదారు కేశిరాజు రాంపప్రాద్ పాల్గొన్నారు.

## జనవరి 1 నుంచి 15 వరకు
# జన సంపర్క అభియాన్

- ఇంటింటికీ అయోధ్య రాముల వారి అక్షింతల పంపిణీ
- వి హెచ్ పీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామ్ సింగ్

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అయోధ్యలో రామ మందిరం నిర్మాణం జరిగి తీరాలనే హిందువుల ఆకాంక్ష సిద్ధించింది. రామ మందిర నిర్మాణమే హిందువుల స్వాభిమాన సంకేతం. 2024, జనవరి 22న అయోధ్యలో బాల రాముడి విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా దేశవ్యాప్తంగా ప్రతి పల్లె, ప్రతి పట్టణంలో జనసంపర్క అభియాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ సభ్యులు శ్రీ పండరీనాథ్, జనసంపర్క అభియాన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ రాజేశ్వర్ రెడ్డి, కో కన్వీనర్ జగదీశ్వర్, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్ సింగ్, నరసింహమూర్తి, రాష్ట్ర సహకార్యదర్శి శశిధర్, ప్రచార ప్రముఖ్ పగుడాకుల బాలస్వామి, బజరంగ్దళ్ స్టేట్ కన్వీనర్ శివ రాములు తెలిపారు. శనివారం భాగ్యనగరంలోని బషీర్బాగ్ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జనవరి ఒకటి 2024 నుంచి 15వ తేదీ వరకు (15 రోజులపాటు) జనసంపర్క అభియాన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

అయోధ్య నుంచి వచ్చిన శ్రీరాముడి అక్షింతలు, రాములవారి చిత్రపటం, మందిరం నమూనా కరపత్రం, ప్రతి ఇంటికి అందజేసేందుకు సర్వం సిద్ధం చేశామని వివరించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి హిందువును ఈ మహా యజ్ఞంలో భాగస్వామ్యం చేసేందుకు వ్యవస్థ తయారైందని చెప్పారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పల్లె.. తండా ..గ్రామము.. పట్టణము.. నగరము.. మహానగరాల్లో సైతం అక్షింతలు పంపిణీ చేసి అయోధ్య రామ మందిర దర్శనానికి ఆహ్వానం పలుకుతున్నట్లు పేర్కొన్నారు.



జనవరి 22న అయోధ్యలో బాలరాముడి ప్రాణ ప్రతిష్ట సందర్భంగా జయ రామ నామ సంకీర్తన, హనుమాన్ చాలీసా పారాయణం, హారతి ఇచ్చి, దేవి దేవతలను ప్రసన్నం చేసుకోవడానికి ప్రత్యేక పూజలు చేయాలని హిందూ బంధువులకు వారు పిలువునిచ్చారు.

జనవరి 22న మధ్యాహ్నం 12 :30 నిమిషాలకు అయోధ్యలో జరిగే విగ్రహ ప్రాణప్రతిష్ట మహోత్సవాన్ని దూరదర్శన్ ద్వారా టీవీ లైవ్ లలో అందరూ వీక్షించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. సాయంత్రం పంచభూతాలను ఆహ్వానిస్తూ కనీసం ఐదు దీపాలను వెలిగించి ప్రతి ఇంటిలో దీపావళి చేసుకోవాలని సూచించారు. ఆబాల గోపాలం ఈ మహా యజ్ఞంలో పాల్గొనాలని శ్రీ రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ విజ్ఞప్తి చేస్తుంది అని తెలిపారు.

# విశాఖ రాజధాని బూటకం

- త్వరలో తెదేపాలో చేరతా ● సినీ నిర్మాత నట్టి కుమార్

చోడవరం : ఉత్తరాంధ్రను మోసం చేసేందుకు రాజధాని పేరుతో జగన్ ఆడుతున్న నాటకమంతా బూటకమనే విషయం ఈ ప్రాంత ప్రజలు గుర్తించారని సినీ నిర్మాత నట్టి కుమార్ అన్నారు. శుక్ర వారం చోడవరంలోని పూర్ణా థియేటర్లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. తాను వైకా పాకు సానుభూతిపరుడిగా ఉండేవాడినని, జగన్ తీసుకుంటున్న నిర్ణయాలతో విసిగిపోయాన న్నారు. అంతా రెడ్డి కుల పాలన చేసేశారని విమర్శించారు. త్వరలోనే తాను చంద్రబాబును కలిసి తెదేపాలో చేరనున్నట్లు వెల్లడించారు. వైకాపా తమలాంటి వాళ్లను తమ స్వార్థానికి వినియోగించుకుందని ఆయన విరుచుకుపడ్డారు. విశాఖ ఎంపీ సత్యనారాయణ దాదాపు రూ. 2 వేల కోట్ల విలువైన చర్చి ఆస్తులను సొంతం చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఈ ఆస్తులను అమ్మడానికి లేదా కొనడానికి వీలు లేదన్నారు. అయినా సరే అధికారం అడ్డుపెట్టుకుని చర్చికి కెనడావాసులు ఇచ్చిన భూములను దోచేస్తున్నారని దుయ్యబట్టారు.

# గ్యాస్ గోడౌన్ తనిఖీ

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:గ్యాస్‌కు ఎంత చెల్లిస్తున్నారు. మీకు రశీదు ఇస్తున్నారా ఎక్కువ వసూలు చేసినా రశీదు లేకుండా బండ సరఫరా చేసినా గిడ్డంగి భాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాసిల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు.గురువారం నాడు ఆయన ఇబ్రహీం పట్నం ఆరుట్ల మార్గం లో ఉన్న ఇండేన్ గ్యాస్ గిడ్డంగి ని ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రఘునందన్ మాట్లాడుతూ గ్యాస్ రీఫిల్ ను బుక్ చేశాక కూడా, సకాలం లో బండ ఇంటికి రాక పోతే సదరు వినియోగదారులు కొందరు గోడౌన్ కు వెళ్లి గ్యాస్ తెచ్చుకునే వాళ్లు కొంత మొత్తం తక్కువ చెల్లించవచ్చని చెప్పారు.

# ఏ కష్టమొచ్చినా మీకు తోడుగా ఉంటా...!

మంగళగిరి నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : నియోజకవర్గ పరిధిలో ఎవరికి ఏ కష్టమొచ్చినా అండగా నిలబడతానని, మంగళగిరి సమగ్రాభివృద్ధికి మీ వంతు సహకారం అందించాలని యువనేత నారా లోకేష్ తటస్థ ప్రముఖులకు విజ్ఞప్తిచేశారు. వరుసగా 4వరోజైన శనివారం యువనేత లోకేష్ నియోజకవర్గ పరిధిలోని పలువురు ప్రముఖులను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. తొలుత డోలాస్ నగర్ కు చెందిన పాస్టర్ కుమ్మరకుంట రవికుమార్ ఇంటికి వెళ్లగా, వారి కుటుంబసభ్యులు యువనేతను సాదరంగా ఆహ్వానించారు. పాస్టర్ రవికుమార్ తాడేపల్లి తోపాటు నియోజకవర్గ పరిధిలోని డోలాస్ నగర్, ముగ్గురోడ్డు, అంజిరెడ్డి కాలనీ, నులకపేట, పెదకొండూరు, నిడమర్రు, మంగళగిరి పార్కురోడ్డులోని చర్చిలకు క్రైస్తవ మతపెద్దగా వ్యవహరి స్తున్నారు. నియోజకవర్గంలో ఆయా చర్చిల వద్ద మౌలిక సదుపాయాలు లేక ప్రతి ఆదివారం ప్రార్థనల కోసం పెద్దఎత్తున తరలివచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని లోకేష్ దృష్టికి తెచ్చారు. మరికొద్దిరోజుల్లో రాబోయే ప్రజాప్రభుత్వం క్రైస్తవ సోదరులకు అండగా ఉంటుందని, మీ బిడ్డగా నన్ను దీవించాలని కోరారు. అనంతరం లోకేష్ మంగళగిరి పట్టణానికి చెందిన ప్రముఖ ఆడిటర్ ఇసునూరు అనిల్ చక్రవర్తిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పద్మశాలి సామాజికవర్గానికి చెందిన అనిల్ చక్రవర్తి మంగళగిరి రోటరీ క్లబ్ కు మొదటి అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రస్తుతం మంగళగిరి రోటరీకి క్లబ్ ట్రైనర్ గా వ్యవహరిస్తూ నియోజకవర్గ పరిధిలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధిలో కీలకపాత్ర వహించే ఆడిటర్లను కూడా వైసిపి ప్రభుత్వం కేసులు పెట్టి వేధిస్తోంది. రాబోయే రోజుల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆడిటర్లు తమ కార్యకలాపాలు నిర్వహించుకునే అవకాశం కల్పిస్తామని లోకేష్ చెప్పారు. నియోజకవర్గాన్ని అత్యుత్తమంగా తీర్చిదిద్దేందుకు మీవంతు సహాయ, సహకారాలు అందించాలని కోరారు. చివరిగా మంగళగిరి 30వవార్డుకు చెందిన కొలికపూడి రూఫస్ ను ఆయన నివాసంలో కలుసుకున్నారు. రూఫస్ గత పాతికేళ్లుగా మంగళగిరిలో శాంతిదూత మినిస్ట్రీస్ పాస్టర్ గా పనిచేస్తూ సామాజికసేవ కార్యక్రమాలు చేపడుతున్నారు.

# వైసీపీని గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారు



- రాష్ట్రం కోసం యువత ముందుకు రావాలి
- వైసీపీ నేతలు హద్దుమీరి అరాచకాలు చేశారు
- హక్కులను కాలరాస్తోన్న వైసీపీ ప్రభుత్వం
- టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు
- గొర్రెల కాపరులు చనిపోతే రూ.10లక్షల బీమా
- కుప్పంలో అన్న క్యాంటీన్ను ప్రారంభించిన చంద్రబాబు



కుప్పం నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : సంస్కృతిని గుర్తు పెట్టుకొని భవిష్యత్ కోసం ముందుకెళ్లాలని టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు సూచించారు. కురబ వర్గంతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐటీ రంగంలో కురబ వర్గానికి చెందిన వారు చాలా మంది స్థిరపడ్డారు. కురబలను ఆర్థికంగా పైకి తీసుకొచ్చే బాధ్యత మాది. గొర్రెల కాపరులు ప్రమాదవశాత్తు చనిపోతే రూ.10 లక్షలు బీమా ఇస్తాం. ఎప్పుడూ మన మూలాలను మరచిపోకూడదు. వైసీపీ నాయకులు ఆలయ భూములను కూడా కబ్జా చేస్తున్నారని విమర్శించారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవకర్గంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు మూడో రోజు పర్యటన కొనసాగింది. ఈ సందర్భంగా ఆర్అండ్బీ అతిథి గృహం నుంచి బస్టాండ్ కూడలి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు.

బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ను ఆయన ప్రారంభించి స్వయంగా భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా భారీగా తరలివచ్చిన ప్రజలనుద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. ప్రజల ఉత్సాహం చూస్తుంటే వైసీపీని గద్దె దించడానికి సిద్ధంగా ఉన్నారని అనిపిస్తోంది. గతంలో ఎన్నడూ లేని ఉత్సాహాన్ని చూస్తున్నా. 35 ఏళ్లలో చేసిన అభివృద్ధి కంటే రాబోయే రోజుల్లో కుప్పం నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తా. గ్రానైట్ పరిశ్రమ అభివృద్ధి కోసం ప్రత్యేక పార్క్ ఏర్పాటు చేస్తాం. లక్ష మెజారిటీ ఇచ్చి కుప్పం స్థాయిని మరోసారి చాటిచెప్పండి. రాష్ట్రం కోసం యువత ముందుకు రావాలి. వైసీపీ నేతలు హద్దుమీరి అరాచకాలు చేశారు. సైకోతో పోరాడాల్సి రావడం బాధాకరం. రాష్ట్ర ప్రజల కోసం సైకోతో పోరాడతానని చంద్రబాబు స్పష్టం చేశారు.

**హక్కులను కాలరాస్తోన్న వైసీపీ ప్రభుత్వం :** వైసీపీ ప్రభుత్వం హక్కులను కాలరాస్తోందని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపేర్కొన్నారు. శనివారం కుప్పం టౌన్లో చంద్రబాబు నాయుడు రోడ్ షో నిర్వహించారు. రోడ్డు పొడవునా చంద్రబాబుకు పార్టీ శ్రేణులు ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.

మహిళలు మంగళహారలతో స్వాగతాలు పలికారు. రోడ్ షో అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ వద్ద అన్న క్యాంటీన్కు చేరుకొని పేదలకు అన్నదాన కార్యక్రమం చంద్రబాబు చేశారు. అంగన్వాడీ శిబిరానికి వెళ్లి అంగన్వాడీల ఆందోళనకు చంద్రబాబు మద్దతు పలికారు. కుప్పంలో అంగన్వాడీల శిబిరానికి వెళ్లి చంద్రబాబు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తానని అంగన్వాడీలకు హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్యంలో సమస్యలపై పోరాడే హక్కు ప్రతి ఒక్కరికి ఉంటుందని చంద్రబాబు పేర్కొన్నారు.

# విశాఖ రాజధాని బూటకం

- త్వరలో తెదేపాలో చేరతా..!
- ఉత్తరాంధ్రను మోసం చేసేందుకు జగన్ నాటకాలు
- సినీ నిర్మాత నట్టి కుమార్



చోడవరం : ఉత్తరాంధ్రను మోసం చేసేందుకు రాజధాని పేరుతో జగన్ ఆడుతున్న నాటకమంతా బూటకమనే విషయం ఈ ప్రాంత ప్రజలు గుర్తించారని సినీ నిర్మాత నట్టి కుమార్ అన్నారు. శుక్రవారం చోడవరంలోని పూర్ణా థియేటర్లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. తాను వైకాపాకు సానుభూతిపరుడిగా ఉండేవాడినని, జగన్ తీసుకుంటున్న నిర్ణయాలతో విసిగిపోయానన్నారు. అంతా రెడ్డి కుల పాలన చేసేశారని విమర్శించారు. త్వరలోనే తాను చంద్రబాబును కలిసి తెదేపాలో చేరనున్నట్లు వెల్లడించారు. వైకాపా తమలాంటి వాళ్లను తమ స్వార్థానికి వినియోగించుకుందని ఆయన విరుచుకుపడ్డారు. విశాఖ ఎంపీ సత్యనారాయణ దాదాపు రూ. 2 వేల కోట్ల విలువైన చర్చి ఆస్తులను సొంతం చేసుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఈ ఆస్తులను అమ్మడానికి లేదా కొనడానికి వీలు లేదన్నారు. అయినా సరే అధికారం అడ్డుపెట్టుకుని చర్చికి కెనడావాసులు ఇచ్చిన భూములను దోచేస్తున్నారని దుయ్యబట్టారు. విశాఖకు కోట్లాది రూపాయలు విలువైన పరిశ్రమలొస్తున్నట్లు పరిశ్రమల మంత్రి అమర్ చెబుతున్నారని, ఎక్కడ, ఏమి వచ్చాయో చెప్పాలంటూ నిలదీశారు. చంద్రబాబు ఆలోచన విధానానికి ప్రజా బలం ఉన్న పవన్కల్యాణ్ తోడవడంతో జగన్కు మతిపోయిందన్నారు. దీంతో దండయాత్రలు చేయిస్తున్నాడని విమర్శించారు.

## ప్రకాశం బ్యారేజ్‌కు 2023లో ప్రపంచస్థాయి గుర్తింపు



విజయవాడ: దక్షిణ భారత దేశంలోని పలు కట్టడాలు, ప్రదేశాలు 2023 సంవత్సరంలో ప్రపంచ సాంస్కృతిక, వారసత్వ సంపదగా గుర్తింపు పొందాయి. వీటిలో ఆంధ్రప్రదేశ్ విజయవాడలోని ప్రకాశం బ్యారేజ్ ఒకటి. ది ఇంటర్నేషనల్ కమిషన్ ఆఫ్ ఇరిగేషన్ అండ్ డ్రైనేజి(ఐసీఐడీ)ప్రకాశం బ్యారేజ్ను 2023లో ప్రపంచ వారసత్వ ఇరిగేషన్ నిర్మాణంగా ప్రకటించింది. విశాఖపట్నంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఐసీఐడీ అధ్యక్షుడు వరల్డ్ హెరిటేజ్ ఇరిగేషన్ స్ట్రక్చర్(డబ్ల్యూహెచ్ఐఎస్) అవార్డును ఆంధ్రప్రదేశ్కు అందించారు. ఇప్పటివరకు భారత దేశానికి 14 డబ్ల్యూహెచ్ఐఎస్ అవార్డులు రాగా వీటిలో ఆంధ్రప్రదేశ్కు నాలుగు అవార్డులు వరించాయి.

# జగన్ ఐదేళ్ల పాలన అంతా మాఫియానే

- అవినీతి, అసమ్మతి.. ఎమ్మెల్యేల తిరుగుబాటు
- ఆర్థిక స్థితిని బట్టి అభ్యర్థుల ఎంపిక దారుణం
- ప్రజలంటే గౌరవం లేదు... రాజ్యాంగ వ్యవస్థలంటే లెక్కలేదు
- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు తీరని అన్యాయం
- పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు



విజయవాడ, సూర్య ప్రధాన ప్రతినిధి : జగన్ ఐదేళ్ల పాలన అంతా మాఫియానే అని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు. విజయవాడలోని ఆంధ్రరత్న భవన్ లో శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఐదేళ్ల వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించారు. పాలన అంతా అవినీతి, అసమ్మతి, సొంత పార్టీ ఎమ్మెల్యేల తిరుగుబాటులతోనే సాగిందని విమర్శించారు. సీఎం జగన్ చెప్పిందే వేదం అన్నట్లు రాజుల కాలం పాలనలా సాగిందని వాపోయారు. ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఏకపక్ష నిర్ణయాలతో వ్యవస్థలను దిగజార్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఉద్యోగుల బదిలీలు ఉండేవని... కొత్తగా వైసీపీ ప్రభుత్వంలో ఎమ్మెల్యేలు, ఎంపీలను పక్క నియోజకవర్గాలకు బదిలీ చేస్తున్నారని ఎద్దేవా చేశారు. నీతి, నిజాయితీలకు విలువ లేకుండా... వారి ఆర్థిక స్థితిని బట్టి అభ్యర్థులను ఎంపిక చేయడం దారుణమైన విషయం అని చెప్పారు. బీసీలంటే బ్యాక్ బోన్ అంటూ ఒక పక్క..నా దళితులు అంటూ మరో పక్క.. కపట ప్రేమ చూపే సీఎం జగన్, ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ నియోజకవర్గాల్లోనే ఎమ్మెల్యేల బదిలీలు చేస్తున్నారని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు స్పష్టం చేశారు. ఎస్సీలకు చెందిన 28 ముఖ్య పథకాలను తీసేసిన జగన్, బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారి కార్యాలయాల్లో కనీసం కుర్చీలు కూడా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్త జీవోలతో వైద్య విద్యను బడుగు, బలహీన వర్గాలకు దూరం చేసిన ఘనత కూడా ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. అదే విధంగా పేదలకు ప్రాణ వాయువు అందించే.. ఆరోగ్య శ్రీ బకాయిలు కూడా చెల్లించడం లేదని పేర్కొన్నారు. కాంట్రాక్టర్లకు కూడా బకాయిలు చెల్లించడం లేదని చెప్పారు. ఇదేనా సామాజిక న్యాయం, రాజ్యాంగ స్ఫూర్తి అంటూ ఆయన ప్రశ్నించారు. గడిచిన నాలుగున్నరేళ్లుగా రాష్ట్ర ప్రజల జీవితాలతో ఆడుకుంటూ... ఇప్పుడు కొత్తగా ఆడుదాం ఆంధ్రా అంటున్నారని ఎద్దేవా చేశారు. మద్యపాన నిషేధం అంటూ అధికారం చేపట్టిన సీఎం జగన్... గ్రామ, గ్రామానా కిల్లీ కొట్లలో కూడా మద్యం అందుబాటులోకి తెచ్చారని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు. అదే విధంగా ఇసుక, మట్టి, గ్రావెల్ వంటి వాటిని ప్రజా ప్రతినిధులు ఆదాయ వనరులుగా చూస్తూ కొల్లగొడుతున్నారని తెలిపారు. అన్నవరం నుంచి కాకినాడ వెళ్లేప్పుడు ఒక్క కొండ కూడా లేకుండా అన్నీ తవ్వేసారని, రాష్ట్ర వ్యాప్తంగా ఇదే పరిస్థితి ఉందని ఆయన చెప్పారు. పోలవరం, హోదా, రాజధాని విషయంలో ఎటువంటి అభివృద్ధి లేకుండానే ఐదేళ్లు గడిపేశారని తెలిపారు. సీఎం జగన్ ప్రభుత్వం వల్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, బడుగులకు ఎటువంటి లాభం లేదని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్రంలో చాలా దౌర్భాగ్య పరిస్థితులు నెలకొన్నాయని తెలిపిన పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు... రాష్ట్ర ప్రభుత్వం సుమారు 11 లక్షల కోట్ల రూపాయిల అప్పు చేసిందని కొందరు చార్టెడ్ ఎకౌంటెంట్లు, అడ్వకేట్లు వెల్లడించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు అనేవి లేవని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు తెలిపారు. శ్రీకాకుళం జిల్లా ఎచ్చెర్ల నియోజకవర్గం, లావేరు మండలానికి చెందిన రిపోర్టర్ దామోదర్ ఆత్మహత్య చేసుకుంటూ... తన ఆత్మహత్యకు కారణం ఎమ్మెల్యే ఒత్తిడే చెప్పారన్నారు. బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని, శ్రీకాకుళం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సొంత పేపర్ రిపోర్టర్ ను ఎమ్మెల్యే వేధించిన తీరు గురించి బాధిత కుటుంబ సభ్యులు వివరించిన వీడియోలను పీసీసీ అధ్యక్షులు ప్రదర్శించారు. దామోదర్ ఆత్మహత్యపై విచారణ చేయాలని కాంగ్రెస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా మాట్లాడితే కేసులు పెడుతున్నారని, భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

**అంగన్వాడీ, పారిశుద్ధ్య కార్మికులకు న్యాయం చేయాలి :** పాదయాత్ర చేసేప్పుడు అందరికీ న్యాయం చేస్తానన్న జగన్... అధికారం చేపట్టి ముఖ్యమంత్రి అయిన తరువాత బడుగు, బలహీన, ఉద్యోగ వర్గాలకు కూడా అన్యాయం చేస్తున్నారని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు మండిపడ్డారు. అంగన్వాడీ, పారిశుద్ధ్య, వార్డు వాలంటీర్లకు ఇప్పుడు మొహం చాటేస్తున్నారని తెలిపారు. వైసీపీది నకిలీ కాంగ్రెస్ అని.. ఇప్పటికైనా ప్రజలు అసలు సిసలైన కాంగ్రెస్ గుర్తించి హస్తం గుర్తుకు ఓటేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. తమ న్యాయ పరమైన డిమాండ్ల కోసం సమ్మె బాట పట్టిన వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**8,9 తేదీల్లో మాణిక్కం ఠాకూర్ పర్యటన :** ఏపీకి కొత్త ఇన్చార్జ్ గా నియమితులైన మాణిక్కం ఠాకూర్ జనవరి 8,9 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ లో పర్యటించనున్నారని పీసీసీ అధ్యక్షులు గిడుగు రుద్రరాజు పేర్కొన్నారు

# వైసీపీ ఎంపీ వల్లే నా రాజకీయ భవిష్యత్ నాశనం

## ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్



విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : తనకు ప్రత్యక్ష రాజకీయాల్లో కొనసాగాలని ఉందని, అందుకే తాను వైసీపీ నుంచి జనసేనలో చేరానని ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ వెల్లడించారు. జనసేనలో చేరిన ఆయన మాట్లాడుతూ తాను రాజకీయాల కోసం 60 ఎకరాల భూమి, 10 సైట్లు అమ్ముకున్నానని, తన రాజకీయ భవిష్యత్ నాశనం కావడానికి వైసీపీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ కారణమని ఆరోపించారు. వచ్చే ఎన్నికల్లో ఆయన్ను ఓడించడమే తన లక్ష్యమని వంశీ కృష్ణ యాదవ్ స్పష్టం చేశారు. వైసీపీలో గుడివాడ అమర్నాథ్ జాక్పాట్తో మంత్రి అయ్యారని ఎద్దేవా చేశారు. అలాంటి వ్యక్తి తన గురించి ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని వంశీకృష్ణ యాదవ్ హెచ్చరించారు. మరోవైపు పవన్ కళ్యాణ్పై అభిమానం ఉన్న వారందరినీ జనసేనలో చేర్పిస్తానని, అందరికీ జనసేనలో సముచిత స్థానం కల్పిస్తానని ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ అన్నారు. త్వరలోనే విశాఖ నుంచి జనసేనలోకి భారీగా చేరికలు ఉంటాయన్నారు. విశాఖ సిటీలో ఎక్కడైనా పోటీ చేస్తానని జగన్ను అడిగానని, కానీ గాజువాక నుంచే పోటీ చేయమన్నారని, తాను చేయనని చెప్పానన్నారు. తనకు అవకాశం రాని చోట ఇంకొకరు మాట విన్నారన్నారు. తాను అడిగిన చోట సీటు ఇవ్వలేదనే పార్టీ మారా నని, తాను అడిగిన సీటు జనసేన ఇస్తుందని ఆశిస్తున్నట్లు వంశీకృష్ణ యాదవ్ స్పష్టం చేశారు.

# అర్జున, ఖేల్‌రత్న అవార్డులను పేవ్‌మెంట్‌పై వదిలేసిన వినేష్ ఫోగట్



ప్రముఖ మహిళా రెజ్లర్ వినేష్ ఫోగట్ తన అవార్డులను న్యూఢిల్లీలోని ప్రధాన మంత్రి కార్యాలయం ఎదుట వదిలేయడానికి ప్రయత్నించారు. అయితే ఆమెను కర్తవ్య పథ్ వద్ద పోలీసులు అడ్డగించారు. దీంతో వినేష్ ఫోగట్ తన అవార్డులను కర్తవ్య పథ్ వద్ద పేవ్మెంట్పై వదిలేశారు. దేశంలో మహిళా రెజ్లర్లకు న్యాయం జరగడం లేదని తన నిరుత్సాహాన్ని వ్యక్తం చేస్తూ అర్జున, ఖేల్రత్న అవార్డులను తిరిగి ఇచ్చేస్తానని వినేష్ ఫోగట్ గతంలోనే లేఖ ద్వారా తెలిపారు. రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ చీఫ్ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్పై భారత టాప్ రెజ్లర్లు వినేష్ ఫోగట్, సాక్షి మలిక్, బజ్రంగ్ పూనియా లైంగిక వేధింపుల ఆరోపణలు చేశారు. నేను మేజర్ ధ్యాన్చంద్ ఖేల్రత్న, అర్జున అవార్డులను పొందాను. కానీ వాటిని నా జీవితంలో ఉంచుకోవడంలో ఏమాత్రం అర్థం లేదు. ప్రతి మహిళ తన జీవితాన్ని గౌరవంగా జీవించాలని అనుకుంటుంది. కాబట్టి ప్రధాన మంత్రి గారూ... నేను నా మేజర్ ధ్యాన్చంద్ ఖేల్రత్న, అర్జున అవార్డులను వెనక్కి ఇచ్చేయాలని అనుకుంటున్నాను. కాబట్టి ఇకపై మేం గౌరవంగా జీవించాలనుకునే జీవితంలో ఈ అవార్డులు నాకు భారం కాబోవు. అని వినేష్ ఫోగట్ ప్రధాన మంత్రికి లేఖ రాశారు. ఈ నెల ప్రారంభంలో బజ్రంగ్ పూనియా కూడా నిరసనలో భాగంగా తన పద్మశ్రీ అవార్డును కర్తవ్య పథ్ పేవ్మెంట్పై వదిలేశారు. మరోవైపు సాక్షి మాలిక్ కూడా నిరసనలో భాగంగా కెరీర్కే రిటైర్మెంట్ ప్రకటించారు. ప్రెస్ కాన్ఫరెన్స్లో చెమర్చిన కళ్లతో ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇటువంటి రోజు ఏ క్రీడాకారుడి జీవితంలోనూ రాకూడదు. దేశంలోని మహిళా రెజ్లర్లు ప్రస్తుతం వరస్ట్ ఫేజ్లో ఉన్నారు. అని బజ్రంగ్ పూనియా తన సోషల్ మీడియా ప్లాట్ఫాంలో పేర్కొన్నారు.

భారత రెజ్లింగ్ సమాఖ్య కొత్త అధ్యక్షుడిగా బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్ సన్నిహితుడు సంజయ్ సింగ్ ఎన్నికవడంతో వివాదం కొనసాగుతోంది. రెజ్లింగ్ సమాఖ్య కొత్త అధ్యక్షుడిగా సంజయ్ సింగ్ ఎన్నిక కావడాన్ని పలువురు రెజ్లర్లు జీర్ణించుకోలేకపోతున్నారు. ఈ ఫలితాలపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఇప్పటికే రెజ్లర్ సాక్షి మాలిక్ రిటైర్మెంట్ ప్రకటించారు. మరో దిగ్గజ రెజ్లర్ బజ్రంగ్ పునియా పద్మశ్రీ పురస్కారాన్ని వెనక్కి ఇచ్చేశారు. పద్మశ్రీ పురస్కారాన్ని ప్రధాని కార్యాలయం ఎదుట ఉన్న ఫుట్ పాత్ పై పెట్టి బజ్రంగ్ పునియా నిరసన వ్యక్తం చేశారు. గతంలో 40 రోజుల పాటు తీవ్రంగా ఉద్యమం చేశామని దాన్ని బ్రిజ్ భూషణ్ తన పలుకుబడితో అణిచివేశారని ప్రధానిని ఉద్దేశిస్తూ బజ్ రంగ్ పునియా లేఖను షేర్ చేశారు. ప్రస్తుతం రెజ్లర్లకు మద్దతు క్రమంగా పెరుగుతోంది. ఇప్పటికే రెజ్లర్లకు దిగ్గజ బాక్సర్ విజేందర్ సింగ్ మద్దతుగా నిలిచారు. సాక్షి మాలిక్కు మద్దతు తెలిపిన మరో రెజ్లర్ వీరేంద్ర సింగ్ తాను కూడా పద్మశ్రీ అవార్డును వెనక్కి ఇవ్వనున్నట్లు ప్రకటించారు.

# వైసీపీ మునుగుతున్న నావ

## మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం, సూర్య బ్యూరో ప్రతినిధి : 2019లో ఇచ్చిన హామీలు, మేనిఫెస్టో, పాదయాత్రలో ఇచ్చిన హామీలు అమలు కాలేదు, సంక్షేమం పేరు బటన్ నొక్కడం, బూటకపు మాటలు చెప్పడం మాత్రమే మిగిలిందని మాజీమంత్రి గంటా శ్రీనివాసరావు విమర్శలు గుప్పించారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ జగన్ 730 హామీలు ఇచ్చారని, 21 పూర్తిగా అమలు చేశారని, 88 పాక్షికంగా అమలు చేశారన్నారు. 621 హామీల అమలే చేయలేదన్నారు. రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారుతున్నాయన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఏ దిశగా అడుగులు వేస్తున్నారో తెలియడం లేదని అన్నారు. 85 శాతం హామీల అమలు చేయలేదని విమర్శించారు. జగన్ మోహన్ రెడ్డి ఢిల్లీ వెళ్ళి మోడీకి సలాం చేస్తున్నారన్నారు. అమరావతిని స్మశానంలా మార్చేశారని మండిపడ్డారు. విశాఖ పరిపాలన రాజధాని అని చెప్పి ఒక్క పని కూడా చేయలేదన్నారు. పోలవరం ప్రాజెక్టును గాలికి వదిలేసారన్నారు. వైసీపీ మునుగుతున్న నావ అని గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు.

# తెలంగాణ స్టేట్ సెయిలింగ్ రెగట్టా విజేతగా లాహిరి





హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర సెయిలింగ్ రెగట్టా టోర్నమెంట్లో లాహిరి కొమరవెల్లి విజేతగా నిలిచింది. హైదరాబాద్ హుస్సేన్ సాగర్ లో శనివారం ముగిసిన టోర్నీలో లాహిరి సబ్ జూనియర్ విభాగంలో స్వర్ణం సొంతం చేసుకోగా.. ఆమె అక్క దీక్షిత కొమరవెల్లి రెండో స్థానంతో రజతం సాధించింది. మూడు రోజుల పోటీల్లో అదరగొట్టిన ఈ అక్కాచెల్లెల్లు చెరో 15 పాయింట్లతో సమంగా నిలిచారు. కానీ, తక్కువ వయసు, బరువు ఉన్న లాహిరి 5 రేసులను గెలుచుకోగా, దీక్షిత 4 రేసులు మాత్రమే నెగ్గింది. శుక్రవారం వరకు దీక్షిత ఒక పాయింట్తో ఆధిక్యంలో ఉంది. 9వ రేసులో తన సోదరి లాహిరిని నిలువరించింది. కానీ, పదో రేసులో నిరాశ పరిచి మూడో స్థానానికి పడిపోయింది. దాంతో లాహిరి స్వర్ణానికి చేరువైంది. చివరి రెండు రేస్లు చాలా తేలికపాటి గాలులతో ముందుకెళ్లాయి. ఇవి లాహిరికి అనుకూలంగా ఉండటంతో కేవలం 10 రేసులతోనే పోటీని ముగించారు. సబ్ బాలుర విభాగంలో బన్నీ బొంగుర్ , వినోద్ దండు, రిజ్వాన్ మహ్మద్ తొలి మూడు స్థానాల్లో నిలిచారు. కానీ ఓవరాల్ పాయింట్లలో బాలికల కంటే వెనుకబడ్డారు. ఫ్లీట్స్ ఇరు వయో విభాగాల్లో బాలికలు సబ్ జూనియర్, జూనియర్ ఛాంపియన్షిప్లలో అబ్బాయిలను వెనక్కునెట్టి పతకాలు గెలుపొందారు. జూనియర్ బాలికల విభాగంలో ఝాన్సీ ప్రియా లావేటి 8 పాయింట్లతో స్వర్ణ పతకాన్ని గెలిచింది. అలాగే, జూనియర్ ఓవరాల్ ఛాంపియన్షిప్ ను కూడా సొంతం చేసుకుంది. వైష్ణవి వీరవంశం,తనుజా కామేశ్వర్ రజతం, కాంస్యం గెలిచారు. బాలుర విభాగంలో శ్రవణ్ కత్రావత్కు స్వర్ణం దక్కింది. క్రీడలతో గౌరవం (డిగ్నిటీ త్రూ స్పోర్ట్స్) అనే ట్యాగ్లైన్తో బాలికల కోసం తమ నావికా కార్యక్రమం గొప్ప ఫలితాలను అందించిందని ఈ ఛాంపియన్షిప్ ను నిర్వహించిన యాచ్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ అధ్యక్షుడు సుహేమ్ షేక్ అన్నారు. అనంతరం జరిగిన బహుమతుల ప్రదానోత్సవానికి రాష్ట్ర క్రీడలు, యువజన వ్యవహారాల ప్రిన్సిపల్ సెక్రటరీ డా. శైలజా రామయ్యర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫ్లీట్ పరిశీలన తర్వాత యువ సెయిలర్లలో స్ఫూర్తి నింపే ప్రసంగం చేశారు. రాబోయే జాతీయ పోటీల్లో బాగా రాణించాలని సూచించారు. ఆసియా క్రీడల్లో భారత్ కు ప్రాతినిధ్యం వహించిన ప్రీతి కొంగర మాదిరిగా ఒలింపిక్స్లో పోటీ పడాలని ఆకాంక్షించారు.

తుది ఫలితాలు

**సబ్ జూనియర్ బాలికలు :** 1 లాహిరి కొమరవెల్లి 15 పాయింట్లు, 2 దీక్షిత కొమరవెల్లి 15 పాయింట్లు, 3 బిందు రత్లావత్ 71 పాయింట్లు

**సబ్ జూనియర్ బాలురు :** 1 బన్నీ బొంగుర్ 35 పాయింట్లు 2 వినోద్ దండు 40 పాయింట్లు, 3 మహ్మద్ రిజ్వాన్ 52 పాయింట్లు

**జూనియర్ బాలికలు :** 1 ఝాన్సీ ప్రియా లావేటి 12 పాయింట్లు, 2 వైష్ణవి వీరవంశం 26 పాయింట్లు, 3 తనుజా కామేశ్వర్ 30 పాయింట్లు

**జూనియర్ బాలురు:** 1 శ్రవణ్ కత్రావత్ 18 పాయింట్లు, 2 డేనియల్ రాజ్కుమార్ 32 పాయింట్లు

# మురళీమోహన్‌కి ఘన సన్మానం



సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ : సినీ పెద్ద మురళీమోహన్ గారి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కారణంగా నన్ను ఈ ఈవెంట్ కి ఆహ్వానించినందుకు చాలా సంతోషంగా ఉంది. విష్ణు బొప్పన గారు ఫోన్ చేసి మీరు తప్పకుండా రావాలి అన్నారు. బిజీ షెడ్యూల్ ని కూడా పక్కనపెట్టి మురళీమోహన్ కోసం ఈవెంట్‌కి రావడం జరిగింది. ఒక మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి మురళీమోహన్ గారు ఆయన్ని సన్మానించుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆయన ఒక సినీ యాక్టర్‌గా చూశాను రాజకీయ నాయకుడిగా చూసాను బయట మంచి వ్యక్తిగా కూడా చూడడం జరిగింది అలాంటి వ్యక్తికి సన్మానం జరగడం చాలా ఆనందంగా ఉంది. విజయవంతంగా విష్ణు బొప్పన గారు వి బి ఎంటర్టైన్మెంట్స్ వెండితెర అవార్డ్స్ ఆపకుండా చేయడం పదో వార్షికోత్సవానికి నన్ను ఆహ్వానించడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. విష్ణు బొప్పన గారికి ఎప్పుడూ నా సపోర్ట్ ఉంటుంది అంటూ ఆయన చేస్తున్న మంచి కార్యక్రమాలను కొనియాడారు. మురళీమోహన్ గారు మాట్లాడుతూ : విష్ణు బొప్పన గారు ఇంత చక్కగా ఈ కార్యక్రమాన్ని జరిపించినందుకు చాలా సంతోషంగా ఉంది.

మంత్రిగారు చేతుల మీదుగా నాకు ఈ సన్మానం జరగడం చాలా ఆనందాన్ని కలిగిస్తోంది. ఎంతో బిజీగా ఉండి కూడా ఈవెంట్ వచ్చి నా సన్మానానికి హాజరై ఇలా ఆశీస్సులు అందించడం ఎంతో ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమానికి విచ్చేసినందుకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గారికి కృతజ్ఞతలు తెలువుకుంటున్నాను. ఈ వి బి ఎంటర్టైన్మెంట్స్ వెండితెర అవార్డ్స్ ఫంక్షన్ ఇలా పదో వార్షికోత్సవం విజయవంతంగా జరువుకోవడం ఈ ఫంక్షన్ లో నన్ను సన్మానించడం చాలా ఆనందాన్ని ఇచ్చింది. విష్ణు బొప్పన గారు ఇలాగే అవార్డ్స్ ఫంక్షన్ కంటిన్యూ చేయాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

# మా డెవిల్ సక్సెస్ చేసిన అభిమానులకు, ప్రేక్షకులకు ధన్యవాదాలు



డిఫరెంట్ మూవీస్‌ని చేస్తూ హీరోగా తనదైన ఇమేజ్ సంపాదించుకున్న కథానాయకుడు నందమూరి కళ్యాణ్ రామ్ లేటెస్ట్ మూవీ డెవిల్. ది బ్రిటీష్ సీక్రెట్ ఏజెంట్ ట్యాగ్ లైన్. అభిషేక్ పిక్చర్స్ బ్యానర్‌పై అభిషేక్ నామా దర్శక నిర్మాతగా ఈ సినిమాను రూపొందించారు. డిసెంబర్ 29న ప్రపంచ వ్యాప్తంగా సినిమా భారీ ఎత్తున విడుదలైన మంచి రెస్పాన్స్‌ని రాబట్టుకుంటోంది. ఈ నేపథ్యంలో చిత్రయూనిట్ హైదరాబాద్‌లో డెవిల్ సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన ప్రెస్ మీట్‌లో..... నందమూరి కళ్యాణ్‌రామ్ మాట్లాడుతూ మా డెవిల్ సినిమాను పెద్ద సక్సెస్ చేసిన నందమూరి అభిమానులు, తెలుగు ప్రేక్షకులందరికీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలను తెలియజేసుకుంటున్నాను. అందరికీ రుణపడి ఉంటాను. సినిమా సక్సెస్ అయితే ఇండస్ట్రీ అంతా బావుంటుంది. కాబట్టి సినిమా సక్సెస్‌లో భాగమైన అందరికీ థాంక్స్. రెండేళ్ల కష్టమే మా డెవిల్ చిత్రం. 1940 బ్యాక్ డ్రాప్ చేయటం అంత సులభం కాదు. శ్రీకాంత్ ఏడాది పాటు కథతో ట్రావెల్ అయ్యారు. ఈ సినిమా స్టార్ట్ చేసిన కొన్ని రోజులకు సౌందర్ రాజన్ గారికి గుండె ఆపరేషన్ జరిగింది. డాక్టర్స్ మూడు నాలుగు నెలలు రెస్ట్ అవసరం అని చెప్పినా పద్దెనిమిది రోజుల్లోనే సెట్స్ లోకి అడుగు పెట్టేశారు. సినిమాపై ఆయనకున్న ప్రేమను తెలియజేస్తుంది.

# 2023 నా కెరీర్‌లో మర్చిపోలేనిది



2023 కూడా తన నట జీవితంలో మర్చిపోలేనిదిగా అభివర్ణించారు... వంగవీటి, కథానాయకుడు, మహానాయకుడు, లక్ష్మీస్ ఎన్టీఆర్,అక్షర, ఇట్లు మారేడుమిల్లి ప్రజానీకం, ధమాకా, పరంపర, 9 అవర్స్, మంగళవారం తదితర చిత్రాలతో , విభిన్న పాత్రలతో మంచి గుర్తింపు తెచ్చుకున్న నటుడు శ్రీతేజ్. ప్రస్తుతం పలు చిత్రాలలో నటిస్తున్నారు. అందులో వుష్ప'2 కూడా ఉండటం విశేషం. తాజాగా తన కెరీర్ గురించి మీడియాతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇటీవల విడుదలైన మంగళవారం సినిమా ఘన విజయం సాధించి నాకు మంచి పేరు తెచ్చిపెట్టింది. ఈ చిత్రంలో గురజ రోల్కు నన్ను ఎంచుకున్నందుకు దర్శకులు అజయ్ భూపతి గారికి థ్యాంక్స్. అలాగే నిర్మాత సురేష్గారు, స్వాతి గార్లకు కూడా ధన్యవాదాలు. ఈ రోల్ గురజ గురించి చెప్పినప్పుడు డిఫరెంట్ వేరియేషన్స్ అనుకున్నాము. ఈ పాత్ర గురించి వినగానే నేను చాలా థ్రిల్ ఫీలయ్యాను. మరో కొత్తరం పాత్రను చేసే అవకాశం దొరికింది అని హ్యాపీగా ఫీలయ్యాను. ఇవుడు సినిమా సూపర్హిట్ కావడంతో ఆ సంతోషం డబుల్ అయ్యింది. యూనిట్ అంతా ఈ సినిమా కోసం చాలా కష్టపడ్డారు. రవితేజ గారి రావణాసురలో దేవరాజ్ రోల్ చేశాను. నాకు మంచి రోల్ ఇచ్చినందుకు సుధీర్వర్మ, నిర్మాత అభిషేక్ గారికి, నన్ను ఎంతగానో ప్రోత్సహించిన మాస్ మహారాజా రవితేజ గారికి నా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలువుతున్నాను .

# దీనమ్మ జీవితం తప్పకుండా అందరినీ అలరిస్తుంది



దేవ్, ప్రియ చౌహాన్, సరిత ప్రధాన పాత్రలలో 'ప్రేమ పిపాసి' ఫేం మురళి రామస్వామి దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'దీనమ్మ జీవితం'. వై. మురళి కృష్ణ, వై.వెంకటలక్ష్మి, డి. దివ్య సంతోషి, బి సోనియా నిర్మించారు. జనవరి 5న ఈ చిత్రం థియేటర్స్ లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రీ రిలీజ్ ట్రైలర్ ని లాంచ్ చేసింది. ట్రైలర్ లాంచ్ ప్రెస్ మీట్ లో దర్శకుడు మురళి రామస్వామి మాట్లాడుతూ.. నా మొదటి చిత్రం 'ప్రేమ పిపాసి'ని చాల కసిగా చేశాను. ప్రేమని వెతుక్కునే కుర్రాడి కథ అది. సినిమాకి చాలా మంచి క్రేజ్ వచ్చింది. అర్జున్ రెడ్డిలా వుందని ప్రశంసలు వచ్చాయి. అయితే సరిగ్గా విడుదలైన సమయానికి కరోనా లాక్ డౌన్ వచ్చింది. అప్పుడే దీనమ్మ జీవితం అనిపించింది. అయితే నాకు తెలిసింది సినిమానే. ఎలాగైనా మళ్ళీ సినిమా చేయాలని సంకల్పించుకున్నాను. సందీప్ రెడ్డి వంగా 'యానిమల్' చిత్రం లాంటి రా ఫ్యామిలీ సినిమా దీనమ్మ జీవితం. చాలా డిఫరెంట్ కంటెంట్ తో వస్తున్న చిత్రమిది. మలయాళం, తమిళ్ పరిశ్రమలే కాదు తెలుగులో కంటెంట్ తో సినిమా చెప్పగలరని నిరూపించే చిత్ర దీనమ్మ జీవితం. ఈ సినిమా కోసం నా ఫ్యామిలీ చాలా సపోర్ట్ చేసింది. దేవ్ అద్భుతంగా నటించాడు. నటీనటులంతా చక్కని ప్రతిభ కనపరిచారు. చాలా మంచి టెక్నికల్ టీం పని చేసింది. జనవరి 5న సినిమా విడుదలౌతుంది. తప్పకుండా అందరూ థియేటర్స్ లో చూసి ఆదరించాలి' అని కోరారు. దేవ్ మాట్లాడుతూ.. ఈ చిత్రం కోసం టీం అంతా చాలా శ్రమించాం. ముఖ్యంగా దర్శకుడు మురళి రామస్వామి నన్ను చక్కగా తీర్చిదిద్దారు. ఇందులో నటీనటులంతా మంచి నటన కనబరిచారు. మా నిర్మాతలు ఎక్కడా రాజీపడకుండా సినిమాకి కావాల్సిన ప్రతిది సమకూర్చారు. ఈ సినిమా వారికి మంచి విజయాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను. చాలా మంచి కంటెంట్‌తో వస్తున్న చిత్రమిది. ఖచ్చితంగా పెద్ద విజయాన్ని అందుకుంటుదనే నమ్మకం వుంది' అన్నారు.

# గుంటూరు కారం మాస్ సాంగ్ కుర్చీ మడతపెట్టి



ప్రముఖ నిర్మాణ సంస్థ హారిక హాసిని క్రియేషన్స్ భారీస్థాయిలో నిర్మిస్తున్న 'గుంటూరు కారం' కోసం సూపర్ స్టార్ మహేష్ బాబు, మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ముచ్చటగా మూడోసారి చేతులు కలిపారు. అతడు, ఖలేజా వంటి క్లాసికల్ చిత్రాలను అందించిన నటుడు-దర్శకుడు కలయికలో వస్తున్న సినిమా కావడంతో గుంటూరు కారంపై అంచనాలు ఆకాశాన్ని తాకాయి. చిత్ర బృందం ఇప్పటికే దమ్ మసాలా, హే బేబీ అనే రెండు పాటలను, అలాగే మునుపెన్నడూ లేని విధంగా మహేష్ బాబు యొక్క మాస్ అవతార్ ను పరిచయం చేస్తూ టీజర్ ను విడుదల చేసింది. సంక్రాంతి పండుగకు ప్రపంచవ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద భారీ ఎత్తున రమణ గాడి రుబాబు ఉంటుందని మేకర్స్ హామీ ఇస్తున్నారు. ప్రముఖ స్వరకర్త ఎస్ఎస్ థమన్ ఈ చిత్రానికి పాటలు సమకూర్చారు. దమ్ మసాలా పాట విడుదల కాగానే సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. హే బేబీ పాట కూడా సోషల్ మీడియాలో ఊపందుకుంది. పాటపై అనేక రీల్స్ మరియు షార్ట్స్ వస్తున్నాయి. ఇప్పుడు చిత్రబృందం మూడో పాటగా హై వోల్టేజ్ మాస్ నంబర్ కుర్చీ మడతపెట్టిని విడుదల చేసింది. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ను మరింత మాస్గా మరియు ఎనర్జిటిక్గా చేయాలనే లక్ష్యంతో చిత్ర బృందం ఈ పాటను విడుదల చేసింది. ఈ పాటలో అదిరిపోయే బీట్లు మరియు గ్రామీణ ప్రాంతాల్లో మనం వినే జానపద శైలి సాహిత్యం ఉన్నాయి. సరస్వతీపుత్ర రామజోగయ్య శాస్త్రి ఈ పాటకు సాహిత్యం అందించారు. రాజమండ్రి రాగ మంజరి... మాయమ్మ పేరు తెల్వనోళ్లు లేరు మేస్త్రిరి మరియు తూనీగ నడుములోన తూటాలెట్టి ... తుపాకీ పేల్చినావే తింగరి చిట్టి... మగజాతినట్టా మడతపెట్టి.. వంటి పదాలు మరియు పదబంధాలు 80ల నాటి సూపర్స్టార్ కృష్ణ గారి యొక్క క్లాసిక్ మాస్ చిత్రాలను గుర్తు చేస్తున్నాయి. లెజెండరీ యాక్టర్ కృష్ణ ఇటువంటి ఎనర్జిటిక్ పాటలు మరియు మాస్ నంబర్లతో మాస్ యొక్క అభిమాన నటుడు అయ్యారు. ఇప్పుడు ఈ పాట ఆయన కుమారుడు మహేష్ బాబు మరియు గుంటూరు కారం చిత్రం బృందం నుంచి ఆ లెజెండ్కు నివాళిగా అనిపిస్తుంది.

# #90S చాలా అందమైన కథ



హీరో శివాజీ, వాసుకి ఆనంద్ సాయి ప్రధాన పాత్రలలో ఆదిత్య హాసన్ దర్శకత్వంలో రూపొందిన వెబ్ సిరిస్ '90'. ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ అనేది ట్యాగ్ లైన్. ప్రతి మధ్యతరగతి కుటుంబాన్ని ప్రతిబింబించే ఈ వెబ్ సిరిస్ ని ఎంఎన్‌ఓపీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజశేఖర్ మేడారం నిర్మిస్తున్నారు. నవీన్ మేడారం సమర్పిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్ మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ రోజు మేకర్స్ ట్రైలర్ ని గ్రాండ్ గా రిలీజ్ చేశారు. శివాజీ గురించి అతడి కొడుకు తన క్లాస్మేట్కు వివరించే సీన్తో ఆరంభమైన ట్రైలర్ ఆద్యంతం నవ్వులు పంచింది. శివాజీ లెక్కల మాస్టర్ చంద్రశేఖర్ గా అలరించారు. శివాజీ కుటుంబం, ఇల్లు, స్కూల్లో పిల్లల అల్లరి .. ఇవన్నీ చాలా ఆహ్లాదకరంగా వున్నాయి. ట్రైలర్ లో ఇద్దరు అమ్మాయిలు వచ్చి శివాజీని పలకరిస్తూ, నేను సుచిత డేవిడ్ పాల్ అంటే, కాస్త ఆలోచించిన శివాజీ నాకు కేఏ పాల్ తెలుసు అంటూ చెప్పడం నవ్వులు పూయిస్తోంది. మన కోసం మనతో కొట్లాడి నిజమైన ప్రేమ చూపించే ఒకే ఒక వ్యక్తి అమ్మ.. అంటూ శివాజీ చెప్పిన డైలాగ్ ఎమోషనల్ గా ఆకట్టుకుంది. అమ్మ పాత్రలో వాసుకి ఆకట్టుకున్నారు. కుటుంబం చుట్టూ అల్లుకున్న సన్నివేశాలు, అలనాటి అందమైన జ్ఞాపకాలతో పాటు మధ్యతరగతి కుటుంబాల అనందాలు, సరదాలు, సంఘర్షణలని ఎంతో అందంగా మనసుని హత్తుకునేలా ట్రైలర్ లో చూపించారు దర్శకుడు ఆదిత్య హాసన్. ఇది సెట్స్ పైకి వెళుతుందనగా నాకు బిగ్ బాస్ అవకాశం వచ్చింది. ఆ అవకాశం గురించి టీంతో చెప్పాను. నా కోసం ముందుగానే షూటింగ్ ని మొదలుపెటారు. బిగ్ బాస్ కంటే ముందు చేసిన ప్రాజెక్ట్ ఇది. ఈటీవీ విన్ యాజమాన్యానికి కృతజ్ఞతలు.

# హిలేరియస్ మూవీ 25 మంది కొత్త యాక్టర్స్‌ని పరిచయం చేస్తున్నాం : విశ్వక్ సేన్



మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మల్టీ ట్యాలెంటెడ్. హీరోగా వైవిధ్యమైన పాత్రలతో ప్రేక్షకులని అలరిస్తున్న విశ్వక్ ఫలక్నుమా దాస్, దాస్ కా ధమ్కి చిత్రాలకు రచన, దర్శకత్వం వహించి స్వయంగా నిర్మించారు. యంగ్ ట్యాలెంట్ ని ప్రోత్సహించడానికి తన హోమ్ బ్యానర్లు వన్మయే క్రియేషన్స్, విశ్వక్సేన్ సినిమాస్లో చిత్రాలను నిర్మించాలని నిర్ణయించుకున్నారు. 25 మంది కొత్త యాక్టర్స్ పరిచయం చేస్తూ తన కొత్త ప్రొడక్షన్ వెంచర్3ని తాజాగా అనౌన్స్ చేశారు విశ్వక్. ఈ చిత్రానికి అనే పవర్ ఫుల్ టైటిల్ పెట్టారు. లైక్ ఎ లీప్ ఇయర్ 2024 అనేది ట్యాగ్లైన్. సే నో టు డ్రగ్స్ అనే స్లొగన్ మరింత ఆసక్తికరంగా వుంది. టైటిల్ పోస్టర్లో డ్రగ్స్ ట్యాబ్లెట్లు, పౌడర్ల రూపంలో కనిపిస్తున్నాయి. కామెడీ థ్రిల్లర్గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి కథను అందించిన విశ్వక్సేన్, తాజుద్దీన్ ని దర్శకుడిగా పరిచయం చేస్తున్నారు. ప్రొడక్షన్ లాంచ్ ప్రెస్ మీట్ లో మాస్ కా దాస్ విశ్వక్ సేన్ మాట్లాడుతూ.. నిజంగా జరిగిన సంఘటన నుంచి స్ఫూర్తి పొంది కథని రాశాను. ఈ చిత్రంతో తాజుద్దీన్ గారిని దర్శకుడిగా పరిచయం చేస్తున్నాను. తాజుద్దీన్ గారు నాకు ఎప్పటినుంచో తెలుసు. నేను ముంబై యాక్టింగ్ స్కూల్ కి వెళ్ళకముందు ఆయన నాకు యాక్టింగ్ నేర్పించేవారు. నటనలో నాకు చాలా కాన్ఫిడెన్స్ ఇచ్చారు. ఇందులో ముగ్గురు అబ్బాయిలు,. ముగ్గురు అమ్మాయిలు లీడ్ పాత్రల్లో వుంటారు. ఈ చిత్రం ద్వారా 25 మంది కొత్త యాక్టర్స్ ని పరిచయం చేస్తున్నాం. ఔత్సాహికులు ఆడిషన్ వీడియోలు సెండ్ చేయొచ్చు. దానికి సంబధించిన పోస్టర్ కూడా విడుదల చేస్తున్నాం. సినిమా అంటే నాకు ప్యాషన్. ఇది నాకు ఆనందాన్ని ఇస్తుంది. సినిమా చాలా హిలేరియస్ గా ఉండబోతుంది. ఒక మంచి సందేశం కూడా వుంటుంది" అన్నారు.ట

# సైంధవ్ సెన్సార్ పూర్తి



విక్టరీ వెంకటేష్ మైల్ స్టోన్ 75 మూవీ సైంధవ్ సెన్సార్ ఫార్మాలిటీలను పూర్తి చేసుకుంది. శైలేష్ కొలను దర్శకత్వం వహించిన ఈ చిత్రానికి సెన్సార్ అధికారులు యు/ఎ సర్టిఫికేట్ ఇచ్చారు. సైంధవ్ 2024 జనవరి 13న సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్కి సిద్ధంగా వుంది. సైంధవ్ యూనిక్ యాక్షన్ ప్యాక్డ్ ఎమోషనల్ ఎంటర్టైనర్. పాటల్లో చూపినట్లుగా, తండ్రీ కూతుళ్ల బంధం సినిమాలో ప్రధాన అంశం, ఇందులో వెంకటేష్, శ్రద్ధా శ్రీనాథ్ మధ్య మెచ్యూర్ రిలేషన్ షిప్ కూడా మనం చూడవచ్చు. తన కూతురితో కలిసి సింగిల్ పేరెంట్గా ఉన్న వెంకటేష్కి సహాయం చేయడానికి ఆమె వస్తుంది. నవాజుద్దీన్ సిద్ధిఖీ, ఆర్య, రుహానీ శర్మ, ఆండ్రియా జెరెమియా లాంటి ప్రముఖ నటుల ఈ చిత్రంలో కీలక పాత్రలలో అలరించనున్నారు. ఈ పాన్ ఇండియా మూవీని నిహారిక ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై వెంకట్ బోయనపల్లి భారీ స్థాయిలో నిర్మించగా, సంతోష్ నారాయణన్ సంగీతం సమకూర్చారు. ఎస్.మణికందన్ సినిమాటోగ్రఫీ అందించారు. అవినాష్ కొల్లా ప్రొడక్షన్ డిజైనర్, గ్యారీ బిహెచ్ ఎడిటర్.

# కెప్టెన్ మిల్లర్ సెన్సార్ పూర్తి



నేషనల్ అవార్డ్ విన్నింగ్ సూపర్ స్టార్ ధనుష్ మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా ఫిల్మ్ కెప్టెన్ మిల్లర్. అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం సెన్సార్ పూర్తి చేసుంది. సెన్సార్ బోర్డ్ చిత్రానికి యు/ఎ సర్టిఫికేట్ ఇచ్చింది. జనవరి 12న సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నట్లు మేకర్స్ అనౌన్స్ చేశారు. సంక్రాంతి సెలవులుఈ చిత్రానికి కలిసిరానున్నాయి. కెప్టెన్ మిల్లర్ అన్ని వర్గాల ప్రేక్షకులని ఆకట్టుకునే పీరియాడిక్ యాక్షన్ డ్రామా. ఈ భారీ బడ్జెట్ ఎంటర్టైనర్ను టి.జి. త్యాగరాజన్ సత్యజ్యోతి ఫిల్మ్స , ధిల్ త్యాగరాజన్, ర్జున్ త్యాగరాజన్ నిర్మించారు. జివి ప్రకాష్ కుమార్ సంగీతం అందించిన ఈ సినిమా మొదటి రెండు పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ సినిమా టీజర్ కూడా సంచలనం సృష్టించింది. ఈ చిత్రాన్ని జి. శరవణన్, సాయి సిద్ధార్థ్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రియాంక మోహన్ హీరోయిన్ గా నటిస్తోంది. సందీప్ కిషన్ , డాక్టర్ శివ రాజ్ కుమార్ పవర్ ఫుల్ పాత్రలలో కనిపించనున్నారు. సిద్ధార్థ నుని సినిమాటోగ్రఫీని అందిస్తున్నారు. టి రామలింగం ప్రొడక్షన్ డిజైనర్. బాహుబలి ఫ్రాంచైజీ, ఆర్ఆర్ఆర్, వుష్ప వంటి చిత్రాలకు పనిచేసిన మధన్ కార్కీ ఈ చిత్రం తమిళ వెర్షన్కు డైలాగ్స్ రాశారు. నాగూరన్ ఎడిటర్.

# సర్కారు నౌకరి ప్రేక్షకుల ఆదరణ పొందుతుంది



ప్రముఖ సింగర్ సునీత కుమారుడు ఆకాష్ హీరోగా పరిచయమవుతున్న సినిమా సర్కారు నౌకరి. ఈ చిత్రంలో భావన హీరోయిన్‌గా నటించింది. సర్కారు నౌకరి చిత్రాన్ని ఆర్కే టెలీ షో బ్యానర్ పై దర్శకేంద్రుడు రాఘవేంద్రరావు నిర్మించారు. గంగనమోని శేఖర్ దర్శకత్వం వహించిన సర్కారు నౌకరి సినిమా న్యూఇయర్ సందర్భంగా జనవరి 1న థియేటర్స్ లో ఘనంగా విడుదలవుతోంది. ఈ సినిమాను ఇవాళ పాత్రికేయ మిత్రుల కోసం ప్రత్యేకంగా హైదరాబాద్ లో ప్రదర్శించారు. ప్రదర్శన అనంతరం మూవీ టీమ్ మీడియాతో మాట్లాడారు. దర్శకుడు గంగనమోని శేఖర్ మాట్లాడుతూ - సర్కారు నౌకరి కంటెంట్ ఓరియెంటెడ్ గా సాగే సినిమా. యదార్థ ఘటనల స్ఫూర్తితో 90వ దశకం నేపథ్యంలో ఈ మూవీని రూపొందించాను. సందేశం, వినోదం రెండు కలిసి సినిమా సర్కారు నౌకరి. అన్ని వర్గాల ఆడియెన్స్‌ను ఆకట్టుకుంటుందని ఆశిస్తున్నాం. అప్పటి గ్రామీణ వాతావరణంలో ఆహ్లాదకరంగా కథా కథనాలు ఉంటాయి. రియలిస్టిక్ అప్రోచ్ తో మూవీ ఆకట్టుకుంటుంది అన్నారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.